



ఆంధ్రసచిత్రవారపత్రిక
2-5-75
0 పైసలు

ఇది ఆడవాళ్ల అంతర్జాతీయ సంవత్సరం



ఈ వేసవిలో ఎక్కడ చెమట పేలుడు సంభవిస్తుంది?



ఎక్కడ పేలినప్పటికీ, జాన్సన్స్ ప్రిక్లీహీట్ పౌడరుతో అరికట్టండి ఒక్క జాన్సన్స్ ప్రిక్లీహీట్ పౌడరు మాత్రము 3 రకాలుగా పనిచేయు ఋజువైన ఔషధీయుక్త ఫార్ములా కలిగియున్నది

- చెమటను పీల్చుకొని, చర్మముల రంధ్రములను మూసివేయుటను అరికడుతుంది
- క్రిముల పెరుగుదలను నిరోధిస్తుంది
- చల్లదనం, హాయిని చేకూర్చి తక్షణ ఉపశమనము చకూరుస్తుంది

స్నానము తరువాత మరియు నిద్రపోవుటకు ముందు జాన్సన్స్ ప్రిక్లీహీట్ పౌడరు ఎరళంగా చల్లండి. అది ఒక్కటే ఔషధీయుక్తమైన పౌడరు; చెమట పేలుడు నుంచి ఉపశమనమును కల్గించేది—తక్షణమే.



చందనపు సువాసనలో కూడా దొరుకుతుంది.


ఒక్క జాన్సన్స్* ప్రిక్లీహీట్ పౌడరు మాత్రమే మంటను ఆపుతుంది, దురదనుంచి ఉపశమనం ఇస్తుంది. తక్షణమే.

* Trademark © J&J 75


Johnson & Johnson®

OBM-4317 TEL.

★ హమేషా తమాషా ★







ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 - 1972)

శుక్రవారం 2–5–'75

రాక్షసనామ సం చైత్రబహుళ బ సప్తమి

సంపుటము . 68 సంచిక . 33


సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

★

సంవత్సర చందా – రు 33–80 పై.
ఆరుమాసాల చందా – రు. 16–90 పై.
విడిప్రతి వెల 60 పైసలు

ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ–520003.

విషయానుక్రమణిక


మీ పిల్లలకి కాల్షియం శాండోజ్ ఎందుకు ఇవ్వాలి ?
32 గట్టి పళ్లకోసం. పటిష్టమైన ఎముకల కోసం!
ఎముకలు, పళ్లు పటిష్టంగా పెరగాలంటే కాల్షియం ముఖ్యావసరం. అందువల్ల, పెద్దల కన్న పిల్లలకు రెట్టింపు కాల్షియం కావాలి. అందుకే, మీ పిల్లలకి కమ్మని, రాస్‌బెరీ రుచి కలిగిన కాల్షియం శాండోజ్ యివ్వండి.
గట్టి పళ్లు, పటిష్టమైన ఎముకల కోసం, రోజుకు కేవలం 4–6 కాల్షియం శాండోజ్ బిళ్లలు యిస్తే చాలు. అంతేకాదు, విటమిన్లు సి, డి మరియు B12తో అది పుష్టివంతం చేయబడింది.
200, 50 బిళ్లల సీసాలలోనూ, సిరప్ రూపంలోనూ లభిస్తుంది
పెరుగుదలకు కాల్షియం
కాల్షియం తీసుకున్న పిల్లలు, కాల్షియం తీసుకోని వారికన్న, 4 నెలలలో చాలా ఎక్కువగా ఎదిగారని శాస్త్రీయ పరిశోధన రుజువు చేసింది.
కాల్షియం-శాండోజ్®
SANDOZ
ప్రతి రోజు ప్రతివారికి
ముఖ్యమైన అన్ని మందుల దుకాణాల్లోనూ లభిస్తుంది
dCP/CS/7e Tel

వాయు దేవుణ్ణి తన కైదీగా పట్టుకొని, అహస్కరుడు క్షణ, క్షణానికి విజృంభిస్తూ నిప్పుశరములను సూటిగా భూమిపైకి విడుస్తున్నాడు.

వొళ్ళంతా మండిపోతున్న భూతధాత్రి, వరుణదేవుని రాకకై ఉప్పరవీధిలోకి చూస్తూ, పరితపిస్తుంది.



చక్రద్రోల

యల్.సత్యనారాయణ

అహర్పతి ఆగ్రహానికి భీతి చెందిన ఆ బస్‌స్టాండ్‌లోని, బస్‌కై నిరీక్షిస్తున్న ప్రయాణికులు నీడను ఆశ్రయించి, గోడలకు వొరిగి నిల్చున్నారు. అంత విశాలమైన ఆ బస్‌స్టాండ్‌లో చెప్పుకోటానికి, ఒకచిన్న వేపచెట్టు మాత్రమే వుంది. రోడ్డు కిరువైపులా రక, రకాలయిన కొట్లున్నాయి.

ఆచారి పాదచారియై వచ్చాడక్కడికి. ఇక్క, వయచని ఆచారివయసు అరవై సంవత్సరాలు. అంతర్గతంగా అయితే. బహిర్గతంగా చూస్తే చాల ముసలివానిలా కనపడ్తాడు ... ఎండలోనె కొన్నిగంటల దీర్ఘ ప్రయాణము చేస్తూ వచ్చాడు — అందుకే నీడకు వెళ్లి నిల్చోటానికి తొందరపడలేదు... వరుసగా కొన్ని కొట్లువున్న దాబా ఇంటి ముందు, హోటల్‌గద్దె నీడన గొలుసుతో కట్టివేసివున్న కుక్కతప్ప ఎవ్వరూ కనబడ లేదు... మెట్లెక్కాడు — హోటల్ యజమాని ముద్దులకుక్క, తన రొట్టెముక్కల కేదో విఘాతం కలిగినట్లు అరుస్తూ గింజుకో సాగింది. అశక్తితో వున్న ఆచారి బరువుగా పదడుగులు వెనక్కు గెంతి, మూసి వున్న కిరాణ కొట్టుముందు నిల్చొన్నాడు... కుక్క తన కార్యక్రమాన్ని నిరాటంకంగా కొనసాగిస్తుంది... ఆచారి రెండు రోజుల ఆకలిని దిగమింగుకొంటు — ఆశగా కుక్కవైపే చూస్తున్నాడు... తలనుండి, మొఖాన్నుండి వెలుస్తున్న స్వేద బిందువులు, గుండెమీదినుండి జారి చాతిపై స్వేద బిందువులతో కలిసి, మాసిన అంగిని తడిపేస్తున్నాయి... తడి ఆరిన పెదవులను, పదునులేని నాలుకతో స్పృశిస్తూ తలుపులను అనుకొని నిల్చొన్నాడు.

ఇద్దరు వ్యక్తులు సంతోషంగా మాట్లాడుకుంటు;మధ్య, మధ్యన జబ్బలపై చరుచుకొని గొల్లున నవ్వుతు, మెట్లెక్కి సిగిరెట్లు కాల్చుకుంటు, కుక్క ప్రక్కనే నిల్చొన్నారు.

కుక్క తింటున్న రొట్టె ముక్కల్ని వదలి తోక ఆడిస్తూ; వాళ్ల కాళ్ల మధ్యన సంతోషంగా ఆడటం ప్రారంభించింది.

కుక్క తారతమ్య భావానికి నొచ్చుకున్నాడు. స్వాసను భూతి చూపుకొన్నాడు. కుక్కవెళ్ళ ద్వేషముతో చూస్తూ తలపైకి ఎత్తాడు... తళ, తళ మెరిసిపోతున్న ఆ యిద్దరి వ్యక్తుల నల్లని—వంకెల్ల జుత్తును వో అర నిముషం పాటు చూశాడు. తన వెంట్రుకలను తడిమి చూసుకున్నాడు. అవి గరుకుగా—గడ్డితో అల్లుకున్న పిట్టగూడువలె తాకింది... అందముగా వున్నవారి మొఖాల్ని చూశాడు. బహూశా సంవత్సరం క్రితమేమో తన మొఖాన్ని వో సత్రంలోని అద్దంలో చూసుకున్నాడు—వెనుక ఎవరైనా నిల్చొన్నరేమోనని అనుమానంతో తిరిగి చూశాడు. ఎవ్వరు కనబడలేదు. అది తన స్వంత మొఖమయినందుకు ఆశ్చర్యపోయాడు. కనిపించే కాస్త మొఖం నల్లగా— పీక్కుగాను; ఎక్కడో తొక్కిన్న కళ్ళు—కంటిపాపలు కానలా వున్నట్లు; గడ్డము—మీసాలు పెదవులను చంపేసి, వాటిచోటు ఆక్రమించుకున్నట్లు కనిపించిన గతాన్ని గుర్తు తెచ్చుకున్నాడు—నేటికి పోల్చుకున్నాడు. "ఛీ ఛీ ఎంత అసహ్యం!" లో లోన గొణుక్కుంటు సిగ్గుపడిపోయాడు...వారు ధరించిన దుస్తుల్ని చూశాడు. అవి ఏ రకానికి చెందినవో—వాటి ఖరీదు ఎంత వుంటుందో, యీ జన్మలో తేల్చటం కల్ల అని తెలుసుకున్నాడు. వారు విరుగబడి నవ్వుతు ఆచారి వైపు చూశారు. ఆచారి తడబడ్తూ ఇంకో వైపు చూశాడు... అక్కడో పిచ్చివాడు అరటి తొక్కల్ని తింటు, మధ్య మధ్య చాల స్వతంత్రంగా వాగుతు, చిందులు వేస్తూ కనిపించాడు. వాడి బట్టలను చూశాడు—తనవి చూసుకున్నాడు. వాడి బట్టలు కొంచెం నయమనుకున్నాడు. తిరిగి అరమోడ్పు కన్నులతో వారి కాళ్ళను చూశాడు. వాటికి ధరించిన బోళ్లనుచూసాడు మెజోళ్లను చూసాడు. తన కాళ్లను చూసుకొన్నాడు. ఒక జోడు కాళ్ళు కనబడ్డాయి—కాని వాటికి ఎలాటి జోళ్ళు కనబడలేదు సరికదా, అంగుళము దూళి కనబడింది.

నఖశిఖ పర్యంతము వారికీ, తనకు ఏ విషయంలోను సామ్యము కుదరలేదు. కుక్క విచక్షణాజ్ఞానానికి మెచ్చుకున్నాడు. నిర్భాగ్యుడు అన్నికళ్ళకు లోకువేననుకున్నాడు...

ఆకలి బాధ క్షణ, క్షణానికి ఆచారిని క్రుంగదీస్తుంది. ఆకలిని సూచిస్తు కడుపులో ప్రేగులు అరుస్తున్నాయి కడుపునొప్పి—తలభారం—కళ్ళు చీకట్లు—కాళ్ల అస్వస్థత మూకుమ్మడిగా ఆచారిపై దాడి చేస్తున్నాయి. యీ సమస్యల పరంపరకు పరిష్కారమెప్పుడో స్వతహా ఆచారికీ తెలుసు.

ఏదో బస్ వచ్చింది. ఆ బస్సుకై నిరీక్షిస్తున్నవాళ్లు వెళ్లిపోయారు. పండ్ల వ్యాపారి కేకలు, సోడావాని అల్లరి, పత్రికలవాని అరుపులు, ప్రయాణికుల గోల కొట్టు తలుపులకు ఆనుకొని నిలబడి పరధ్యానలో వున్న ఆచారికి లీలగా వినబడుతున్నాయి. నల్లగా—పొట్టిగా—లావుగా! ధోవతి—తెల్లకమీజుధరించి, సిగరెట్ కాలుస్తూ, పక్కనములుతూ, త్రేచుతువచ్చాడు కిరాణ దుకాణయజమాని .. మెట్లెక్కాడు... "ఏయ్ హొరేయ్ ముస్లి!" ఈసడించుకుంటూ గద్దించాడు.

పరధ్యానలో వున్న ఆచారి ఉలుకుపడి, తలుపులను వదిలి దూరంగావెళ్ళి నిల్చొన్నాడు, తప్పుచేసిన ముద్దాయిలా.

కొట్టు తెర్చి, సీలింగ్ ఫ్యాన్ స్విచ్ నొక్కి, అది తిరుగకపోయేసరికి ఎలక్ట్రిక్ డిపార్టుమెంట్ వాళ్ళను, నానా బూతులు తిట్టుకుంటు, కమీజు విప్పి మేకుకు తగిలించాడు షావుకారి.

ఆ బొజ్జను చూస్తుంటే వినాయకచవితి ఎప్పుడు? అన్న సందేహం రాకపోదు. పొకఅట్ట ముక్కను వెదుక్కుని, తెగ ఆయాసపడుతు మెత్తగాపర్చి వున్న దిండ్లపై ఆసీనుడయ్యాడు... అట్టతో గాలి విసురుకుంటు న్నాడు...అవులిస్తు శరీర భారంతో నిట్టూర్చుస్తున్నాడు...

వార్ధక బలహీనము—క్షుద్బాధతో భారంగా తయారయిన శరీరమును యీడ్చుకుంటూ రెండడుగులు నడచి షావుకారిముందు కొచ్చి "బాబు!" అని నీరసంగా పిల్చాడు ఆచారి.

"ఆఁ. ఏం కావాలిరా ముస్లి! చుట్టలా? అగ్గిపెట్టా? ఏంతో ప్రయాసంతో అడిగాడు.

"హాఁ. హా...అవేంకాదు బాబు'! రెండు రోజుల్నుండి తిండిలేదు. చాల దూరంనుండి నడిచివచ్చ, చెడ్డ ఆకలిగా వుంది!... మీదయ బాబు"

ఓర్చి అన్నట్టు చూశాడు షావుకారి "ఏవూర్రా నీది?" దేనికోసమో వెదుకుతూ అడిగాడు.

షావుకారి చాలమంచివానిలా వున్నాడనుకున్నాడు ఆచారి "పొకపూరని లేదు బాబు! చాలరోజుల్నుండి యిలాగె తిరుగుతున్నాను."

కట్టబీడీలనుండి పొకటిలాగి ఆచారి ముందుకేసి ఎప్పటిలాగే విసురుకో సాగాడు షావుకారి.

ఆచారి ఆశ నీరు కారిపోయింది. తన అరవై ఏళ్లజీవితములో పొగత్రాగి ఎరగడు. అలవాటు లేదు బాబు అందామనుకున్నాడు షావుకారి యింతకు మించి ఏమివ్వడని నిర్ణయించుకొని, బీడి తీసుకొని మెట్లుదిగి రోడ్డుపైకి నడిచాడు. పిచ్చివాడు ఎదురై నమస్కారంచేసి చేయిచాచాడు. కృష్ణుని ముందు కుచేలుడు చాచినట్లు... ఆచారి కొంచెం తటపటాయించి, గుప్పిట్లోని బీడిని వాని అరచేతిలో పెట్టాడు...బీద కుచేలునిలా ఆ బీడిని చూడకుండానే నోట్లోకి తోసుకొని చాక్లేట్కంటె ప్రియంగా నమలసాగాడు పిచ్చివాడు...నీరసంగా నవ్వుకొన్నాడు ఆచారి. యీ క్షణంలో పిచ్చివాణ్ణైనా బాగుండేదనుకున్నాడు...కొంతదూరం నడిచాడు.

"తాతోయ్!" సంతోషంగా పిలిచాడు పిచ్చివాడు.

సందేహంతొ తిరిగి చూశాడు ఆచారి... ధీమాతో నమస్కరించాడు పిచ్చివాడు. వాడి వింత ధోరణికి బింకగా అంటుకొన్న ఆచారి పెదవులు కొంచెం వికసించాయి. నవ్వు బయటకు రావటానికి ప్రయత్నించింది. నీవల్లకాదు అన్నట్లు అశక్తి పరిహసించింది. నిస్పృహోయుడిగా 'సైన్ బోర్డు'లను చూస్తూ ముందుకు నడిచాడు...

'శేఖర్ క్లినిక్'అన్న బోర్డు చదివాడు. "శే...ఖర్...శే...ఖర్!...హూ!" యీ పేరెప్పుడో విన్నట్లు గొణుక్కుంటు; మెట్లెక్కాడు. లోపికి తొంగిచూశాడు...

ఎవరో స్టీల్ చైర్లో హొదిగి కూర్చుని ఏదో ఇంగ్లీష్ మ్యాగజైన్ చదువుతున్నాడు, ముందర గోద్రేజ్ టేబిల్పై డాక్టర్ కిట్టు, దానిపైనే 'స్టెతస్కోప్' వుంది. అద్దాల అలమారులో మందులు చాలాచక్కగా అమర్చబడి వున్నాయి


"బాబు!" జంకుతు పిలిచాడు ఆచారి


"ఆఁ ఎవరు?... ఏంకావాలి?... వాట్ డూ యు వాంట్?"... పత్రిక టేబిల్పై పడవేసి— "చెప్పవయ్య! ఏంకావాలి" అడిగాడు డాక్టర్ శేఖర్.

ఆచారి మస్తిష్కంలో తళుక్కున మెరిసినట్లనిపించింది-గుండె దడ దడ కొట్టుకోసాగింది. పెదవులు తడబడుతున్నాయి — ముక్కు అదరుతుంది ... "సందేహంలేదు, వీడు ఆశేఖరే ..ఆశేఖరే.. అవును నుదుటిమీద మచ్చకూడ వుంది" లోలోన ననుకుతున్నాడు ఇంకా పరిశీలించి చూస్తున్నాడు...

"ఏంటయ్య అలాచూస్తావ్?" కోపంగా చూసి పత్రిక ముందర వేసుకొన్నాడు శేఖర్.

...ఆచారి అందమైన ఊహా సౌధాన్ని నిర్మించుకుంటు సంబరపడి పోతున్నాడు...





హాయిగా శ్వాసిస్తున్నాడు— తన రెండురోజుల క్షుద్బాధ యిక వుండదని భ్రమసిపోతున్నాడు .. తనను ఎలా పరిచయం చేసుకోవాలో తెలియక తికమక పడుతు ప్రక్కకు జరిగి ఆలోచిస్తు నిల్చొన్నాడు.

* * *

పదహారు సంవత్సరాల క్రితం ఆచారి సిరిపురం గ్రామవాసి. అప్పట్లో పేరు సుందరాచారి. అప్పటికి ఆగ్రామములో ఏవిద్యాశాఖ నిర్వహణకు చెందిన బడిలేదు. కరణంగారి దివాన్ అరుగు బయట, ఆచారె పిల్లలకు పాఠాలు చెప్పేవాడు. ఆ ఆధ్యాయంతోనే భార్య భర్తలు పొట్ట పోసుకునేవారు. సంతానము లేకుండుట వలన కొంచెం వెనుకేస్తు వచ్చారు కూడా.

ఆచారి విద్యా బోధన చాల ఖచ్చితంగా జరిగేది "ఒరేయ్ రేపు ఈ పాఠం కంఠస్థం చేసి వొప్పజెప్పారి లేకుంటే ... అంటే చాలు అదిరిపోయేవారు పిల్లలు ఎంత క్రూరంగా శాసించేవాడో, అంత వాత్సల్యంతో పిల్లల్ని చూసేవాడు. దీనికి కారణం పొకందుకు సంతాన లేమికూడ.

సత్యము పలుకవలెను — పెద్దలను గౌరవించవలెను — ధర్మం చేయువలయును అన్ని పిల్లలచేత అనిపించటమే కాకుండ; ఆచారి కార్యరూపంలో పాటించేవాడు.

నిరక్షరాస్యులకు వుత్తరాలు చదివి, రాసి పెట్టటం తీరిక సమయాల్లో ఓపికతో వినదల్చుకునే వారికి దేశం, దేశరాజకీయల గురించో, శాంతినాయకులు-విప్లవనాయకుల గురించో అనర్గళంగా చెప్పటం ఆచారికి అలవాటుండేది గ్రామస్తులు ఆచారిపట్ల చాల మర్యాద చూపేవారు తెలిసినవారు ఆచారిని పంతుల గారు అని;పామరులు పంతులయ్యా అని గౌరవంగా పిలిచేవారు గ్రామస్తులు ఎవరైనా సలహా అడిగిన, సందేహం అడిగిన, సహాయమడిగిన తనకు చేతనైనంతవరకు తీర్చేవాడు పరస్పర సహాయ సహకారాలకు ప్రతిగా కల్తీలేని నెయ్యి దగ్గరనుండి తాజా కాయగూరల వరకు ఉచితంగానే వచ్చేవి.

ఒకనాటి శుభ ముహూర్తాన సిరిపురంలో బ్లాక్‌వారి ప్రైమరి పాఠశాల వెలిసింది.. అధికారులు నియమించిన ఉపాధ్యాయుడు, పెట్టె-బెడ్డింగ్, పిల్ల-జెల్లతో వచ్చాడు సుందరాచారికి వున్న ఉపాధి హరి అంది భార్య భర్తలు దిగాలుపడిపోయారు.. మూడు

చక్రడోల

నెలలు గడిచాయో లేదో ఒక కాళరాత్రి కలరా వ్యాధి సోకి, సరియైన వైద్యసదుపాయం అందుబాటులో లేక ఆచారి భార్య అలివేలమ్మ చేయి దాటిపోయింది ... ఆచారి పరిస్థితి అరణ్య రోదనలా తయారైంది.

మరో మూడు నెలలు వూర్లో తిరిగాడు బికారిలా మనస్థిమితం లేక క్రుంగి-కృశించి పోయాడు. ఇంకో రెండు నెలలు తిరిగాడు. అభిమానించేవాళ్ళను చూశాడు — జాలిపడే వాళ్ళను చూశాడు. కాని ముందటి ఆదరణ కనపడలేదు—ఆప్యాయత కనబడలేదు పరస్పర సహకారం నశించింది. దగ్గరి బంధువులు కూడ చూసిచూడనట్లు మొఖం చాటేసుకోసాగారు.

ఇక తాను ఎవరికి భారం కాకూడదనుకొని; గూడంత కొంపను అమ్మివేసి, ఓ శీతా

పిల్లల కోడి

స్పెయిన్‌లో అధిక సంతానం గల కుటుంబానికి బహుమతి వుందట. రెండు సంవత్సరాలనుంచి ఒకే కుటుంబానికి యీ బహుమతి లభిస్తోంది వాలెంటిన్ టోర్నా హెర్నాన్‌డెజు, భార్య మేరియాలకి 18 మంది పిల్లలు పుట్టారట అందులో 17 మంది బతికి వున్నారు. పెద్దాడి వయస్సు 28 ఏళ్ళు. చిట్టచివరి పిల్ల వయస్సు ఏడాదిట. ప్రస్తుతం భర్త వయస్సు 50 ఏళ్ళు, భార్య వయస్సు 45 ఏళ్ళు.

కాలమునాటి వేకువజామున తన గమ్యాన్ని వెదుక్కుంటూ బయలుదేరాడు ... ఎన్నో యాత్రలు తిరిగాడు. దేవాలయాలుచూశాడు. వసతి నిలయాలు చూశాడు. జాలిగుండెలేని రాతి దేవుళ్ళను చూశాడు — ఆడంబరాలతో, నిత్యనూత్న వైభవాలతో వెలుగొందుచున్న దేవుళ్ళను చూశాడు ... వెంట తీసుకువెళ్ళినవి హరించుకుపోయేంతవరకు చావలేదు... యింక తిరిగాడు. విరక్తి కలిగినప్పుడు—సహనం నశించినప్పుడల్లా, ఆత్మహత్య చేసుకోటానికి ప్రయత్నించాడు. ధైర్యము చాలలేదు. చావలేదు.

ఈ పదహారు సంవత్సరాల పయనములో సుందరాచారి చాల సాధించాడు ఎన్నో కొత్త క్రొత్త ప్రదేశాలు తిరిగాడు—ఎన్నెన్నో క్రొత్త మొఖాలతో, తాత్కాలిక పరిచయం చేసుకొన్నాడు. విభిన్న మనస్తత్వాలుగలవారిని చూశాడు. దొరబాబులను చూశాడు-దోపిడి గాండ్రను చూశాడు. నీతిని చూశాడు అవినీతిని చూశాడు. ఆకలితో స్నేహం చేశాడు—నిద్రతో విరోధం తెచ్చుకున్నాడు ఇంకా బ్రతికున్నాడు—నిరంతర పాంథుడై.........

* * *

"అరేయ్ ముసలోడ...!" జరుగు అన్నట్లు సంజ్ఞచేశాడు వెనుకనుండి వచ్చిన హోటల్ కుర్రవాడు. నిక్కర్, బనియన్ మాసిపున్నాయి. చంకన ఫ్లాస్క్, నోట్లో బీడి-ముక్కుతో పొగవదలుతు లోనికి వెళ్ళి, ఫ్లాస్క్‌నుకొయ్యకు తగిలించి, చిల్లర టేబిల్ పైపోసి వెనుదిరిగాడు ..

"రేయ్ బాబు...!" ఐదు పైసల బిళ్ల కుర్రవాని చేతికిస్తూ; ఇది వానికివ్వు అన్నట్లు తలతో సైగచేసి, పత్రికలో మొఖం దాచుకొన్నాడు శేఖర్.

కుర్రవాడు విసురుగా అందుకొని ఆచారి పైకి గిరాటువేసి వెళ్ళిపోయాడు.

దోవతి కుచ్చిళ్ల మధ్య యిరుక్కున్న బిళ్లనుతీసుకుని కొంచెం బాధపడ్డాడు ఆచారి. తనను ఎలా పరిచయం చేసుకోవాలో తెలియని సందిగ్ధంతో "శేఖర్ బాబు!"అని సాధ్యమైనంత గట్టిగా పిలిచాడు.

"ఆఁ ఎంటయ్యా నీ గోల! నా పేరు నీకెలా తెలుసు?"అడిగాడు శేఖర్.

"మీరు నన్ను గుర్తుపట్టారా బాబు!"

"హుఁ హూ నీ దేవూరు?"

"హొకప్పుడు సిరిపురమే బాబు!" నిర్లిప్తంగా చెప్పాడు ఆచారి.

"ఆహా..."

"నా పేరు సుందరాచారి!" యికనైనా గుర్తిస్తాడేమోనని ఆశించాడు ఆచారి

"ఫైన్, మనిషికి తగినట్లుగా వుంది!" పరిహాసించాడు శేఖర్.

చివుక్కుమన్నట్లయింది ఆచారికి. తేరుకొని "మీకు శ్రీకారం చుట్టించిన గురువును బాబు!"అన్నాడు.

"...కావచ్చు, నాకు జ్ఞాపకము లేదు"

"మీరు సాంబశివరావు కరణంగారి కొడుకు కదూ?"

"అవును."మాటల్ని ఎక్కడికక్కడే కట్ చేస్తున్నాడు శేఖర్.

"...మీ దివాన్ అరుగుమీదే నేను పాఠాలు చెప్పేవాణ్ణి బాబు! ..ఒకనాడు మీ జామచెట్టుమీదనుండి నన్నుచూసి, భయపడి తొందర్లో దిగబోతు మీరు జారిపడ్డారు. మీ నుదుటి

మీ ది మ చ్చ అదే! జ్ఞాపకముందా బాబు" యింకేం మాట్లాడాలో తోచక అనేశాడు ఆచారి.

"బోర్ కొట్టించక ఏంకావాలో చెప్పు?" లేచివస్తూ అడిగాడు శేఖర్.

"..... . "

పావలా చేతిలో పెట్టి ఎక్కడికో వెళ్ళిపోయాడు శేఖర్

శేఖర్ చర్యకు తెల్లబోయాడు ఆచారి. కొంచెం చలించాడు. గుండెలో తడి ఆరి నొప్పి పెట్టింది పరి పరివిధాల ఆలోచనలతో మెట్లుదిగాడు... భగవాన్! యింకా నన్ను పరీక్షించకు, నా గమ్యాన్ని పరిష్కరించి, నా అలివేణి వద్దకు నన్ను తీసుకుపో, పరివర్తన చెంది, మారి మసగిన యీ ప్రపంచంలో యింకా నన్ను బ్రతికించి, కొందరిని పాపులుగా తయారుచేయకు మూగనివేదనల పరంపరతో రోడ్డెక్కాడు ఆచారి.

నడిరోడ్డుమీద నిల్చొనివున్న పిచ్చివాడు ఆచారి దారికి రెండుచేతులు అడ్డంపెట్టి "హాల్టన్!" అన్నాడు

టకీమని ఆగిపోయాడు ఆచారి.

"నీ బసియ్యాల లేదు! యీ టిక్కుంచుకో, రేపటికి పనికొత్తుంది!" అని వో పాత టిక్కెట్ ఆచారి చేతిలోపెట్టి "రైట్!" అని దారి చూపించాడు.

ఆ టిక్కెట్ జేబులో పెట్టుకుని వాడి మాటల్లోని నిగూఢార్థాన్ని తనకుఅన్వయించుకుంటు మొదటి హోటల్ మెట్లెక్కాడు... కుక్క రొట్టెముక్కల్ని క్రిందేసుకుని నిద్రపోతుంది. బెదురుతూ వెనక్కిచూస్తూ లోనికి ప్రవేశించ బోయాడు...

"హారాహారే! ఎక్కడికి? ఏం కావాలి?" కిల్లి మూలాన పుమ్మేస్తూ చిరాగ్గా ప్రశ్నించాడు హోటల్ యజమాని.


"దాహంగా వుందిబాబు! కొన్నీళ్ళిప్పించండి" అడిగాడు ఆచారి.

"సర్లే నువ్వు బయట నిలబడు... వొరేయ్ వాడికో గ్లాస్ నీళ్ళివ్వ్"

"... బాబు. రెండురోజుల్నుండి తిండి లేదు! కడుపు మాడిపోతుంది! కాస్త అన్నం పెట్టిచ్చండి బాబు!" ఎలాగో కదిలించాడు ఆచారి

"ఏంటి! అన్నమా ?... రెండు రూపాయ

(42 వ పేజీ చూడండి)



[గత సంచిక తరువాయి]

రెండు మూడు రౌండ్లు అయినాయి. "ఒరేయ్ నేను నీ గుండు గీకి నామాలు పెట్టి పంపిస్తానసుకున్నావు కదరా." కళ్ళు పెద్దవి చేశాడు చక్రి, నవ్వుతూ.

"అవున్రా." రూఢిగా సమాధానం చెప్పాడు.

"పూర్ ఫెలో. అయిన వాడివి. నీకొక చెల్లెలు పుట్టివుంటే నేను చేసుకోవలసిన వాణ్ణి; నీ కన్యాయం చేస్తానట్రా. బకరాగాడివి నువ్వు కాదురా, బకరాలు ఇక్కడే వున్నాయి."

అవునన్నట్లు బయట ఒక గొప్ప కారు తాలూకు హారన్ 'కయ్యి' మంది.

"చూశావా, ఇంపాలాకార్ రెడీ. పెట్రోల్ కూడా వాడే పోస్తాడు." మళ్ళీ అదే నవ్వు, సముద్రగుప్తుడు అశ్వమేధయాగం చేసినప్పుడు నవ్విన నవ్వు అది!

"పెట్రోలెందుకు పోస్తాడా..."

"బకరాగాడురా.... ఇందాక మాట్లాడానేవాడే! ఒక చెత్త కలర్ చిత్రాన్ని డబ్బింగు చేస్తున్నాడు హిందీలోకి. ఫైనాన్స్ రెండు లక్షలు కావాలి. యిప్పిస్తున్నాను."

"నీ ఇల్లమ్మేసి యిస్తున్నావా?" శంక వేశాడు.

"ఛా.... అపశకునం పలక్కు. నువ్వు యిస్తున్నావ్."

"నేనా ?!" అదిరిపడ్డాడు.

"నువ్వెందుకిస్తావ్: ఇవ్వవు... అసలుకథ ఏమనగా... మన రెండు లక్షలు అనే చేపను మింగాలని వచ్చే మరో చేప గాలానికి తగులుకుంటుంది, సింపుల్‌గా"

సుందర్రావు తెల్లబోయాడు. ఏదో చెప్పేలోగా హిందీసినిమా హీరోలాంటి వ్యక్తి లోపలికొచ్చాడు.

వాళ్ళిద్దరూ చాలాసేపు హిందీలో మాట్లాడుకున్నారు అవతలి కెళ్ళి. మధ్యమధ్య చక్రిగాడు వాణ్ణి కోప్పడుతున్నాడు. మళ్ళీ నవ్విస్తున్నాడు. చివరికి సుందర్రావు దగ్గరి కొచ్చి కరచాలనంచేసి జేబులోంచి కనిపించే నోట్లకేసి చూశాడు.

"వీరు మిస్టర్‌దాస్" ఆయన దగ్గ్గర్నుంచి విస్కీకంపు "విగరస్"గా వస్తోంది.

"దేవదాస్సా...?" అనడిగాడు సుందర్రావు.

"కాదు కృష్ణదాసు: అంటే కిషన్‌దాస్"

ఆనందంగా మరోసారి కరచాలనం చేసి వెళ్ళిపోయాడు కిషన్‌దాస్.

"మరి యీ విస్కీ పంపించిందెవరు ?"

"వాడొక అరవ సినిమావాడు. పూర్వం ఒక పెద్ద హోటల్లో బాయ్‌గా పనిచేసి ఖాళీ బీర్ సీసాలమ్మి వేలు గడించాడు. తరువాత బ్లాక్‌లో సినిమా వాళ్ళకి విస్కీ సీసాలమ్మి లక్షలు గడించాడు. సినిమా తీశాడు. విస్కీలా అయిపోయింది డబ్బు. మరో మూడు లక్షలు కావాలి వాడికి."

"మరి రాలేదే...?" చూడాలనిపించింది.

"రాత్రికి మనకు భోజనం ఏర్పాట్లు చెయ్యమని ఆర్డర్ వేశా."

అప్పటివరకూ ఏం చేద్దాం అన్నట్లు చూశాడు.

"పదరా" చక్రధరరావు లేచాడు.

"ఎక్కడికి?"

వెంటనే కోపం వచ్చింది. "వెళ్ళేముందు ఎక్కడికని అడక్కు. ఇంపాలా కారుంది. కడుపులో నల్లకుక్క పిల్లవుంది. ఏం చేస్తాం?"

సమాధానం చెప్పకోలేకపోయాడు.

"మరో ఎర్రపిల్ల కోసం వెళ్తాం... పద..."

కదల్లేదు సుందర్రావు.

"నీతో చాలా ట్రబుల్‌గా వుందిరా. ఫాలో అయిపోవాలి మరి." కూర్చున్నాడు చక్రి. కాళ్ళెత్తి టేబుల్‌మీద పెట్టాడు. మరో సిగరెట్ లాక్కున్నాడు. "అజయసుమన అనిఒక నటీమణి. ఇంతకాలం పాపం 'వాంప్' వేషాలు వేస్తూ వచ్చింది. ఆవిడగారికి హీరోయిన్ వేషంవేసి, తొడలు కనిపించని డ్రెస్‌లో, అంటే చీరలో, చక్కగా బొట్టు పెట్టుకొని, వాలుజడ వేసుకొని హీరో గారితో డ్యూయట్ పాడాలని వుంది. అడపా తడపా రెండు రిలీజ్‌కాని చిత్రాల్లో హీరోయిన్ వేషం వేసింది. డిస్ట్రిబ్యూటర్లు డబ్బు యివ్వడం లేదు. మనంయిద్దాం."

"మన దగ్గర లేదుగా ..." సుందర్రావు ఎక్కడా కమిట్ అవ్వడంలేదు.

"మనం యివ్వం. సినిమా తీస్తాం అంతే."



'ఏరే అజయసుమన! ఏస్స్టార్....'

"తరవాత ?"

"అదంతా అండర్‌స్టుడ్ నీకిన్నీ యిక్కడే చెప్పాలి.. పదరా..." విసురుగావెళ్లి ఇంపాలా కారెక్కి కూర్చున్నాడు. సుందర్రావు అతన్ని అనుసరించాడు

బయట చల్లని వర్షం. కమ్మని వాసన భూమిలోంచికాదు, యిద్దరి నోట్లోంచి వస్తుంది. చిన్న ఓడలాంటి కారు, చిన్న ఇంద్రభవనంలాంటి మేడ ముందు ఆగింది

చక్రధరరావు దిగాడు. దిగడానికి భయపడ్డాడు సుందరం. "నువ్వెళ్ళిరా. నాకు భయంగావుంది"

చొక్కాపట్టుకొని యివతలకి యీడ్చుకొచ్చాడు చక్రి.

'మిస్టర్ సుందర్.. యీమె మిస్ అజయ సుమన"

'అజయ సుమన' బుగ్గలు బలిసిన పందికొక్కుల్లా వున్నాయి. ఆమె చూపులు తుమ్మముళ్ళలా గుచ్చుకుంటున్నాయి. ఆమె చర్మంతో చెప్పులు కుట్టడంకన్నా షోప్ పెడ్లు అరడజను ఉత్పత్తి చేసుకోవచ్చు. ఆమె పూసుకున్న సెంటు తాగిన విస్కీకన్నా ఘాటుగావుంది టూకీగా గొప్ప బట్టలషాపు షోకేసు బొమ్మకి ఇంజక్షన్ యిచ్చి నడిపించుకొచ్చినట్లు నిల్చుంది

చక్రి కుర్రాణ్ణి పిలిచి డన్‌హిల్ సిగరెట్లు పట్టుకు రమ్మని సుందర్రావుకేసి చూశాడు. అతనికి గుర్తొచ్చి వందరూపాయల నోటిచ్చాడు.

వాళ్ళు హిందీలోనూ,అరవంలోనూమాట్లాడుకుంటున్నారు. అజయసుమనకి తెలుగు వచ్చినా అన్యభాషల్లో మాట్లాడటం ఫాషన్. అమాటకొస్తే పొట్టకోసినా ఇంగ్లీషు ముక్క లేదు. 'లిప్‌స్టిక్' కి బదులు 'లిప్‌టిక్' పాన్‌కేక్‌కి బదులు 'ఫాన్‌కేక్', బ్లడ్ టోస్టు 'బ్లడ్ ప్రెషరు" 'సెట్'కి బదులు చెట్టు, ఎంబాసిడర్ కారుకి యెంబాస్లర్‌కారు మొదలైనవి పరిపాటే.

ఈలోగా కుర్రాడు సిగిరెట్లు పట్టుకొచ్చాడు.

"చిల్లర వుంచేసుకోహోయ్ నువ్వే" ఆలస్యం చెయ్యకుండా దానంచేశాడు

ఇద్దరూ లేచారు "మిస్టర్ చక్రధర్ గారికి మా ఇల్లు చూపించాలండీ, ఎప్పుడూ చూడలేదు"అంటూ లోపలికెళ్లారు. ఇల్లు తనకెందుకు చూపించకూడదో అర్ధంకాలేదు.

చాలాసేపు వాళ్ళనవ్వులు, కేరింతలు వినిపించాయి. సుందరం ఆ రూమ్‌లో వున్న న్యూడ్‌ఫోటోలకేసి చూస్తూకాలక్షేపంచేశాడు

కొంతకాలానికి ఇద్దరూ వచ్చారు అతని జుట్టు చెరిగి పోలేదు. బట్టలు నలిగిపోలేదు. బుగ్గలమీద లిప్‌స్టిక్ మార్కులు లేవు. కాని కళ్ళు పీక్కు పోయాయి.

"పదరా"– పదరా సన్యాసి అన్నట్లు వినిపించింది అతనిగొంతు

కార్లో వందరూపాయలు యిచ్చేశాడు, మరి కొన్ని వందల మధ్యనుంచి ఒక నోటుమాత్రం బయటికిలాగి. ఇప్పుడు వాడి జేబునుంచి కొన్ని వేలు కనిపిస్తున్నాయి.

"డబ్బెక్కడిది ?"

"డబ్బుడబ్బును చేస్తుందిరా. అంతా బ్రెయిన్ వర్కు."

అంతా ఆశ్చర్యంగా వుంది.

పకపకా నవ్వాడు చక్రి అలగ్జాండర్ భారత దేశం బార్డర్‌లో నవ్వినట్లు!

మళ్ళీ అదే నవ్వు రాత్రి గేలార్డ్‌లో అరవ ప్రొడ్యూసర్ కప్ హోటల్ బాయ్‌గారు బిల్లు చెల్లించి బయటికి వస్తున్నప్పుడు నవ్వాడు. ఈసారి కాస్త కటువుగా వుంది, గజినీ మహమ్మద్ హైందవ సింహాసనంమీదహుక్కా తాగుతూ గుడగుడా నవ్వినట్లు.


"ఇక నామీద ఆశపెట్టుకోవద్దు నేను వేరే డైరెక్టర్‌ని పెట్టుకుంటున్నాను"

వారం రోజులు అలా రకరకాల వికటాట్ట హాసాలు వినిపించాయి. ముఖ్యంగా ఒక పనీ పాటూలేని పాత హీరోగారికి ఎల్డర్ బ్రదర్ వేషం యిస్తూ రీడిస్కవర్ చేస్తున్నప్పుడు నవ్వాడు రాబర్ట్ క్లైవు ఈస్టిండియా జండా పట్టుకొని గుర్రంమీద స్వారీ చేస్తూ సకిలించినట్లు!

'అతని అంచనా ప్రకారం యిరవై ముప్పై వేలు పిండి వుంటాడు'

మధ్య మళ్ళీ రెండు రోజులు చక్రిగాడు కనిపించలేదు. చెప్పకుండా చెక్కేశాడనుకున్నాడు.

"నేను మాట యిస్తేమాత్రం నా వాళ్ళెవరికీ ద్రోహం చెయ్యను." లోపలికి వస్తూ స్టేట్‌మెంట్ యిచ్చాడు.

"ఎవరన్నా వచ్చారా నాకోసం?" మళ్ళీ అతనే అన్నాడు.

"ఒక ముసలాయన వచ్చినట్లు గుర్తు. వుబ్బసం రోగిలా వున్నాడు. చాలా పేదవాడు. ఆయనతో నీకేంపని." విసుగ్గా సమాధానం చెప్పాడు.

షాకయ్యాడు చక్రి. ఒక నిమిషం నోట మాట రాలేదు.

"ఏమన్నాడ్రా" చాలాసేపటికి తేరుకొని అన్నాడు.

"నిన్నడిగాడు. తెలీదన్నాను. వెళ్లిపోయాడు."

చక్రి టవల్‌తో మొహం తుడుచుకొని "పదరా" అన్నాడు.

"ఎక్కడికి ?"

"చెప్తా. పాపం ఆయనొక దర్శకుడు. ఒకప్పుడు ఆయన ప్రతిభ దీవిటీలా వెలిగింది. ఆ మధ్య రెండు చిత్రాలు దెబ్బతిన్నాయి. తరవాత బుకింగ్స్ రాలేదు. గంపెడు సంసారం భార్యకి కాన్సర్. నాకివేంతెలీదు. పనిలేని బికరాగాడు కదా ఛాన్స్ యిస్తానన్నాను. సంతోషించాడు. ఒకరోజు కాస్త డబ్బు తక్కువైంది. ఒక వెయ్యి పట్టుకు రమ్మన్నాను భార్య మెళ్లో మిగిలిన సన్న గొలుసు, చిన్నపిల్ల గాజులు తాకట్టు పెట్టి నాకు తెచ్చియిచ్చాట. తరవాత తెలిసింది"

"ఇంకా ఏమన్నా పిండావా ?"

సమాధానం చెప్పకుండా బయటికి నెట్టుకొచ్చేశాడు

ఆ దర్శకుడు ఒక గొప్ప మురికి కొంపలో వున్నాడు. చక్రధరరావును చూడగానే

సినిమా తీస్తావ్ జాగ్రత్త !

ప్రాణం లేచివచ్చింది "వచ్చారా బాబూ ... రండి ... కాఫీయా, కూల్‌డ్రింక్స్ తెప్పించమన్నారా ?" అన్నాడు

మేం కూల్‌డ్రింక్స్ అంటే ఇంట్లోంచి ఏదో ఒక ఎవర్ సిల్వర్ వస్తువు షరాబు ఇంటికి వెళ్తుంది.

"అక్కర్లేదు మాస్టారు. ఇక నామీద ఆశపెట్టుకోవద్దు నేను వేరే డైరెక్టర్‌ని పెట్టుకుంటున్నాను." తాపీగా అన్నాడు చక్రి

భోరున ఏడవలేదు ఆ మహావ్యక్తి లోపల ఏడుస్తున్న కుర్రాణ్ణి కొడుతుంది భార్య. ఆయన కళ్లముందు ఆ క్షణం 'ఆకలి' అనే మూడక్షరాలు భరతనాట్యం చేస్తుంటాయి,

"బాబూ హీరోగారు వద్దన్నారా ?"

"ఆయన అనలేదు ఎందుకంటే నేను మీపేరు చెప్పలేదు కాబట్టి" లేచాడు

కిక్కురు మనలేదు; మొన్న యిచ్చిన వెయ్యి కక్కమనలేదు.

"నెక్స్ట్ పిక్చర్‌కి పెట్టుకుంటాను" సాధారణంగా ప్రొడ్యూసర్లు వాడే టెక్నికల్ టరమ్ వాడాడు

వస్తూ వస్తూ ఒక నోట్లకట్ట అతని చేతికిచ్చాడు చక్రధరరావు అందులో కనీసం అయిదువేలు వుండవచ్చు.

"ఇవ్వడం అలవాటు లేదుకదరా నీకు" అన్నాడు సుందర్రావు.

మళ్ళీ నవ్వాడు చక్రి; బ్రిటీషువాడు ఆగస్టు పదిహేను రాత్రి వెళ్ళిపోతూ నవ్వినట్టుంది "ఇదంతా ఆయన్ని ఆయన ప్రతిభని అడ్డం పెట్టుకొని లక్షలు గడించిన వాళ్ళ దగ్గర కొట్టిందేరా బాబు. ఒక రకంగా ఆయన డబ్బే" అన్నాడు.

టాక్సీలో వస్తుండగా నిజం చెప్పాలనుకున్నాడు సుందరం. "నేనొచ్చింది నిజంగా సినిమా తియ్యాలనేరా. రెండు లక్షలు తెచ్చా"

"డబ్బెక్కడిది ?" చాలా కోపంగా అడిగాడు.

"పాతకొంపలన్నీ అమ్మేశాను"

"అయితే యీ డబ్బుతో కొత్త కొంప కొను."

"అలాగే...మరి నన్ను సినిమా తియ్యొద్దంటావా ?"

"నా దగ్గర విద్యనేర్చుకొని నా దారికే అడ్డొస్తావా. నా బతుకు నన్ను బతకనివ్వు" నిష్కర్షగా చెప్పాడు.

సుందరం వొళ్లు మండిపోయింది

"కోప్పడకు నీకొక కొత్తదారి చెబుతాను. చెప్పినందుకు ఫీజివ్వాలి"

"ఇస్తా... ఎంత ?"

"డబ్బక్కర్లేదు ఇంటికెళ్లి ఒక పదివేలు పంపమని టెలిగ్రాం యివ్వు, చాలు"

"ఏం చేస్తావ్ దాంతో?!". చాలా ఆశ్చర్యంగా చూశాడు అతనికేసి.

"ఇక్కడ ఇద్దరు బలిసిన బకరాగాళ్ళున్నారు ఒకడు ఎడిటర్. డైరెక్టర్ అవుదామని నాలుక పీక్కొని చస్తున్నాడు మరొకడు ఫోక్‌లోర్ రచయిత. మస్తుగా డబ్బు సంపాయించి వడ్డీలకు తిప్పుతున్నాడు" ఆ పై వివరాలు చెప్పలేదు

"అప్పు అడుగుతావా ?"

"ట్రేడ్ సీక్రెట్స్ చెప్పేస్తే ఎలారా ? సరే చెప్తా...ఎడిటర్‌ని డైరెక్టర్ చేస్తాను. ఫోక్‌లోర్ రచయితకి సోషల్ సినిమాకి మాటలు పాటలు ఛాన్స్ యిస్తాను"

"నీ సినిమా గొప్ప ఫ్లాపవుతుంది"

"నేను తీస్తేకద" మళ్లీ నవ్వాడు. మూడోసారి మంత్రిగారు పదవీ స్వీకారం చేస్తూ విసిరేసిన దరహాసంలా నిశ్శబ్దంగా వుంది

"అవునా నేనూ రెండు లక్షలు తెచ్చుకున్నా సినిమా తియ్యాలని కాని నేను చిన్న నిర్మాతని ఇక్కడ్లా వర్గభేదం వచ్చింది. వైట్‌ఎలిఫెంట్స్ మధ్య డాంకీని నా దగ్గర డబ్బు తీసుకొని వేళకి అంటే కాల్‌షీట్ టైముకి సోకాల్డ్ స్టార్స్ వచ్చేవాళ్లుకాదు. ఛీఫ్ టెక్నీషియన్స్ అసిస్టెంట్స్‌ని పంపించేవాళ్లు, సెట్టు వేసుకున్నా కాల్‌షీట్ యిచ్చేవాళ్లుకాదు స్టూడియో వాళ్లు పక్కన మరో పెద్ద నిర్మాతగారి షూటింగ్ వుందంటూ, అథవా షూటింగు పెట్టుకున్నా మరో పెద్ద నిర్మాత షూటింగ్ వుందంటూ సీను పూర్తి చెయ్యకుండా వెళ్లిపోయేవాళ్ళు తారలు, నానెత్తికి బురదరాసి నాఆఫీసులో పని వున్నా లేకపోయినా కాఫీలు, టిఫిన్లు, భోజనాలు ఈ బోడిగాళ్లకి, వాళ్ళ ఫ్రెండ్స్‌కి. పైగా రికమండేషన్లు, ఈలోగా సగం సినిమా తియ్యండి చూస్తాం అన్న డిస్ట్రిబ్యూటర్లు

(46 వ పేజీ చూడండి)



రేపటి ఆశ

చెన్నూరి నాగరాజు

సింవాచెలం రిక్షా తొక్కుతాడు. రిక్షా సింవాచెలం సొంతం కాదు రోజుకి మూడ్రూపాయలు అద్దె

సింవాచెలం రిక్షా లాగడం మొదలు పెట్టిన లగాయితూ ఏనాడూ అద్దె పోగా మూడ్రూపాయలు సంపాదించలేదు సింవాచెలానికి ఇద్దరు పిల్లలు పెద్ద పెద్ద మారాజులు తమ ఆస్తుల్నీ, అధికారాల్నీ తమ పిల్లలకి వారసత్వంగా ఇచ్చినట్లు రిక్షాలాగడం తన పిల్లలకి వారసత్వం కాకూడదనుకున్నాడు

రోజూ ప్రొద్దునే ఆఫీసరుగారి పిల్లల్ని కాన్వెంటుస్కూల్ దగ్గర దించి మళ్లీ సాయంత్రం ఇంటికి తీసుకవస్తాడు వాళ్లు మోయలేని పుస్తకాలు, క్యారియర్లూ కూడా రిక్షాలోనే వుంటాయి అదే దూరం మామూలు కిరాయి రెండ్రూపాయలకి తక్కువ కట్టరెవరూ ముగ్గురు పిల్లల్ని ఆదివారాలు నాలుగూ పోగా ఇరవై ఆర్రోజులు ఉదయం తీసుకెళ్లి సాయంత్రం తీసుకువచ్చినందుకుగానూ కేవలం ఇరవై ఒక్క రూపాయలు ఇరవై ఒక్క రూపాయలు చాలా తక్కువనీ, అన్యాయమనీఎవరైనాఒప్పుకుంటూరు ఆఫీసరుగారూ, వారి భార్యా తప్ప ఉదయం గంజి నీళ్లుతాగి పిల్లల్ని బడిదగ్గర దింపేసరికీ కడుపులో పేగులు గోల చేస్తుంటాయి సాయంత్రం ఇంటికి తీసుకవచ్చేసరికీ సింవాచెలం ప్రాణాలు ఎండిపోయినట్లుంటాయి ఇంటికెళ్లగానే పిల్లల కంప్లయింటు రిక్షా నెమ్మదిగా తొక్కుతాడనీ, తమకన్నా వెనక బయల్దేరిన రిక్షాలు తమని దాటి వెళ్తున్నాయని

"ఇలా చేస్తే వచ్చే నెలనుంచీ మాన్పించేస్తాను" ఆఫీసరు భార్య కేకలు—

సింవాచెలం వయస్సు ఇరవై ఏడేళ్లంటే ఎవరూ నమ్మరు సింవాచెలం పుట్టిన మరునాడే దేశానికి స్వాతంత్రం వచ్చింది సింవాచెలం పెళ్లాం నెంద్రి పాతికేళ్ల పడుచులా వుండదు సింవాచెలం యాభై ఏళ్లవాడిలా నెంద్రి నలభై ఏళ్లదానిలా పిల్లలు ఫారెక్స్ డెబీల్లాకాక బక్కగా పేరు తెలియని జబ్బులో బాధపడుతూ వుంటారు వాళ్లని ఏడాది క్రితం కాన్వెంట్ బళ్లో చేర్పించాడు. మూడేళ్ల నుండీ రిక్షాలాగుచున్నాడు ఎప్పుడో జబ్బు చేసినప్పుడు తప్ప మొత్తం పదివందల ఎనభై రోజుల్లో రిక్షా యజమానికి మూడు వేల రూపాయలకి పైగా అద్దెకట్టాడు. ఆ డబ్బుతో ఎన్ని రిక్షాలు కొనుక్కోవచ్చో సింవాచెలం ఊహించలేదెప్పుడూ సింవాచెలం లాంటి రిక్షా తొక్కేవాళ్లకి ఎవరూ వాయిదాలపై రిక్షాలివ్వరు ఎవరూ హామీలు ఇవ్వరు కనుక బ్యాంకులు అప్పులు ఇవ్వవు వాళ్ల బ్రతుకులన్నీ కూలీ డబ్బులతో గడపవలసిందే! రిక్షాల యజమానులు మాత్రం ఆ లాభాలతో కార్లూ, ఇళ్లూ కొనుక్కుంటారు

సింవాచెలం ట్రంకురోడ్డుదగ్గర ఓ టీ పాకలో కూర్చున్నాడు చలిగావుంది, సమయమయినా సూర్యుడింకా డ్యూటీలోకి రాలేదు అప్పుడప్పుడో చినుకు భూమిమీద పడుతోంది వర్షం వచ్చేలా వుందనుకున్నాడు సేటుకి నిన్నటి రిక్షా అద్దెఇవ్వలేదు నిన్న మొత్తం రెండ్రూపాయలు కూడా రాలేదు ఓ రూపాయి నూకలు, పావలా కారం ఇంటికి కొనుక్కెళ్లాడు ఈవేళ కూడా అద్దె ఇవ్వకపోతే రేపు రిక్షా ఇవ్వనన్నాడు వర్షం పెద్దదయేలా వుంది ఓబులేసు రిక్షా ఆపి పాకలోకి వచ్చాడు 'ఎంకటేసూ సింగల్ చాయ్ అర్జంటు' అన్నాడు బయటినుండే— 'ఓర్నీ సింవాచలమా ఇయ్యాల ఈడ కాపేసినవేంనీ అడ్డ రమేష్ టాకీసు దగ్గరకదా' అన్నాడు స్టూల్‌మీద కూర్చుని సింవాచెలం మాట్లాడలేదు రమేశ్ టాకిస్ దగ్గరకన్నా, ట్రంకు రోడ్డునుంచయితే కిరాయి ఎక్కువ దొరకుతుంది కాలేజీకీ, కలెక్టరాఫీసుకీ, ఆడపిల్లల కాలేజీకి అక్కణ్ణుంచే ఎక్కువ గిరాకీ వుంటుంది లోపల్నుంచి ఎంకటేసు టీ తెచ్చి ఇద్దర్నీ చూస్తూ 'ఎవరు టీ చెప్పింది' అన్నాడు పది పైసలు జేబులోంచి తీస్తూ "నేనే ఇటియ్యి" ఓబులేసు అన్నాడు టీ తాగితే బావుండు ననుకున్నాడు సింవాచెలం. జేబు తడుముకున్నాడు నిన్నటి చిల్లర చేతికి తగిలింది వెంటనే సేటుకి కట్టవలసిన అద్దె గుర్తుకువచ్చింది "నువ్వు చాయ్ తాగినవా" ఓబులేసు మాటలకి జవాబివ్వలేదు 'బేరంలేదా' 'అన్నాడు తల అడ్డంగా ఊపాడు ఎమ్టీగ్లాసు తెప్పించి సగం టీ ఇచ్చాడు ఓబులేసు. 'ఎనిమిది కొట్టింది' ఓబులేసు బయటికి

పడిచాడు, సన్నని జల్లు మొదలయింది.

'శనివారం వాన మొదలయింది. మూడ్రోజులయినా ముసురిట్లాగా వుంటుందట' సన్నగా గొణిగాడు రేపటినుంచీ ఆఫీసరుగారి పిల్లల్ని బళ్లో దింపాలి అనుకున్నాడు. రాత్రి తాగి వదిలినచుట్టని మళ్లీ వెలిగించుకుంటూ. నాలుగయిదు అగ్గిపుల్లలు గీసినా చుట్ట అంటలేదు. విసిరి బయటికి నడిచాడు సింహాచలం

స్కూల్‌కెళ్లకుండా ఉండొచ్చన్న పిల్లల ఆశ రిక్షా చూడగానే అంతరించింది "అయిదు రూపాయలిచ్చిందమ్మగారు నెలలో తగ్గియ్యండి' ఇస్తుందన్న నమ్మకం ఏమంత లేకపోయినా ఏమూలో ఆశాకిరణం. "మాటి మాటికీ ఐదూ, పదీ అంటే ఎక్కణ్ణించి వస్తాయి నెల కాకముందే డబ్బంతా ముందే అడిగితే ఎలా, మాకు మాత్రం ఫస్ట్ రాందే జీతాలు ఎలావస్తాయి ఇదివరకే రెండుసార్లు ఆరున్నర తీసికెళ్లావు మా ఇబ్బందులు మాకుంటాయ్" అంది ఇవ్వను అన్నట్లుగా.

విట్టార్చి పిల్లల్ని తీసికెళ్లాడు

'జాగ్రత్తగా తీసికెళ్లు' అంది రోజా లాగే గుమ్మంలో నిల్చుని

'చిత్తం. నాకు ఆమత్రం తెల్దండీ !' అన్నాడు అణకువుగా, ఈ వానలో ఈవేళ బేరాలు వచ్చేనమ్మకంలేదు అనుకున్నాడు. పిల్లల్నిదింపి వెనక్కి మళ్లాడు. తన పిల్లలు కూడా ఈపాటికి బడికి వెళ్లి ఉంటారను కున్నాడు సింహాచలానికి రెండు నెలల్క్రితం జరిగిన విషయం గుర్తొచ్చింది

"చాచానెహ్రూ పుట్టినరోజు పండగ పిల్లల పండగ' అని పంతులు చెప్పి పిల్లలకి మిఠాయి కొని పావలా కూడా తీసుకున్నాడు ఆరోజు ప్రత్యేకంగా ఉతికిన బట్టలు కట్టు కొని బడికెళ్లారు పిల్లలు. అంతా నెహ్రూ పార్క్‌లో నెహ్రూ విగ్రహం దగ్గర నిల్చుంటారని తెలిసి సవారీకోసం చూడకుండా ఆ ప్రోగ్రాముకి అక్కడికి వెళ్లాడు ముందు వరుసలో మల్లెపూలాంటి బట్టలు తొడు క్కున్న పిల్లలతోపాటూ, ఆఫీసరుగారి పిల్లలు కూడా ఉన్నారు. సింహాచలం కళ్లు చుట్టూ వెతికాయి. గేటు దగ్గర పంతులు పిల్లలతో నిల్చున్నాడు ముందుకి రావద్దని పోలీసులు బెదిరిస్తున్నారు ఇదేనా పిల్లల పండగ అనుకున్నాడు తన పిల్లల్ని ఎలాగైనా గవర్న మెంటాఫీసులో గుమాస్తాలని చెయ్యాలను కున్నాడు కనీసం చప్రాసు పనయినా దొరికేలా శ్రమించాలనుకున్నాడు. సెంద్రికి ఎంతో కాలంగా ఇష్టమయిన ఎర్రపూల తెల్లచీర కొనిపెట్టాలనుకున్నాడు "అమ్మ" అన్నాడు ఒక్కసారిగా జీపురిక్షా చక్రం మీదుగా పోయింది రిక్షా వెల్లికిలా పడింది కొద్దిగా దెబ్బలు తగిలాయి సింహాచలానికి చక్రం ఒకటి ఎందుకూ పనికిరాకుండా పోయింది ఓ పోలీసొచ్చి 'లైసెన్సుందా' అడిగాడు 'వుంది', రాంగ్‌సైడ్‌లో వెళ్తున్నావ్ బుద్ధిలేదు'

'నేను రాంగ్‌సైడ్‌లో పోవడంలేదు రిక్షా పడి ఈవైపుకి మళ్లింది'

'వెధవకి పొగరెక్కువయింది,' తప్పు చేసింది చాలక ఎదురు మాట్లాడతావా ?' లాఠీ లేచింది



యింజక్షన్లతో కాళ్ల నెప్పులు తగ్గాయి కాని, జబ్బలు వాచిపోతున్నాయి! డాక్టర్ ! !

'అమ్మా' 'వెళ్లు మర్యాదగా ఈసారి ట్రాఫిక్ రూల్స్‌చూసి సరిగ్గా నడుపు'

దారిలో, వస్తున్న ఓ రిక్షావాడు ఆగి సింహాచలాన్ని పరామర్శించాడు.

* * *

"పొరపాటయింది సేటూ నీ కాళ్లకాడ బతికేవోణ్ణి రోజూ కూలితోపాటూ అర్ధ కట్టుకుంటాను ' వినయం

"వీళ్లేదు నాకు పదిహేను రోజుల్లో యాభై రూపాయలు కట్టవలసిందే" మొండిగా.

"ఏణ్ణుంచి తేను రోజూ మూడ్రూపా యలు దొరకడమే గగనమయింది నీ బాంచను నువ్వుగాక నా కింకెవరున్రు, రెక్కలకష్టం మీద బతికేవోణ్ని ఏభై రూపాయలు పదిహేను రోజుల్లో కట్టలేను" ప్రార్థన.

"ఎలా తెస్తావో నాకనవసరం మాటంటే మాటే !" కఠినంగా.

"గట్టంటే ఎట్టమరి నేను నా బండి గుర్తింపినప్పటినుంచీ మూడేలు కట్ట నీకు, ఆ మాత్రం ఇదిలేకుండా అంత బలవంతం చేస్తే ఎట్ల ?" కొంచెం కోపం, కొంచెం వేడ్కోలు మిళితంగా.

'ఎంతపొగరు ! ఇప్పట్నుంచీ నీకు రిక్షా ఇవ్వను వెళ్లు యాభై రూపాయలు ఎలా రాబట్టుకోవాలో నాకు బాగా తెలుసు !'

* * *

యజమాని దగ్గిరికి రిక్షా లాగేవాళ్ల సంఘం నాయకుడిని తీసుకవచ్చాడు సింహా చలం

"ఏదో తప్పు సేసిండు తమలాంటోళ్లు ఒగ్గేసెయ్యాలి మీరు కాదంటే మాకు కూడెక్కణ్ణుంచి వస్తది" అన్నాడు నాయకుడు.


'అవున్రా అంతా ఎదురుగా అలాగే అంటారు మళ్లీ మా మీదకే యుద్ధానికి వస్తారు వీడికి నీ సిఫారసు కావలసివచ్చిందా' సింహాచలం వంక కోపంగా చూసేడు యజమాని.

కోపం ముంచుకువచ్చింది సింహాచలానికి "ఏందయ్యా మాటి మాటికీ మమ్మల్ని సాకుతున్నట్లు మాట్లాడతవ్ ? మేమే నిన్ను బతికిస్తున్నం, మేమే లేకుండ వుంటె నీకీ మిద్దె, కారు ఏణ్ణించి వచ్చేయి. నాలాంటోళ్లే నిన్ను పోషిస్తున్నారు, నేను మూడేళ్లనుండీ నీకు కట్టిన పైసలతో మూడురిక్షాలు కొనుక్కుందును నాయాల్ది మెత్తమెత్తగా వుంటే అందరూ నెత్తిమీదికె ఎక్కుతారు"

సింహాచలం గట్టిగా మాట్లాడడంతో నాయకుడు కూడా ఉక్రోషంగా అన్నాడు

"మూడేళ్లనుండీ మీ రిక్షా తొక్కు తున్నాడు ఒక్కసారి చెడిపోయినంత మాత్రాన ఒక్కసారే పైసలు తెమ్మంటే ఏణ్ణుంచి తేవాల ఆడు చెప్పినట్లు రోజుకు అర్ధ జమకట్టుకో అసలు నేయానికి ఆడు ఏమీ ఇవ్వక్కర్లేదు, రోజుకయినా ఇస్తున్నం దుకు సంతోషించు సేటూ ఇదేచెప్తున్నా "ఓరోజు అర్ధ ఆలస్యమయినా రిక్షా ఇవ్వనని కానామంతితో అంటున్నావ్ మాకులేందే నీకొట్లా తిర్గిన్నయా, ఈయాల కాకుంటే రేపిస్తం, అంతేకానీ మా నోళ్లల్లో మన్ను కొట్టి మేమూరుకోం '

పిల్లకింత ధైర్యం ఎక్కణ్ణుంచి వచ్చిందా



డెట్ ఉతికే బిళ్ల
సబ్బు కంటె 1½ రెట్లు ఎక్కువ శక్తివంతమైనది ఉప్పు నీళ్లలో కూడ.
డెట్ ఉతికే పౌడరు
ఎంచుకొందుకు వీలుగా ఎన్నో సైజుల ప్యాకులు మీరు చేయవలసినదంతా బట్టలను తడిపి జాడించడమేను మీ చేతులను మృదువుగా కూడ ఉంచుతుంది.
ఎన్-డెట్
మరకలను తొలగించే ఎన్‌జైమ్ ఉతికే పౌడరు గుణకరమైనది కాని హాని చెయ్యదు.
new!
det
detergent washing cake
NEW!
TRIPLE ACTION
white
det
WASHES WHITEST
enzyme
det
ఇదివరకు ఎన్నడూలేనంత తెల్లదనము—డెట్ ఉత్తమ తయారులతో!
Shilpi HPMA 6A/74 Tel

డాక్టరు సలహాలు

డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

ఎ. ఎస్— తిరుపతి.

మా స్నేహితుడు ఒకతనికి 'ఫిట్సు' వచ్చుచున్నవి. వయస్సు 25 సం.లు 4 సం.లుగా వచ్చుచున్నది. ఫిట్సు వచ్చుటకు ముందు శరీరమునందు గగుర్పాటు కోపము, బలహీనము, దేనియందు ఇష్టములేకుండుటా మొదలైన సంకేతములు కనబడును. వారమునకు ఒకసారి తప్పకుండా వచ్చుచున్నది. 3 నిముషములు మాత్రమే వుండును. నోటి నుండి నురగ రాదు. కాళ్ళు చేతులు కట్టెలా అగును. దీనిని 'ఎఫిలిప్సి' అని చెప్పారు. ఈ వ్యాధికి సరియైన వైద్యము తెలియ జేయండి.

వైద్యులు చెప్పనది సరి అయినదే అని నిర్ధారణగా తెలుస్తున్నది.

"ఎపిలెప్సీ" అనే రోగం ఉన్నవారు, దీర్ఘకాలం— వైద్యుల పర్యవేక్షణ, సలహా ప్రకారం, "గార్డినాల్" "డైలాన్‌టిన్" మొదలగు మందులు వాడవలసి ఉంటుంది. ఈ మందులు వాడవలసిన విధానం రోగుల శరీర పరిస్థితి, వయస్సు, ఇతర లక్షణాలు మొదలయిన వాటి మీద ఆధారపడి ఉంటుంది.

సి. హెచ్. ఎం. కాకినాడ.

'టి. బి.' వంశపారంపర్యంగా వస్తుందా ?

'టి. బి' అనే క్షయ రోగం అంటు రోగమే అయినా, వంశపారంపర్యంగా రావటానికి అవకాశం లేదు. ఎందుకంటే— 'టి. బి' అనేది "ట్యూబర్క్యులర్ బాసిల్లై" అనే సూక్ష్మ క్రిమి— ఒక రోగి నుండి— ఇంకొకరికి కఫం, మొదలగు వాటి ద్వారా సంక్రమిస్తుంది. అలా ఇతరుల శరీరంలో చేరిన తర్వాత కూడా, ఆ వ్యక్తి ఆరోగ్య స్థితి బాగుంటే ఈ క్రిమి సంహరింపబడుతుంది. రోగి, అంతకు ముందే క్షీణించి, కృశించి ఉన్నప్పుడు— ఈ క్రిమి పెరిగి, క్రిములను ఉత్పత్తి చేయటం మొదలు పెడుతుంది. అప్పుడు రోగం రావటం సహజం. పై వాటినిబట్టి ఈ రోగం వంశపారంపర్యంగా రాలేదని తెలుస్తుంది. కాని ఒకే వంశంలోని కొందరు ఈ క్రిములను నిరోధించే శక్తి లేకుండా వుంటారని శాస్త్రజ్ఞుల అంచనా.

సి. డి.—తెనాలి.

నా వయస్సు 21 సం. లు. నాకు షార్టు సైట్ (—3.45) ఉన్నది. సంవత్సరము నుండీ కళ్ళజోడు వాడుచున్నాను. "కాంటాక్టు లెన్సు" గురించి పూర్తి వివరములు తెలియచేయకోర్తాను. దీనివలన ఏమైనా ఇబ్బందులున్నాయా?

దృష్టి లోపం ఉన్నవారు ప్రపంచంలో కొన్ని కోట్లమంది ఉన్నారు ఇది ఉన్నందువల్ల కళ్ళజోడు పెట్టుకోవటానికి సిగ్గుపడటం హాస్యాస్పదమే! అంటే నా ఉద్దేశ్యం కాంటాక్టు లెన్సులు వాడకూడదని కాదు. అవి జాగ్రత్తగా ఉపయోగించవలసి ఉంటుంది ఒక్కోసారి కళ్ళు ఎర్రపడటం— నీళ్ళు కారటం వీటివల్ల ఏర్పడవచ్చును.

మామూలు కళ్ళజోళ్ళే అన్నిటికన్నా శ్రేయస్కరం

బి ఆర్. ఆర్— ఒనుకుదిల్లీ.

మా అబ్బాయికి 10వ సంవత్సరములో జ్వరం వచ్చినది కీళ్ళు వాచినవి గవర్నమెంటు హాస్పిటల్‌లో ట్రీట్‌మెంటు చేయించాము 'రొమాంటిక్ హార్ట్ డిసీజు' అన్నారు. ఇప్పుడు 14వ సం ఇంకా తగ్గలేదు ఇది ఎందుకు వస్తుంది ? పాటించవలసిన నియమాలు, ట్రీట్‌మెంటు తెలియ చేయండి

రోగంపేరు "రొమాంటిక్ హార్ట్ డిసీజు" కాదు. "రుమాటిక్ హార్ట్ డిసీజు"అనేది సరి అయినపేరు.

కీళ్లవాతం వచ్చినతర్వాత, దాని కారణంగా హృద్రోగాలు సంభవించిన తర్వాత, తిరిగి మామూలు పరిస్థితి మందుల ద్వారా రావటం అసంభవం మందులు వాడటంవల్ల, ఈ రోగం ఇంకా విస్తరించకుండా మాత్రమే కాపాడవచ్చును మన దేశంలో కొన్నిచోట్ల శస్త్ర-చికిత్స ద్వారా హృదయ కవాటములలో ఏర్పడిన మార్పులను సరిదిద్దటం జరుగుతున్నది.

ఈ రోగం ఎందుకు వచ్చేదీ ఇదివరకే చాలాసార్లు తెలియ జేశాను. కీళ్లనెప్పులు వచ్చిన వెనువెంటనే, మంచి వైద్య సహాయం అందజేస్తే చివరికి, శస్త్ర చికిత్స దాకా రావలసిన అవసరముండదు

రేపటి ఆశ

అని ఆశ్చర్యపోయాడు రిక్షా యజమాని. విస్తుపోయి అయినా బింకంగానే అన్నాడు.

"సరే వెళ్లండి మొదటిసారి కనుక వదిలేస్తున్నాను ఇకముందు ఇలాజరిగితే ఊరుకొనేదిలేదు "

"నువ్వు శానాసాయం చేసినావు" దారిలో అన్నాడు సింహాచెలం కృతజ్ఞత నిండిన స్వరంతో

"నాదేముందిరా కాలంమారింది, ఆళ్ళు అన్నట్లు పడివుండే రోజులు పోయినయ్, మన కష్టాలు గట్టెక్కేరోజు ఎంతోదూరం లేదు చదువుకొన్నోళ్లు శానమంది మనవైపే ఉన్నారు మనకి నాయం జరుగుద్ది" అన్నాడు నాయకుడు


సింహాచెలం కళ్లల్లో భవిష్యత్తు రంగుల్లో కనిపించింది.

తన పిల్లలకి ఉద్యోగాలు దొరుకుతాయి, తాను కష్టపడి పెండ్రినీ, పిల్లలనీ పోషించగలడు, అందరూ సుఖంగా బ్రతుకుతారు.

ఆ రోజు వస్తుందన్న నమ్మకం దృఢంగా కలిగింది సింహాచెలంలో.



దోమలు జీవితాన్ని
దుర్భరం చేస్తాయి
మీకు కావాలి
ఓడోమాస్.
odomos
MOSQUITO REPELLENT
ओडोमॉस
मच्छर का दुश्मन
BALSARA
లక్షలాది ప్రజలు నమ్మకంతో వాడేది ● పసిపాపలకు కూడా నిరపాయకరమైనది
బల్సారా
—సౌఖ్యమైన జీవనానికి
అధునాతన సాధనాలు
BALSARA
CHAITRA BLS 45 TEL



ఎవరు గొప్ప? శివుడా? కేశవుడా???

ఒకప్పుడు ఒక మహారాజులుంగారి ఆస్థానంలో విద్వత్సభ జరిగింది. ఆ సమయంలో శివ, కేశవులలో ఎవరు గొప్పవారు ? అనే చర్చ ప్రారంభమయింది. శైవులు శివుడే గొప్పవాడనీ, వైష్ణవులు విష్ణువే గొప్పవాడనీ వాదించసాగినారు. చివరకు ఆ వాదోపవాదాలు తీవ్రరూపం దాల్చి, ఒకరిజుట్టు మరొకరు పట్టుకునేవరకూ కలహం ముదిరింది.

ఆ సభలో ఇతర విద్వాంసులకంటె సర్వ సమర్థుడూ, తత్త్వవేత్త అయిన మహా పండితుడున్నాడు. కాని, ఆయన ఈ వాద వివాదాలలో జోక్యం కలుగజేసికోక ఆ వాద వివాదాలను వింటూ ఊరకే కూర్చున్నాడు.

అప్పుడు ఒకాయన అతన్ని చూసి "అయ్యా! మీరు గొప్ప విద్వాంసులుగదా! ఈ చర్చలో మీ రెండుకు పాల్గొనకుండా ఉపేక్షిస్తున్నారు ?" అని అడిగారు. దానికి ఆ పండితుడు ఇలా అన్నాడు. "నే నింతవరకూ శివుణ్ణి చూడలేదు. కేశవుణ్ణి అంతకంటె చూడలేదు. వారిని నేను చూచి వున్నట్లయితే – ఎవరు గొప్పవారో, ఎవరు తక్కువవారో గ్రహించి వుండేవాడను. మరి, వారిని చూడకుండా ఏమి చెప్పగలను ? ఈ వాద వివాదాలు చేస్తున్నవారు చూచి వున్నారేమో ?" అని పలికి ఊరుకున్నాడు. ఆ మాట వింటూవున్న విద్వాంసు లందరూ తమ పొరపాటును గ్రహించి – ఆ పైని వాదించడం మానుకున్నారు.

నిష్కల్మషమైన మనస్సుతో శివుణ్ణి ధ్యానించి, ఆయనను ప్రత్యక్షం చేసుకున్నవారికి, ఆ శివుడు కేశవుని రూపాంతరమే— అవతారమే అని తెలుస్తుంది. ఆ రీతిగానే మంచి మనస్సుతో విష్ణుదేవుణ్ణి ధ్యానించి, ప్రత్యక్షం చేసుకున్నవారికి అతడు శివుని అవతారమూర్తియే అని బోధపడుతుంది. వాస్తవానికి–శివ, కేశవులకు బేధమనేది లేదు.

'శివాయ విష్ణురూపాయ
శివరూపాయ విష్ణవే'

అని ఎన్నడో నిర్ణయించబడిన విషయాన్ని మరిచిపోయి, లేనిపోని వివాదాలకు దిగడం భావ్యం కాదు. శివ కేశవుల భేదం మానవ కల్పితమే కాని యథార్థం కాదు.

2-5-1975 శుక్రవారం మొదలు
8-5-1975 గురువారం వరకు

వారఫలం

మేషం :— ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి. వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. రావలసిన డబ్బు అందుతుంది. వారం ఆఖరులో మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. వృత్తిలో శ్రమ కలుగుతుంది. స్త్రీలకు—ఆరోగ్యం బాగుండదు. బంధువులకు సహాయం చేస్తారు.

వృషభం :— వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు స్త్రీలకు— విలాస వస్తువులు కొంటారు. దైవ కార్యాలు నెరవేరతాయి.

మిథునం :— ఉద్యోగంలో శ్రమ కలుగుతుంది. మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. వారం మధ్యలో మీ కార్యక్రమాలు బాగుంటాయి. రావలసిన డబ్బు అందగలదు. వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు. పోటీవారిలో గౌరవం లభిస్తుంది.

కర్కాటకం:— మీ ఆలోచనలు ఫలిస్తాయి. నూతన వ్యవహారాలు బాగుంటాయి. వాణిజ్యంలో ఆందోళన కలుగుతుంది. వృత్తిలో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు. వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. అనవసరమైన వ్యయం జరుగుతుంది.

సింహం —: అనవసరమైన సందేహాలు కలుగుతాయి. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. వారం ఆఖరులో చేజిక్కిన అవకాశాలు కూడా జారిపోవచ్చును. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. పుణ్యకార్యాలు చేస్తారు.

కన్య :— వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఇతరుల నిమిత్తం శ్రమకు గురి కాగలరు. వృత్తిలో పోటీవారి పోటీ పెరుగుతుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

తుల :— మీ కార్యక్రమాలు హడావుడిగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. వారం మధ్యలో సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. వృత్తిలో ఆదాయం బాగుంటుంది. మిత్రుల సహాయం లభిస్తుంది. దైవ కార్యాలు నెరవేరతాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. ప్రయాణాలోచనలు చేస్తారు.

వృశ్చికం :— వృత్తిలో అనుకూల వార్తలను వింటారు. ప్రయాణాలు ఫలిస్తాయి. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. స్త్రీలకు — దైవకార్యాలు నెరవేరతాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

ధనుస్సు :— రావలసిన డబ్బు అందుతుంది. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు. వారం ఆఖరులో అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగాఉంటుంది. స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది. అనుకూలమైన వార్తలను వింటారు.

మకరం :— మీ కార్యక్రమాలు బాగుంటాయి. వృత్తిలో నూతన అవకాశాలు లభిస్తాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. రావలసిన డబ్బు అందుతుంది. మీ ఆలోచనలు ఫలిస్తాయి. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. అలంకార వస్తువులు కొంటారు.

కుంభం :— వ్యతిరేకమైన వార్తలను వింటారు వ్యాపారంలో శ్రమ కలుగుతుంది. వారం మధ్యలో మీ కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. ఇతరులతో కలసి చేసే వ్యాపారాలు లాభిస్తాయి. స్త్రీలకు— అధిక వ్యయం జరుగుతుంది, బంధు మిత్రులను కల్సుకొంటారు.

మీనం :— వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. వారం మధ్యలో ప్రయాసకు గురి కాగలరు. మీ తాలూకు వస్తువులు పోవచ్చును. వారం ఆఖరులో అనుకూలమైన మార్పులు వస్తాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు. —మహేష్


లాక్మే
ఎక్సోటికా
టాల్క్
ప్రశస్తమైన ఆ పరిమళం ఘుమ ఘుమ
ఘుమ చిరకాలమూ ఘుమ ఘుమా ఘుమ ఘుమా ఘుమ
ఘుమా ఘుమ ఘుమా ఘుమ ఘుమా ఘుమ
లాక్మే
dCP/LE/41 Tel

సీరియల్

శమంత-హేమంత

పి.వి.ఆర్.శివకుమార్

(గత సంచి తరువాయి)

ఆవరణ చిన్నదే అయినా, క్రమబద్ధంగా పెరుగుతున్న పూలమొక్కలూ, కూరగాయల మళ్ళతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దబడి వుంది! దొడ్డికి ఒక మూలగా, పెద్దగా ఎదిగివున్న జామిచెట్టు నీడలో వున్నాయి అరుగులూ, ఆయన మంచమూ!

"ఈ బురదా ... రొచ్చు...లో" నొచ్చుకుంటూ అన్నాడాయన, జామిచెట్టు ఆవలివైపు మొదట్లో గిన్నెలు తోమటానికి వాడుతున్న కారణంగా కనబడుతున్న మురికి మన్నూ, బురదా చూస్తూ

"పంకజాన్ని ప్రేమించేటప్పుడు, పంకాన్నీ భరించక తప్పదుకదండీ!

"ఇక్కడింత ప్రశాంత వాతావరణం, యింత ఆహ్లాదంగా వుంటుందని ఇంతకుముందు తెలియదు నాకు. చాలా బాగుంది పెంపకం" చిరునవ్వుతో అన్నాడు ఆదిత్య.

"అంతా అమ్మాయి ఓపికే! యింకెవరికీ పట్టవు యివన్నీ యీ యింట్లో!" నిట్టూర్పుతూ అన్నాడాయన

కడుతున్న పూలమాలతో లోపలికి నడిచింది శమంత.

బలరామయ్యగారికి బ్లడ్‌ప్రెషర్ చూస్తూనే ఉలిక్కిపడ్డాడు ఆదిత్య.

"ఇవేళ మళ్లీ మీరు బాగా ఆవేశపడ్డట్టున్నారు." అన్నాడు చిరుకోపంతో

"ఆవేశం తప్ప మరేం మిగిలింది నాయనా, నా బ్రతుక్కి? అశక్తుడికున్న ఏకైక ఆయుధం అదేగా!" అన్నాడాయన బాధగా

"ప్చ్ మీరింకా యిలాగే గొడవలు పట్టించుకు, ఆవేశాలూ, ఆగ్రహాలతో మనసు పాడు చేసుకుంటుంటే, మీ ఆరోగ్యం కుదుటపడేదెలా?"

"మిగతా గొడవలేవీ నేను పట్టించుకోవట్లేదయ్యా! నాకున్నదల్లా ఒక్కటే దిగులు—శమంత గురించే! ఆమె కూడా నా మాట కాదంటుంటే నాకేది దారి, చెప్పు?"

"ఏమయిందసలు?" యధాలాపంగా అడిగాడు ఆదిత్య

"తల్లిలేని బిడ్డకి తల్లి ప్రేమ సమకూర్చాలని సావిత్రిని చేసుకున్నాను సరే, అది మరింత బాధకి కారణమైంది! యివేళ్టిదాకా యివాళ్టిదాకా శమంత ఎలాటి నరకం అనుభవిస్తోందో చూసేవాళ్లందరికీ తెలిసిందే! ఇక్కడెలాగూ దానికి సుఖాన్ని సమకూర్చలేకపోయాను. నేను బ్రతికుండగానే దాన్ని మరో చేతిలో పెడితే, అది అక్కడైనా సుఖపడటం చూసి సంతోషంతో కన్నుమూయాలని నా తపన!

ఎంత వాదించినా పెళ్లికి సుముఖత చూపదు అది! కేవలం, నన్నూ, నా పిల్లల్నీ ఆదుకోవాలన్నదే దాని నిరంతర తాపత్రయం. ఏ వయసు ముచ్చట్లని ఆ వయసులో తీర్చుకోక, యిలా కాని వాళ్లందరి కోసమూ తనని తాను బలిపెట్టుకుంటానంటుంది.

మా శమంత స్వంత మేనమామ ఒకతను పెళ్లికి సిద్ధంగా వున్నాడు. ఇంజనీరింగ్ ప్యాసై, మంచి ఉద్యోగం చేస్తున్నాడు.

చిన్నప్పట్నుంచీ ఇద్దరూ ఒకరికొకరు తెలుసు. మూడు, నాలుగేళ్ల క్రితందాకా వాళ్లు యీ వూళ్లోనే వుండేవాళ్లు ఇద్దరూ కలిసి ఆడుకునే వాళ్లు, చదువుకునేవాళ్లు. ఒకరంటే ఒకరు అమితంగా యిష్టపడేవాళ్లు

అతడికి శమంత నివ్వాలని ఎంతో అనుకునే వాణ్ణి. మా మామగారికీ యిష్టమే, పాత సంబంధాన్ని యీ విధంగానైనా పునరుద్ధరించాలని!

ఈమధ్యే అతడు ఉద్యోగంలో చేరాడు. అప్పుడు ప్రస్తావించాను పెళ్లి విషయం

సుతరామూ అంగీకరించనంది శమంత! ఎందుకలా అంటోందో అర్థంకాదు!

కట్న కానుకలు మాట్లాడుకోవటం కూడా అయిపోయింది తాంబూలాలు పుచ్చుకోవటమే తరువాయి

అతడూ వూరుకాని వూర్లో ఒంటరిగా అవస్థలు పడుతున్నాడు పెళ్లి చేసేస్తే, దాన్ని తీసుకు వెళ్లిపోరానంటున్నాడు

అమ్మాయంటే ఆనంద్‌కి తగని ప్రేమ!

'ఎందుకు మామయ్యా, శమంతకి ఆ ఉద్యోగమూ, ఆ పాట్లనూ అనవసరంగా?' అంటాడు యిక్కడికి వచ్చినప్పుడల్లా. వాడికి నేనూ మామయ్యనవుతాన్లే!

శమంత వినిపించుకోలేదు.

"ఉద్యోగం అనవసరమైన పనీ, పాట్లూ అయితే, నువ్వు మాత్రం ఎందుకు చేస్తున్నావ్?" అందోసారి.

"నేను మగవాణ్ణి గనుక చేస్తున్నా"నని వాడంటే,

"అవసరానికి ఆడ, మగ- తేడాలుండవులే!" అంది.

"నన్నూ, నా కుటుంబాన్నీ ఆదుకోవాలనే దాని శ్రమంతా! అందుకోసం తన జీవితాన్నే ధారపోసుకుంటుందో, ఏమో!.."

జరిగిన కథ 2: ధనలక్ష్మి కొడుకు ఆదిత్య డాక్టరు. శమంత తండ్రి బలరామయ్యగారికి గుండె జబ్బు. ఆదిత్య వైద్యం ప్రారంభిస్తాడు. శమంత సంపాదనపై ఆధారపడాల్సి వచ్చినందుకు బాధపడుతూంటారు బలరామయ్యగారు.

"అదేం మాటలెండి! వాళ్లు ముగ్గురూ కాస్త పైకి వచ్చేస్తే..."

అప్పటికి కల్పించుకు అన్నాడు ఆదిత్య.

"ఆఁ! అవన్నీ యిప్పట్లో జరిగేవా? శంకరం వున్నాడంటే, వట్టి మొండివెధవ! ఆ పి.యు.సి. నే మూడోసారి వెలగబెడుతున్నాడు! వాడింక పైకొచ్చేదెన్నాళ్లకి?

యివాళ మళ్లీ మా మామగారు ఉత్తరం రాశారు — సీరియస్‌గానే రాశారు — పెళ్లిగురించి ఆలోచించేదేమైనా వుందా, మరో సంబంధం చూసుకోమంటారా? అని.

దీన్ని కదిపితే, యిదీ ధోరణి!

తన కిప్పట్లో పెళ్లి చేసుకునే అభిప్రాయమే లేదనీ, వాళ్లకి వేరే సంబంధం చూసుకోమని వ్రాసేయమనీ అంటుంది!

ఎంత చెప్పినా వినటంలేదు...

బాబూ! నువ్వో సహాయం చేయగలవా?"

"నేనా?" ఉలిక్కిపడ్డాడు ఆదిత్య

"అవును, నువ్వే! నువ్వంటే కాస్త గౌరవం అమ్మాయికి. ఒక్కసారి నువ్వు, నచ్చజెప్పే ప్రయత్నం చెయ్యరాదూ? నీ మాటకన్నా ఏమన్నా విలువిస్తుందేమో!"

"ఛ .. ఛ .. నేను చెప్పటం ఎలాగండీ? అయినా మీరు చెప్తేనే విననిది, పైగా స్వవిషయం."

"కొన్ని స్వవిషయాలైనా పైవాళ్లు చెప్తేనే సున్నితత్వం నిలుస్తుంది. అయినా శ్రేయస్సు కోరేవాళ్ళు స్వంతవాళ్లే అవుతారు తప్ప, పరాయివాళ్లెలా అవుతారు?

డాక్టర్‌గా చెప్పు — నువ్వు వెంటనే పెళ్లి చేసుకోకపోతే, ఆయన ఆరోగ్యం మరింత క్షీణించిపోతుందని చెప్పు ఆ మాటా నిజమేగా.."

". .ఏమిటో మీ నమ్మకం తప్ప..."

"పోనీ! నా నమ్మకం నాది ప్రయత్నించటానికి నీకేమిటి అభ్యంతరం?" నిలదీశాడు బలరామయ్య.

"భలేవారే! నా కభ్యంతరమా? తప్పక యత్నిస్తాను." పేలవంగా నవ్వాడు ఆదిత్య.

చీకటి పడటంతో, శలవు తీసుకు బయల్దేరాడు.

నడవాలో కూర్చునుంది శమంత అతడిని చూస్తూనే లేచి నిలుచుంది

"ఎలావుంది యీ పూట? మందేమైనా మారుస్తారా?"

"మందు మార్పు మాటెలా వున్నా, ఆయన మనసుకి మార్పు ముఖ్యం ముందు. ఆయన అంతలా ఆవేశ పడకుండా చూడలేరా దయచేసి?" సీరియస్‌గా అడిగాడు ఆదిత్య.

తల దించుకుంది శమంత,

"ఏం చెయ్యనండీ? వీలైనంతవరకూ ఆయన్ని శాంతంగా వుంచే ప్రయత్నంలోనే వున్నాను.

కానీ, కొన్ని కొన్ని సందర్భాల్లో నా చెయ్యి మించిపోతోంది పరిస్థితి."

"ఏమైనా, అంత సీరియస్‌నెస్ పనికిరాదు ఆ గుండెకి. కొన్ని మందులు నిన్ననే వచ్చాయి. ఆయన ప్రక్కనే అరుగుమీద వుంచి, వచ్చాను. ఇదివరకు

వాడుతున్నవే! అదే పద్ధతిలో కంటిన్యూ చేయండి.''

అని చెప్పి బయటకు నడిచాడు ఆదిత్య.

అతడు వెళ్లినవైపే చూస్తూ నిట్టూర్చింది శమంత.

* * *

నాలుగైదు రోజులు గడిచిపోయాయి. ఈ నాలుగైదురోజులు గానూ ఆలోచిస్తూనే వున్నాడు ఆదిత్య — శమంత గురించి.

'బలరామయ్యగారు తనమీదొక బాధ్యత మోపారు, కొండంత ఆశతో! తనా బాధ్యతను నెరవేర్చుకొని, ఆయన నమ్మకని నిలపగలడా ?

ఏమిటసలు శమంత ఆంతర్యం ? నిజంగా ఆమె ఆనంద్‌ని యిష్టపడటంలేదా ? కాని బలరామయ్యగారు చెప్పిన ప్రకారం—అందుకాస్కారం లేదే !

ఏ సందర్భం చూసుకు ప్రస్తావించాలి ఆమెతో ఆ విషయం ? వంటరిగా అవకాశం ఎక్కడ దొరుకుతుంది ?

అయినా, ఏమని సలహా యివ్వగలడు తను ?'

ఆలోచనలు ఆలోచనలుగా వుండగానే, ఆరోజుదయం మంచి అవకాశం లభించిందతడికి.

ఉదయం పదిగంటలకి భోజనం ముగించుకుని, స్కూటర్‌మీద హాస్పిటల్‌కి బయల్దేరాడు ఆదిత్య. మధ్యదారిలో పెట్రోలు అవసరమనిపించి, బంక్‌లోకి పోనిచ్చాడు. స్కూటర్ నిలబెట్టి, సిగరెట్ అంటించుకుంటూ అప్రయత్నంగా దగ్గర్లో వున్న బస్టాండ్‌వైపు చూశాడు. ఉలిక్కిపడ్డాడు.

స్టాప్‌లో నిలబడుంది శమంత — క్షణ క్షణానికీ రిస్ట్‌వాచీ చూసుకుంటూ. పది గంటలకల్లా ఆఫీసు చేరుకోవలసివున్నా, బస్సుల రద్దీవల్ల ఆరోజు ఆలస్యమైపోవటంతో యింకా బస్‌స్టాప్ లోనే వుందామె.

'ఆఫీసుకు వేళ మించిపోవటాన, ఆందోళన పడుతోందామె' అన్న విషయం గ్రహించాడు ఆదిత్య.

'వెళ్లి, లిఫ్ట్ ఆఫర్ చేస్తేనో' అనుకున్నాడు. కానీ, వెంటనే మనసు మార్చుకున్నాడు, ఆమె అతిచనువు తీసుకొంటున్నట్లుగా భావిస్తే, అపార్థాలకు తావిచ్చినట్లవుతుంది — అన్న భావంతో.

''సార్ !'' అన్నాడు బంకు కుర్రాడు.

గబుక్కున వెనక్కుతిరిగి, అతడికి డబ్బులిచ్చేసి, స్కూటర్ స్టార్ట్ చేశాడు.

ఏం చెయ్యాలో తోచలేదు. అలాగే స్లోగా బస్టాండ్‌వైపే డ్రైవ్ చేశాడు వెహికిల్.

అతడిని చూస్తూనే, గబుక్కున చెయ్యి వూపింది శమంత. అనూహ్యమైన ఆ చర్యతో ఆదిత్యకు ఆశ్చర్యంతో మతి పోయింది. స్పీడ్‌గా ఆమె వద్దకు నడిపాడు స్కూటర్.

''ఆఫీసుకు వేళ మించిపోయింది. బస్‌లు గూడా రావట్లేదు! యివేళ చాలా అర్జంట్ వర్క్ కూడా వుంది. దయచేసి లిఫ్ట్ యివ్వగలరా ?'' గబగబ అంది శమంత.

''భలేవారే! యిన్ని చెప్పాలా! విత్ ప్లెషర్. ఎక్కండి.'' అన్నాడు.

ఎక్కి కూర్చుంది ఆమె. రూట్ తెలుసుకు, స్టార్ట్ చేశాడు ఆదిత్య.

స్కూటర్ దూసుకుపోతోంది. ఇద్దరూ మౌనంగానే వున్నారు. 'ఇదే సమయం. విషయం మెల్లగా కదిపితే ? కనీసం పది నిముషాలన్నా పడుతుంది ఆఫీసు చేరటానికి...' అనుకున్నాడు, ఆదిత్య.

పదిలంగా మాటల్ని పేర్చుకుని వదిలాడు.

''చూడండి! ఎందుకింకా మీకింత శ్రమ ?''

''శ్రమా ? శ్రమేముంది ?'' ఆశ్చర్యంగా అంది శమంత.

''అదే... యీ ఉద్యోగమూ, ... పాట్లూ... అవీ! హాయిగా... మారేజ్ చేసుకోకూడదూ ?'' కూడదీసుకు అన్నాడు ఆదిత్య.

''అంటే...? మీ అభిప్రాయం నా కర్థం కావటంలేదు.''

అనూహ్యమైన ఆ ప్రసంగంతో మొహం ఎర్రబారిన శమంత, ఆశ్చర్యంతో పాటూ, కోపంగూడా పెనవేసుకున్నా, అణుచుకుంటూ, అంది.

దీక్షగా రోడ్డుకేసి చూస్తూ, స్కూటర్ నడుపుతున్న ఆదిత్యకు అర్థం కాలేదు ఆమె ముఖ కవళికలు.

''మరేంలేదు. ఆనంద్‌గారంటే...మీ కెందుకు యిష్టంలేదో...''

''చూడండి ఆదిత్యగారూ! మీరు మొన్న నాకూ, మా నాన్నకీ జరిగిన సంభాషణ విన్నారనుకుంట ను.

చాటునుండి యితరుల సంభాషణ వినటం ఒక తప్పు. మనకు అనవసరమైన, ఆ విషయాల్లో జోక్యం కలగజేసుకోవటం మరో తప్పు...''

సీరియస్‌గా అంటున్న శమంత మాటలతో మతి పోయింది ఆదిత్యకు.

''నో... నో... అదికాదు. పరాయివాళ్లనీ, చాటుగా విన్నాననీ...''

''మీరింకా మాట్లాడి, నా అభిమానాన్ని



మరింత గాయపర్చకండి, దయచేసి. ఎరిగున్నవారు, అవసరంలో వున్నానని లిఫ్ట్ అడగటమే నా తప్పనుకొంటాను. లేకుంటే మీకింత చనువు దొరికి వుండేది కాదు."

తీవ్రంగా అందామె. చెప్పుతో కొట్టినట్లైంది అతడికి. కందగడ్డగా మారిన ముఖంతో, మళ్లీ నోరు మెదపకుండా వూరుకున్నాడు.

ఆఫీసుముందు స్కూటర్ ఆగి, ఆగటంతోనే చటుక్కున దిగి, థేంక్సయినా చెప్పకుండా లోపలకు నడిచింది శమంత.

8

అయిదారోజులు గడిచాయి. ప్రతిరోజూ ఆదిత్య వచ్చి, బలరామయ్యగార్ని చూసి, అవసరమైన సలహాలిచ్చి వెళ్తున్నాడు. కానీ, అతడు తెచ్చిపెట్టుకున్న గాంభీర్యాన్ని చూసేసరికి, దాన్ని చెదరగొట్టి, స్వంత విషయాలు మాట్లాడే ధైర్యం లేకపోయింది, బలరామయ్యగారికి. పైగా యీ నాలుగైదు రోజులుగానూ, అతడు వున్నంతసేపూ వీలయినంతవరకూ అటువైపు రాకుండానూ, వచ్చినా అతి ముక్తసరిగా ఒకమాటో, అరమాటో మాట్లాడి — అదీ ట్రీట్‌మెంట్ గురించే — వెళ్లిపోవటమూ చేస్తోంది శమంత.

ఆ మార్పుకి నిర్వచనం ఎలా చెప్పుకోవాలో తెలియటంలేదాయనకి. ఉండబట్టలేక, ఆ సాయంత్రం కదిలించాడు కూతుర్ని.

దొడ్లో అరుగుమీద కూర్చుని, మల్లెలు మాల కడుతోంది శమంత. అక్కడే మంచంమీద పడుకొనివున్నాడు బలరామయ్య ఏదో పుస్తకం చదువుతూ. ఆదిత్య ఉదయమే వచ్చి వెళ్లిపోయాడు కనుక ఆ పూట రాడు. అందుకే తీరిగ్గా తండ్రి దగ్గర కూర్చుంది శమంత.

కొంచెంసేపటికి నిశ్శబ్దాన్ని చెదరగొడుతూ అన్నాడు, బలరామయ్య —

"అమ్మా! నీతో ఏమన్నా మాట్లాడాడా అతను ?"

నుదురు చిట్లించి, తండ్రికేసి చూసింది శమంత.

"ఎవరు ?"

"అతనేనమ్మా...డాక్టరుబాబు."

"డాక్టర్‌గారా! ఏ విషయం గురించి నువ్వనేది ?"

తండ్రి మాటలు బొత్తిగా అర్థంకాలేదామెకు. అంతకన్న ఎలా అడగాలో తోచలేదు బలరామయ్యకు. చివరికి ఎలాగో, మాటలు కూడదీసుకు అన్నాడు —

"మొన్న అతనితో అన్నానులే — మన ఆనంద్ గురించి. అదే నీతో ఏమన్నా అన్నాడేమోనని..."

ఉలిక్కిపడింది శమంత. ఒక్కసారిగా ఆమె వొంట్లోని రక్తమంతా పొంగి, ముఖంలోకి చేరింది. చురుక్కున తండ్రికేసి చూసింది —

"అంటే ? ... అంటే ? ... డాక్టర్‌గారితో ఆనంద్ గురించి నువ్వే చెప్పావా ?"

ఆ మాటల్లోని విసురుకి ఎదురు నిలవలేక, తల తిప్పుకున్నాడు బలరామయ్య.

"ఏమని చెప్పారు ? బాబూ, మా అమ్మాయి అతడితో పెళ్లికి ఒప్పుకోవటంలేదూ — పెళ్లి

పెద్దరికం వహించి ఎలాగయినా దాన్ని వొప్పించూ— నేనా పని చేయలేకపోతున్న అశక్తుణ్ణి— నువ్వయినా శ్రేయోభిలాషివై ప్రయత్నించూ—అంటూ దేబిరించారా ?..."

"... ... ..."

"ఛీ! ఏం పని చేశారు నాన్నా! నేనంత బొత్తిగా వ్యక్తిత్వం లేనిదాన్ననీ, మీరు చెప్పినా వినని మాటని, ఎవరో పరాయి మనిషి చెప్పినంత మాత్రాన అంగీకరిస్తాననీ ఎలా ఊహించుకోగలిగారు ?

నేనింకా, ఆయన మొన్న ఆనంద్ విషయం కదిలించబోతే, చాటుగా మన మాటలు విని కల్పించుకోబోయాడేమోనని తగిన బుద్ధి చెప్పాను!"

ఆ మాటతో మతి పోయింది బలరామయ్యకు.

'ఈ కాలం'

కాలం ! మంచికాలం !
ఇది రోజురోజుకు
ముందంజ వేస్తున్న
బహుమంచికాలం !
ఎంతో సంతోషం !

కానీ, మన బుద్ధులు
క్రమబద్ధంగా సాగడంలేదు! విచారకరం!
అందుకే యీ కాలం, కలికాలం !
ఆకలి కాలం !
కులమతాల కల్లోలం !
అన్యాయాలకు ఆలవాలం !
అంతాచూస్తే, అల్లకల్లోలం !

ఈ అల్లకల్లోలాలనుండి,
హాలాహలం పుట్టకుండా నిరోధించాలి !
ఆనంద లహరి పెల్లుబికి రావాలి !
శాంతి సంతోషమయం కావాలి
రాబోవుకాలం! బహుమంచికాలం కావాలి !

—బొర్రా పాండురంగశాస్త్రి.

"ఏమిటీ ? అతను నీతో చెప్పబోయాడా ? ఏం జరిగిందసలు ?"

జరిగిందంతా వింటూనే ఉగ్రుడైపోయాడు బలరామయ్య.

"ఛీ! పాపిష్టిదానా! ఆత్మాభిమానం, అహంకారం నీ ఒక్కదాని సొత్తే ననుకున్నావా? ఏదో, మన మేలుకోరి, నా కోరికమీద సలహా యివ్వబోయిన అతణ్ణి, నీ మాటలతో గాయపరిచావా! నోటికొచ్చినట్లు తేలిక చేసి మాట్లాడావా !

నీ మూలాన అతడి ముందు నేనుగూడా వెధవని కావాల్సి వచ్చింది! పిల్చి అవమానించినట్లయిందే — యిప్పుడేమని సమర్థించను ?"

తండ్రి మాటలు వింటుంటే, కళ్లలో నీళ్లు తిరిగాయి శమంతకి. తండ్రి తనను తిడుతున్నందుకు కాదు — తను ఆదిత్యను తొందరపడి అవమా

కడుతున్న మాల నేలాగే వదిలేసి చటుక్కున లేచి, గదిలోకి వెళ్లిపోయింది, కర్తవ్యం ఆలోచిస్తూ.

* * *

'ఛ... ఛ... ఎంత తొందరపడింది తను! తండ్రి మాట తీసివేయలేక, అతనెంతో మొగమాటంగా మొదలుపెట్టబోతే, చెప్పుతో కొట్టినట్లు మొదట్లోనే తుంచివేసింది తను !

ఇప్పుడెలా ? ఎలాగోలా అతనికి క్షమాపణ చెప్పుకోవాలి !'

గదిలో కూడా స్థిమితంగా కూర్చోలేకపోతోంది శమంత. ఏమీ తోచటంలేదు.

ఇంతలో వచ్చాడు రెండో తమ్ముడు,

"అక్కా... అక్కా..." అంటూ.

వాడికి యింతప్పట్నుంచీ సినిమాల పిచ్చి. నగరంలో ఏమేం సినిమాలు ఆడుతోందీ, ఎందులో ఎవరెవరు నటించిందీ, ఎవరెవరి నటన ఎలా వుంటుందీ, యిటువంటి వివరాలే కాక, ఏ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ఏ ఏ నిర్మాతల చిత్రాలు విడుదల చేసేదీ, ఏ థియేటర్లో ఏ ఏ డిస్ట్రిబ్యూషన్ సినిమాలు విడుదలయ్యేదీ లాటి వివరాలు కూడా వాడిని కదిపితే కరక్ట్‌గా వప్పజెప్పేస్తాడు !

చదువుకు, పైకి రావల్సిన వయస్సులో ఇటువంటి 'పర్వర్టెడ్ నాలెడ్జ్' వల్ల దెబ్బతింటాడని, రెండు మూడుసార్లు మందలించబోయింది శమంత.

కానీ సావిత్రి కదంతా పర్వర్టెడ్ నాలెడ్జ్‌గా కాక, పర్ఫెక్షన్ ఆఫ్ మైండ్‌కి నిదర్శనంగానూ, అబ్ నార్మల్ యింటెలిజన్స్‌గానూ ... వయసుకు మించిన చురుకుదనంగానూ తోచింది! వాణ్ణి మూవీ — ఎన్‌సైక్లోపీడియాలాగా వాడుకుంటుంటారు మధ్యాహ్నం వేళల్లో ఆ చుట్టుపక్కల అమ్మలక్కలంతా — సావిత్రి మురిసిపోతుండగా!

అందుకే యిహ తను కల్పించుకుని, 'చుప్పనాతి'గా మారటం యిష్టంలేక, వూరుకుండిపోయింది శమంత.

వాడు గునుస్తూ వచ్చాడంటే అర్థం ఏదో సినిమా విడుదలైందన్నమాటే !

తనకీ విసుగ్గానే వుంది. పోనీ సినిమాకయినా వెళ్తే, కాస్త కాలక్షేపమన్నా అవుతుందనుకొంటూ తయారైంది శమంత.

కొత్తగా వచ్చినట్లుంది సినిమా. హాలు చాలా రష్‌గా వుంది. వెనక వరసలో ఆఖరుగా వచ్చాయి సీట్లు. నెమ్మదిగా వెళ్లి, సర్దుకుకూర్చుంది తమ్ముడితోసహా.

దీపాలార్పేశారు. ఆట మొదలౌతుండగా ఆమె పక్కసీటు నిండింది. ఎవరో పురుషుడు. నెమ్మదిగా కుర్చీమీంచి చెయ్యి తీసేసి, తమ్ముడి వైపుగా జరుగుతూ వోరగా చూసింది శమంత—

అతడు ఆదిత్య !

ఉలిక్కిపడిందొక్కసారిగా.

కానీ, అతడేవీ పట్టించుకున్నట్లులేదు. దీక్షగా తెరమీదే దృష్టి లగ్నం చేశాడు — అప్పటికే న్యూస్‌రీల్ ప్రారంభం కావటాన.

నెమ్మదిగా తనూ సినిమా చూడటం ప్రారంభించింది. కానీ, మనసు లగ్నంకాలేదు.

'మంచి అవకాశం లభించింది.

అగ్రనటికి ఎన్ని చిత్రాలు!

వివరాలు తెలియని కొందరు వాణిశ్రీకి పిక్చర్లు ఎక్కడున్నాయి అని సందేహిస్తున్నారు. అట్టివాళ్ల సంశయాన్ని తీర్చవలసిన బాధ్యత వున్నది గాబట్టి, ఆమె నటిస్తున్న చిత్రాల పట్టీని పొందు పరుస్తున్నాను.

ఒకటి + ఎనిమిది ఈస్ట్‌మన్ కలర్ చిత్రాలలో నటిస్తున్నది. అవి ఏవన. ఏ. వి. ఎమ్. వారి రెండు చిత్రాలు, పి. ఎస్. ఆర్. పిక్చర్స్‌వారి మాయామచ్ఛీంద్ర, భాస్కర చిత్రవారి చిత్రం, వైజయంతీ మూవీస్, మారుతీ ప్రొడక్షన్స్, రంజిత్ మూవీస్, డి. వి. ఎస్. ప్రొడక్షన్స్, వెంకటరమణా పిక్చర్స్. ఇవిగాక తమిళంలో శివాజీతో మూడు, ఎం. జి. ఆర్. తో ఒకటి వున్నాయి.

త్వరలో "రాముని మించిన రాముడు" విడుద లవుతుంది. పైనుదహరించినవాటిలో పి. ఎస్. ఆర్, మారుతీ, రంజిత్, డి. వి. ఎస్. చిత్రాలు పూర్తి అయ్యాయి.

అతి త్వరలో ప్రారంభమయ్యే చిత్రాలు నాలుగు వున్నాయి. సురేష్, తారకరామా పిక్చర్స్, చెలసాని గోపీ చిత్రం, కృష్ణంరాజు చిత్రం

ఒక ప్రముఖ హిందీ దర్శకుడు "మేనక" పాత్ర కోసం వాణిశ్రీని అడిగారు.

విశ్వేశ్వరరావు కొత్త చిత్రాలు

విలక్షణమైన చిత్రాలను నిర్మించే విశ్వేశ్వరరావు గారికి ప్రేక్షకులలో విశిష్టమయిన స్థానం వున్నది. వారి సంస్థ నుండి వెలువడిన సినిమాలన్నీ ఘన విజయాన్ని సాధించాయి.

ఆయనవద్ద అయిదు కథలు సిద్ధంగా వున్నాయి. "దశావతారాలు, కంచు కాగడా, కాంత—కనకం—కీర్తి, ఒక మనిషి—ఒక దేవుడు" స్క్రిప్టులు రెడీగా వున్నాయి.

★ సినిమా విశేషాలు ★

"తీర్పు"కు జపాన్ జర్నలిస్టు ప్రశంస

విఖ్యాత నిర్మాత విశ్వేశ్వరరావుగారు దర్శకత్వం వహించిన "తీర్పు" చిత్రాన్ని జపాన్ జర్నలిస్టు చూశారట. చూచి దర్శకుని మేధాశక్తిని కొని యాడారట. ఇట్టి చిత్రాన్ని అన్ని భాషలలో నిర్మించ మని సలహా యిచ్చారట.

జీవితం యొక్క మంచి, చెడుల సంఘర్షణ సారమే "తీర్పు" చిత్రం. ఈ చిత్రాన్ని ఇంగ్లీషులో అక్కడి ఆర్టిస్టులతో నిర్మించే వుద్దేశ్యం విశ్వేశ్వర రావుకు లేకపోలేదు.

బ్రహ్మ తలపెట్టిన జానపదం!

"జానపద బ్రహ్మ" బిరుదాన్ని ప్రజలు అంటగట్టారు ఒక దర్శకునికి. ఆయన చిత్రాలకు "క్యూ"లో గంటలతరబడి నిలబడిన రోజులు ఎన్నో వున్నాయి. కొంతకాలానికి జానపదాలను చూడమన్నారు ప్రజలు. ప్రేక్షకులకు యిష్టంలేని పని చెయ్యడం మనస్కరించని ఆ మహామనిషి, జానపదాలకు స్వస్తి చెప్పారు.

అయిదేండ్లు గడిచాయి. ఇప్పుడు జానపదం నిర్మిస్తే, ప్రేక్షకులు రిలీఫ్‌గా భావిస్తారన్న నమ్మకం "బ్రహ్మ"కు ఏర్పడింది.

ఇంతకుముందెన్నడూ రాని సంఘటనలను వూహించి, ఒక జానపద కథను సృష్టించారు. "మే" నుంచి షూటింగు ప్రారంభమవుతుందని చెప్పారు.

మగవాడి జీవితం వచ్చే అర్ధాంగి అదృష్టం పైన ఆధారపడి యున్నదని చాటిచెప్పే చిత్రాన్ని నిర్మించి, ప్రేక్షకులను తృప్తిపరచిన నిర్మాతనే 'జానపద బ్రహ్మ'గా చెప్పకొంటారు, మనవాళ్ళు. ఆయన పేరులో విష్ణు శబ్దం, ఆచార్య శబ్దం వున్నది.

జయసుధకు నచ్చిన పాత్ర

"దీర్ఘసుమంగళి, నోము" చిత్రాలలో తళుక్కుమని మెరిసిన జయసుధకు "ఆడపిల్లల తండ్రి" చిత్రంలోని వేషం ప్రేక్షకులకు నచ్చినట్టు, ఆమెకు వచ్చే వుత్తరాలు పలికాయి.


జయసుధకు వచ్చే వుత్తరాలను వాళ్ల అమ్మ చదివి వినిపిస్తుంది. (కుమార్తెకు తెలుగు చదవ డానికి యింకొన్నాళ్ళ పడుతుందిగనక.)

ఆమెను గతవారం ప్రసాద్ స్టుడియోలో కలిసినప్పుడు కొన్ని నిజాలను వెల్లడించింది. అవి ఏమన.

ఏ. వి. కె. ప్రొడక్షన్స్ వారి "లక్ష్మణరేఖ" చిత్రంలోని పాత్ర తన మనసును విపరీతంగా ఆకట్టుకొన్నదట.

ప్రముఖ హిందీ గాయకుడు, దర్శకుడు, కిశోర్‌కుమార్ నిర్మిస్తున్న హిందీ చిత్రంలోని పాత్ర తనకు వచ్చిందట.

కేరళ భాషలో నిర్మితమవుతున్న "పునర్జిగల్" చిత్రంలోని పాత్ర అపురూపమైనదట



"భారతంలో ఒక అమ్మాయి"లో
మురళీమోహన్, చంద్రమోహన్, రోజారమణి

తన తొందరపాటుకి క్షమాపణ కోరుకునే అవకాశం యింతకన్న దొరుకుతుందా ?'

ఆలోచిస్తోంది.

'కానీ మాట్లాడించటం ఎలా ? అతను తమని గమనించనైనా లేదు! తనంత తాను మాట్లాడిస్తే బాగుంటుందా ?'

ఆలోచనల్లోనే 'యింటర్వెల్' వచ్చింది. లైట్స్ వెలిగాయి.

బయటికి వెళ్దామని లేస్తూ పక్కకి తిరిగిన ఆదిత్య, శమంతను చూస్తూనే ఆశ్చర్యపోయాడు.

'అరె! మీరా' అన్నాడు.

"ఓ! డాక్టర్‌గారా, నమస్తే!" తనూ అప్పుడే చూసినట్లు నటించింది ఆమె, గిల్టీగా ఫీలవుతూనే.

"నమస్తే. నే నిందాకనుంచీ చూడనేలేదు. అయినా నే నొచ్చేసరికే సినిమా మొదలైపోయింది. మీ తమ్ముడితో వచ్చారా!" అన్నాడు ప్రక్కగా చూస్తూ.

శమంత — హేమంత

"అవునండీ, అసలు వాడి బలవంతంమీదే వచ్చాను."

"ఐసీ!"

అటే వచ్చిన కూల్‌డ్రింక్స్‌వాణ్ణి పిల్చి, మూడు కోకాకోలా తీసుకున్నాడు.

తప్పనిసరిగా అందుకుంది శమంత.

లైట్స్ డిమ్ అయి, స్లైడ్స్ మొద లయ్యాయి — తెరమీద.

"మీరు... నన్ను... క్షమించాలి!" కూడ బలుక్కు అంది శమంత.

"దేనికి ? కోకాకోలాకు డబ్బులివ్వనందుకా?" గబుక్కున అడిగాడు ఆదిత్య.

"అబ్బ! కాదండీ..." గబుక్కున నవ్వొచ్చింది ఆమెకు, "అదే.. మొన్న... ఆఫీసుకి వెళ్తుండగా... మిమ్మల్ని తొందరపడి మాట లన్నందుకు..."

"ఓ... అందుకా! యిట్సాల్‌రైట్. మరి మీ ఆంతరంగిక విషయంలో జోక్యం కలిగించు కోవటం నేరమేగా!"

"మా నాన్నగారు కోరితేనే, కల్పించుకున్నారని తర్వాత తెలిసింది. ముందుగా తెలియక. . తొందర పడ్డాను."

"ఫర్వాలేదులెండి. అమ్మాయిలు ఆ మాత్రం రిజర్వ్‌డ్‌గా వుండటం మంచిదే! ఆ విషయం ఇక మర్చిపొండి..."

"చాలా థేంక్స్!"

అతడి మాటల్లోని నైర్మల్యానికి, మనసు నిండా గాలి పీల్చుకుంది శమంత.

సినిమా పూర్తయ్యే బయటకు వచ్చేసి, రిక్షా ఎక్కుతుండగా మరోసారి క్షమాపణ చెప్పకున్నాక, ఆమె మనసు పూర్తిగా తేలికపడింది.

[ఇంకా వుంది]



"కొత్త కాపురం"లో ఒక దృశ్యం

బాలకృష్ణకు బలే మలుపు

"వేములవాడ భీమకవి" పాత్ర చిరంజీవి బాలకృష్ణ నటజీవితంలో కొత్త అధ్యాయాన్ని సృష్టించగలదు బలే వేషం వచ్చింది, బాలకృష్ణకు అనేవాళ్ళ ఎందరో వున్నారు

"నటరత్న" కన్న మాణిక్యం బాలకృష్ణ నటుడుగా తండ్రిని మించినవాడు అయ్యే అవకాశం లేకపోలేదు

"భీమకవి" చిత్రానికి యోగానంద్ దర్శకుడు పెద్దలందరినీ తీర్చిదిద్దిన యోగానంద్ చేతిలో బాలకృష్ణ బంగారు జీవితాన్ని చవిచూడగలడు

"వేములవాడ"కు రామారావు సినిమా అనువాదాన్ని రాశారు సముద్రాల మాటలను, పెండ్యాల సంగీతాన్ని, సత్యనారాయణ ఛాయనునిర్వహిస్తున్నారు

ప్రధాన పాత్రలను రామారావు, సత్యనారాయణ, త్యాగరాజు, షావుకారు జానకి, విజయలలిత, గిరిజ పోషిస్తున్నారు

"ఫ్యూచర్ హోప్ ఆఫ్ ది యిండస్ట్రీ"గా బాలకృష్ణ రూపొందడం తథ్యము

త్వరలో "జీవనజ్యోతి"

రంగుల చిత్రం "జీవన జ్యోతి" విడుదలకు ముస్తాబైంది రసానుభూతి కలిగే విధంగా ప్రతి సన్నివేశాన్ని హృద్యంగా చిత్రీకరించారు దర్శకులు విశ్వనాథ్ దర్శకుని కనుగుణంగా వలసిన ఏర్పాట్లను (డబ్బు విషయంలో) ఎదుటివారు వేలెత్తి చూపలేని విధంగా రమ్యంగా చేశారు నిర్మాత డి వి యస్ రాజుగారు మహదేవన్‌ను గూర్చి వేరే చెప్ప పనిలేదు పాటల పసందు ప్రేక్షకుల మురిపిస్తుందనడంలో సంశయంలేదు సముద్రాల సముచిత సంభాషణలు, జి కె రాము ఛాయాగ్రహణం, కళాధర్ కళ, చిత్రాన్నిసుందరంగాచేశాయనడంలో అతిశయంలేదు

రాజబాబు, రమాప్రభల కామెడీలో కొత్తదనం, శోభన్ చక్కటి నటనావిధానం ప్రతి ఒక్కరిని అలరిస్తుంది

లక్నోలో వేసవి విడిది

"నటసామ్రాట్" నాగేశ్వరరావుగారు ఏటా మే నెల విశ్రాంతి కోసం ఏదేని ఒక హిల్ స్టేషన్‌కు వెళ్లడం పదేండ్ల నుంచి అలవాటుగా పెట్టుకొన్నారు

ఈతూరి అక్కినేని లక్నోను వేసవి విడిదిగా నిర్ణయించారు ఉత్తర ప్రదేశ్ గవర్నర్ డాక్టర్ చెన్నారెడ్డిగారు అక్కినేని శ్రేయస్సును కోరే అతి ఆత్మీయుడు

విశ్రాంతి తీసుకుని రాగానే అంజలీ పిక్చర్స్‌వారి "మహాకవి క్షేత్రయ్య" షూటింగులో పాల్గొంటారు

జూన్ యిరవై అయిదు నుంచి నాగేశ్వరరావు గారికి మరో దశాబ్దం మహర్దశ అనుభవించే యోగం వున్నది

సొగ్గాడు!

సురేష్ వారి కొత్త చిత్రం పేరు "సొగ్గాడు" పాత్రను శోభన్ పోషిస్తారు కథానాయికగా కొత్త అమ్మాయి నటించగలదు సహాయ పాత్రలను ప్రముఖులు పోషించగలరు శోభన్‌బాబు పాత్రలో ప్రత్యేకత వున్నది సూటు, బూటు లేని పాత్ర వ్యవసాయాన్ని నమ్మిన గ్రామీణ రైతుపాత్ర

కథను బాలమురుగన్ వ్రాశారు మాటలను మోదుకూరి జాన్సన్ సమకూర్చారు సంగీతాన్ని మహదేవన్, ఛాయను విన్సెంట్, కళను జి వి సుబ్బారావు నిర్వహిస్తారు కె బాపయ్య దర్శకుడు నిర్మాత రామానాయుడు

సెక్రటరి

సురేష్ మూవీస్ వారి తరువాతి వర్ణ చిత్రం "సెక్రటరి" అని, యిందులో అగ్రద్వయం అంటె నాగేశ్వరరావు, వాణిశ్రీ ప్రధాన పాత్రలను పోషించగలరని, కె ఎస్ ప్రకాశరావు దర్శకత్వాన్ని, మహదేవన్ సంగీతాన్ని, విన్సెంట్ ఛాయాగ్రహణాన్ని నిర్వహించగలరని, నిర్మాత నాయుడు చెప్పారు

అశ్వినిది భారీ చెయ్యి

తెలుగు చిత్ర నిర్మాత అందరిలోకి పసివాడు అని వైజయంతీ మూవీస్ అధినేత అశ్వినీదత్‌ను పేర్కొనవచ్చు ఆయన ఒక మహా యజ్ఞాన్ని తలపెట్టారు అతిరథ మహారథులందరూ పాల్గొంటున్న యజ్ఞమాయె!

అశ్విని ఖర్చుపెట్టే పద్ధతిని పరికిస్తే, క్వాలిటీ కోసం కష్టపడే మనిషి అని, భారీ చెయ్యి వున్న మనిషని చెప్పవలసివస్తుంది పెట్టే ఖర్చులో వేస్టేజి వుండదు

'నటరత్న', జగ్గయ్య, రాజబాబు, వాణిశ్రీ, సత్యనారాయణ, వెంకటరత్నం, సంజీవి, కృష్ణారావు, మహదేవన్, ఆర్ద్ర సామాన్యులా? ఈ అందరి సమిష్ఠి కృషి ఫలితంగా అపురూపమైన చిత్రం రాకపోతుందా? ఈ చిత్రానికి బాపయ్య దర్శకుడు

అశ్వినీదత్తుకు ఆదిలోనే ఆనందించదగ్గ సంఘటన జరిగింది అదేమిటన

లక్ష్మి ఫిలింస్‌లో రామారావుగారు నటించడానికి అంగీకరించడం





"గజలక్ష్మి చిత్ర" వారి చిత్ర ప్రారంభోత్సవంలో ఎమ్ జి ఆర్ ని సత్కరిస్తున్న ఎన్ టి ఆర్

పెరుగుతున్న సుబ్బరాజు

శ్రీ వాణీ ఆర్ట్ కంబైన్స్ అధినేత అయిన ఎస్. వి. సుబ్బరాజు చిత్ర చిత్ర ప్రవర్ధమాన మవుతున్నాడు. ఇతగాడు నిర్మించిన "స్నేహబంధం" కన్న "గౌరి" ఎక్కువ లాభాలను తెచ్చిపెట్టగా, ఆ రెండింటిని మించిపోయింది. "పుట్టింటి గౌరవం".

ఈ మధ్య విడుదలయిన నలుపు—తెలుపు చిత్రాలలో "పుట్టింటి గౌరవం" ఎక్కువ ప్రజాదరణను పొందింది. ఈ చిత్రం అందరినీ ఆకర్షించింది. హీరోగా కృష్ణంరాజును ప్రతి ఒక్కరూ మెచ్చారు. మోదుకూరి జాన్సన్ రచనను ప్రశంసించారు. సత్యం సంగీతానికి పరవశించారు. పి. చంద్రశేఖరరెడ్డికి "మానవుడు—దానవుడు" నాటి పేరును "పుట్టింటి గౌరవం" తెచ్చిపెట్టింది. కథకుడుగా సుబ్బరాజుకు గౌరవం లభించింది.

తన తరువాతి చిత్రం "రక్తపాశం" కథ పుట్టింటి గౌరవం కన్నా మిన్నగా వున్నదన్న నిజం విన్నవాళ్లందరూ అన్నారు. ఈ చిత్రంలో కృష్ణంరాజు మరో మెట్టును అధిరోహించే పాత్రను పోషిస్తున్నారు. కొత్తనటి జయప్రద, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, అల్లు రామలింగయ్య, రావు గోపాలావు, పండరీబాయి ప్రధాన తారాగణం. పి. చంద్రశేఖరరెడ్డి దర్శకుడు. అన్నపూర్ణా విడుదల "రక్తపాశం"తో సుబ్బరాజు మరింత పెరగగలడు.

కృష్ణంరాజుకు ఏం తక్కువ ?

హీరోగా తనకొక సముచిత స్థానాన్ని కృషి చేసి, ప్రేక్షకులను మెప్పించి ఆర్జించగలిగారు, కృష్ణంరాజు. ఆయన నటించిన ఒకటి, రెండు చిత్రాలు యీ ఏడు ఆర్థికంగా దెబ్బతిన్నమాట నిజమే అయినా, ఆయనవరకు నటించిన పాత్రకు మచ్చ తీసుకురాలేదు.

ఆజానుబాహు విగ్రహం, అందమైన రూపం, శ్రావ్యమైన వాయిస్ కృష్ణంరాజుకు వున్నాయి. కాల్‌షీటుకు కరెక్ట్‌గా వెళ్లి, నిర్మాతలకు యిష్టాన్ని కలిగించే మనస్తత్వం వున్నది. వచ్చే అభిమానులతో మనసిచ్చి మాటాడే మంచి మనిషి.

''... ''లో ... నిర్మల



"వైకుంఠపాళి"లో ఒక సన్నివేశం

శ్రీ వాణీ ఆర్ట్ కంబైన్స్‌వారి "పుట్టింటి గౌరవం" చిత్రంలో కృష్ణంరాజు గొప్పగా చేశారు. రాబోయే చిత్రాలలో "ఆడవాళ్లు—అపనిందలు, రక్తపాశం, పల్లవి యింటర్నేషనల్, పెళ్లికాని తల్లి, సంధ్య" చిత్రాలలో కృష్ణంరాజు వైవిధ్యం వున్న పాత్రలను పోషిస్తున్నారు.

మంచి వేషం అయితేనే, అంగీకరించడంవల్ల, తక్కువ చిత్రాలు వుంటున్నాయిగాని, ఆయనకేం తక్కువ?

కృష్ణంరాజు అద్వితీయ నటన

పాత్రకు తగిన విధంగా నటించగల ప్రతిభ కృష్ణంరాజుకు వున్నది. వేసే ప్రతి పాత్ర తృప్తి నివ్వడం అసంభవం. కొన్ని పాత్రలు నటులకే తనకు తృప్తి నిచ్చేవిగా, ప్రజలు మెచ్చేవిగా వుంటాయి.

డాక్టర్ ప్రభాకరరెడ్డిగారి చిత్రాలలో వెరైటీ వుంటుందని, థ్రిల్ వుంటుందని ప్రేక్షకులకు గట్టి నమ్మకం వున్నది. త్వరలో దర్శన మివ్వబోయే "స్వతంత్రం వచ్చింది" చిత్రం తప్పక ప్రేక్షకాదరణ పొందే అర్హతను బడసియున్నది.

"స్వతంత్రం వచ్చింది" చిత్రంలో కృష్ణంరాజు నటన అద్వితీయంగా వున్నదని, చిత్రాన్ని చూచిన విమర్శకులు ఏక కంఠంతో చెప్పారు. "నరసిమ్మ" పాత్ర తన నట జీవితంలో మరపురాని అనుభూతిని కలిగించిందని, కృష్ణంరాజు అన్నారు.

ఈ చిత్రానికి గణేష్‌పాత్రో రచన జీవం. సత్యం సంగీతం, మధుర మధురం అంటున్నారు. పాత్రధారు లందరూ పోటీపడి నటించారు. గుమ్మడి, నాగభూషణం, రాజబాబు, పద్మనాభం, ప్రభాకర రెడ్డి, త్యాగరాజు, 'షావుకారు' జానకి, ప్రభ, శుభ, కె. విజయ ధరించిన పాత్రలలో లోగడ కానరాని ప్రత్యేకత కనిపిస్తుంది. ఈ చిత్రాన్ని లక్షణంగా, లక్ష్మీ కటాక్షం లభించే విధంగా లక్ష్మీదీపక్ రూపొందించారు. వరయుగ విడుదల.

ఆత్రేయ జోలపాట

ఈయన ఏ పాట రాసినా, అది ప్రత్యేకతను గొనియుంటుంది.

శ్రీరామకృష్ణా ఆర్ట్స్ వారి "వైకుంఠపాళి" చిత్రానికిగాను ఆత్రేయ ఒక జోలపాటను లిఖించారు.

"నిదురపో...బాబూ నిదురపో;

కుదురులేని లోకమందు;

నిదుర ఒకటే మత్తుమందు." ఈ పాటను ఆత్రేయ ఎంత గొప్పగా రాశారో, అంతకు యేమాత్రం తగ్గకుండా మహదేవన్, సుశీల ప్రాణం పోశారు. ఈ పాట వింటె, నిదుర రాకమానదు. అంత "మత్తు" ఈ పాటలో వున్నదంటె, అతిశయోక్తి కాదు. ఈ పాటను శారదపై చిత్రీకరించినట్టు దర్శకుడు బాపయ్య చెప్పారు.

"వైకుంఠపాళి" కథ పద్మరాజుగారిది. మాటలు ఆయనవే. ప్రధాన పాత్రలను శారద, రంగనాథ్, గుమ్మడి, నాగభూషణం, అల్లురామలింగయ్య, రాజబాబు, విజయ పోషించారు. ఈ చిత్రానికి రామకృష్ణారెడ్డి నిర్మాత. లక్ష్మీ సంపత్ జీ దూరులు.

సి. నా రె పాటలు

ఇప్పటికి రెండువేల పాటలను డాక్టర్. నారాయణరెడ్డి రాశారు. వీటిలో అయిదువందల పాటలు పాపులర్ అయ్యాయి. సగటున 40 శాతం విజయాన్ని చవిచూచారన్నమాట.

శ్రోతలను ఆకట్టుకున్న వీరి పాటలలో ఎక్కువశాతం డ్యూయెట్స్ వున్నాయి.

హైదరాబాదు నుంచి మదరాసుకు వచ్చే ప్రతి పయనంలో కనీసం యిరవై పాటలయినా రాసి వెళ్తుంటారు.

ఈ యేడు ఆరంభం నుంచి, మార్చి చివరి వరకు డాక్టర్. కవి వ్రాసిన పాటలు ఎన్నవ. ఒక మూడు x డజను వుంటాయి.



సినిమా

ధ్యేయాలు వేరయినా మనసులు ఒక్కటే

విజయ్ ఎంత మంచివాడో, దుర్మార్గులపట్ల అంత కటువుగా ప్రవర్తిస్తాడు. అతడి మనసును అందాల బరిణె మంజూ దొంగిలించింది. ఆమెకు అనుక్షణం అతడి రూపమే కనిపిస్తుంది. అతడికి తన కుటుంబానికి తీరని ద్రోహం చేసిన దుష్టులే అగుపిస్తారు. వాళ్ల అంతు తేల్చనిదే తనకంటూ ఏ సంతోషాన్ని స్వీకరించని మనస్తత్వం విజయ్‌ది. కానీ, మంజూదో కోమలమైన మనస్సు. ఎప్పుడూ విజయ్ సన్నిధిలో వుండాలని వుబలాటపడుతుంది. అతడికి కూడా ఆమె అంటె ఎంతో యిష్టం.

ధ్యేయాలు వేరయినా, యిద్దరి మనసులు పరస్పరం ప్రేమించుకొంటాయి. ఈ ప్రేమికులు ప్రేమతో సరిపెట్టారా లేక పరిణయం చేసుకొన్నారా?

ఏమో! నవ చిత్రా ఎంటర్ ప్రైజస్‌వారి ''రక్త సంబంధాలు'' రంగుల చిత్రం చూడాల్సిందే. విజయ్‌గా కృష్ణ విశిష్టంగా నటిస్తున్న యీ చిత్రంలో అతడి ప్రేమను దోచుకున్న మంజూగా మంజుల మనోహరంగా వున్నది. ఈ చిత్రానికి ఎమ్. మల్లికార్జునరావు దర్శకుడు. విషయం వున్న వివేకవంతుడు.

ప్రేక్షకులు ఆశలు పెంచుకొన్న చిత్రాలు

ఆంధ్రప్రదేశ్ ప్రేక్షకులు కొన్ని చిత్రాలమీద ఎక్కువ ఆశలను పెంచుకొనియున్ననిజాన్ని విన్నాను. ఆ చిత్రాలు ఏవిటవి.

''మారుతీవారి బాబు, సమతవారి జేబు దొంగ, రవి శంకర్ వారి బలిపీఠం, గజలక్ష్మి చిత్ర వారి యాదోంకీ బారాత్, పింజల సుబ్బారావుగారి మాయా మచ్ఛీంద్ర, నవ చిత్ర వారి రక్త సంబంధాలు, ఆదుర్తిగారి గాజుల కిష్టయ్య, రంజిత్ వారి చీకటి వెలుగులు, అనిల్ వారి సంసారం'' చిత్రాలు.

ఈ తొమ్మిది చిత్రాలపైన ప్రేక్షకులు పెంచుకున్న ఆశలకు అనుగుణంగా చిత్రాలు వుంటె సరి, లేకపోతె నిర్మాతలకు యిబ్బంది కలిగించే విధంగా వసూళ్లు వుండొచ్చు.

ఈ తొమ్మిది చిత్రాలపైన పరిశ్రమ వెచ్చించిన డబ్బు ఒకటిన్నరకోటి వుండొచ్చు. అన్నిటికీ డబ్బు రావాలంటె, నాలుగున్నరకోట్లు వసూలు కావాలి.

సినిమా రేసులాగా తయారుగావడంచేత, ఏ గుర్రం ఫస్టు అవుతుందో వారి అదృష్టంపైన ఆధారపడి వున్నది.

రోజూకు ఎంత మంచిరోజు

ప్రజలకు యిష్టుడు, పరిశ్రమకు ప్రయోజకుడు అని దాసరిని అనొచ్చు. ఇంతవరకు విజయాన్ని చవిచూస్తున్న దాసరికి విజయవేలాంగణి పిక్చర్స్ వారి ''భారతంలో ఒక అమ్మాయి'' పెద్ద పేరును తెచ్చిపెట్టగలదు.

రోజారమణికి యీ చిత్రం విడుదలయితె, ఎంత మంచిరోజుగా అనిపిస్తుందంటె, మరో మూడేండ్ల వరకు పాపులారిటీని పెంచేంత. అలాగే, మురళీమోహన్‌కు.

ముఖ్య పాత్రలను రాజబాబు, ప్రభాకరరెడ్డి, రాజసులోచన, కొమ్మినేని, ఆర్. నాగేశ్వరరావు మరియు చంద్రమోహన్ పోషించారు. గెస్టులుగా కనిపించే సావిత్రి, కాంతారావు బెస్టుగా నటించారు.

ఈ చిత్రానికి దాసరి - అన్నీ నిర్వహించారు. సంగీతానికి రాజేశ్వరరావు, కళకు రాజేంద్రకుమార్, ఎడిటింగుకు బాలు అధిపతులు.

''భారతంలో ఒక అమ్మాయి'' చిత్రాన్ని తుమ్మ మర్రిరెడ్డి, ముత్యాల నాగేశ్వరరావు జాయింటుగా నిర్మిస్తున్నారు. పూర్ణా విడుదల.



''సంసారం'' లో

ఈకాలపు పిల్లలు

ఎలా వున్నారు? వాళ్ల ఆశయాలు, ధ్యేయాలు ఎలా వున్నాయి? అనేది అంశాలపై అల్లబడిన ''ఈకాలపు పిల్లలు'' చిత్రం విఖ్యాత రచయిత్రి మాదిరెడ్డి సులోచన రాసిన ''భిన్న ధృవాలు'' ఆధారంగా నిర్మితమవుతున్నది.

''ప్రేమలు—పెళ్లిళ్లు'' చిత్రాన్ని జనరంజకంగా నిర్మించిన దగ్గుపాటి భాస్కరరావుగారే ''ఈ. కా. పి'' నిర్మాత. ఈ చిత్రానికి పి. లక్ష్మీదీపక్ సినిమా అనువాదకుడు మరియు దర్శకుడు. అనంతలక్ష్మి కంబైన్స్ నిర్మించే ఈ చిత్రంలో రామకృష్ణ కళాశాల ఉపన్యాసకుడుగా కాస్సేపు, లారీ డ్రైవరుగా కాస్సేపు వైవిధ్యంగా కనిపిస్తారు. హీరోయిన్‌గా ప్రభ నటించే యీ చిత్రంలో ప్రభాకరరెడ్డి, శ్రీదేవి, జి. వరలక్ష్మి, సారథి సహాయ పాత్రధారులు.

సాంకేతిక శాఖలను సత్యం, సత్యానంద్, జి. వి. సుబ్బారావు మరియు రామకృష్ణ నిర్వహిస్తున్నారు.

విచిత్ర జగత్!

ప్రతిభ వుండడంకూడా లోపమేమో అనిపిస్తుంది. రామకృష్ణను మనకున్న వుత్తమ ఛాయాగ్రాహకులలో ఒకరుగా ఒప్పుకునే సంస్కారం అనేకులకు వున్నది. విద్వత్తు వున్న రామకృష్ణకు యివ్వవలసిన స్థానాన్ని పరిశ్రమ ప్రముఖులు యివ్వలేదేమో అనిపిస్తున్నది. అదే మాయ!

మంజుల చిత్రాలెన్ని?

గ్లామర్ క్వీన్‌గా పేరు నందుకున్న మంజులను యిటీవల పూర్ణిమా పిక్చర్స్ వారి షూటింగు సమయంలో కలిశాను. తెలుగు అనర్గళంగా మాట్లాడుతున్న వైనాన్ని చూచి ఆశ్చర్యపోయాను. (తడబడకుండా.)

తెలుగులో ఎన్ని చిత్రాలలో నటిస్తున్నారు అని ప్రశ్నించాను. ఆమె యిచ్చిన లిస్టును తెలుపుతున్నాను.

''సమత ఆర్ట్స్ వారి జేబుదొంగ. పల్లవి ఇంటర్నేషనల్ వారి కొత్త చిత్రం. జెమినీవారి చిత్రం. జగపతి స్టాఫ్ ఎంటర్ ప్రైజస్ వారి పిచ్చి మారాజు. విజయభట్ మూవీస్ వారి చిత్రం.'' ఈ చిత్రాలలో యీమెకు శోభన్‌బాబు కథానాయకుడు.

''పూర్ణిమా పిక్చర్స్, నవ చిత్రా ఎంటర్ ప్రైజస్ వారి రక్తసంబంధాలు.'' వీటిలో ఈమెకు కృష్ణ జతగాడు.

జెమినీవారి హిందీ చిత్రంలో, రవి కళామందిర్ వారి 'బజారు బిడ్డలు' చిత్రంలో యీమె నాయికగా నటిస్తున్నది.

తమిళంలో ఆరు వున్నాయి. ఈమె నటించే చిత్రాలన్నీ కలర్‌లో నిర్మితమవుతున్నాయి.

ఆంధ్ర ప్రేక్షకులచేత గ్లామర్ క్వీన్‌గా పరిగణింపబడే మంజుల త్వరలో ''క్వీన్ ఆఫ్ ఎమోషన్స్'' అని పిలిపించుకోగలదని ఆశిస్తున్నాను.

''రాజా''గా శోభన్!

''బాబు'' వంటి కాన్ట్రియన్ట్ చిత్రాన్ని నిర్మించిన మారుతీ ప్రొడక్షన్స్ అధినేతలు, తమ తదుపరి చిత్రంగా ''రాజా'' అనెడి రమణీయ చిత్రాన్ని రూపొందించగలరని తెలిసింది.

''రాజా''గా శోభన్‌బాబు నటించే యీ రంగుల చిత్రానికి కథానాయిక ''పులి'' అని దర్శకుడు రాఘవేంద్రరావు చెప్పారు.

సినిమాతారల సంఘం

మంచిపనులు చెయ్యడానికని ఆవిర్భవించిన సినిమాతారల సంఘం చిన్న చిన్న తప్పులను పెద్దవిగా చిత్రించి, ఐకమత్య విహీనతకు దారితీయడానికి స్వస్తిచెప్పి, ఏ ధ్యేయంకోసం సంఘం వున్నదో, అద్దానిపై దృష్టిని కేంద్రీకృతంచేసి, పరిశ్రమచేత, ప్రజలచేత ప్రశంసామాలలు అందుకున్ననాడు తెలుగు తారల ప్రతాపాన్ని సువర్ణాక్షరాలతో లిఖించవచ్చు.

(30 వ పేజీ చూడండి)

కాన్ఫరెన్సులు అనబడే తిరునాళ్ళ కథలు

కవన శర్మ

రెండోరోజు

రెండోరోజు కుర్చీలో డాక్టర్ గాలం కూర్చున్నాడు. అతని కెదురుగా వున్న కుర్చీల్లో సగానికి సగం ఖాళీగా వున్నాయి. ఆ క్రితంరోజు పేపర్లు చదివేసిన శాస్త్రజ్ఞులు సస్నేహ బృందంగా యింక మాకీ కాన్ఫరెన్సుతో సంబంధం లేదని ఊళ్లో బలదూరు తిరగటానికి పోయారు కాన్ఫరెన్సులకి వచ్చి పేపర్చదవటం అనే మొక్కుబడి తీరగానే, రెక్కలొచ్చిన పక్షుల్లాగా ఎగిరిపోయారు. ఉన్న వాళ్లల్లో ఆరోజు పేపర్ల రచయితలు, మర్నాటి పేపర్ల రచయితలు వున్నారు. చర్చించాల్సినవి పొద్దున్నే పది పేపర్లు సాయంత్రం మరో పది వున్నాయి. కాఫీ విరామం లోపల రెండు పేపర్లు చర్చకు వచ్చాయి. ప్రతీ పేపర్ని మేఘనాథ్, మూఢేశ్వర్, చోర్ చర్చించటం మొదలుపెట్టారు వాళ్లు ఎంతసేపు మాట్లాడినా ఏం మాట్లాడుతున్నారో తెలియలేదు. కాని ప్రతి ఒక్కరు మిగిలిన వాళ్లని ఖండిస్తున్నారు. వాళ్ల చేతుల్లో కత్తుల్లేవు గాని, లేకపోతే వాళ్లు నిజంగానే కాళ్లో చేతులో ఖండించే విధంగా కనిపించారు.

కాఫీ విరామం తరువాత భోజనానికి ముందు చర్చ మరింత ఉధృతం దాల్చింది. మేఘనాథ్ ఏదో చెప్తుంటే చోర్ అది సర్రైంది కాదని సమాంతరంగా సంభాషించటం మొదలుపెట్టాడు. చోర్ వేదికమీద మాట్లాడ్తుంటే మూఢేశ్వర్ అక్కడకు వెళ్లి చోర్‌ను వేదికమీదనుంచి తోసేసి, ఏదేదో చెప్పాడు. చోర్ మూఢేశ్వర్‌ని తోద్దామని చూసాడు కాని మూఢేశ్వర్ 850 న్యూటన్ల బరువున్నాడు 85 కిలోగ్రాముల ఘన పదార్థం వుందతని దేహంలో. అంచేత కుదరలేదు.

కాని తరువాతి పేపర్ చర్చకు వచ్చినప్పుడు, చోర్ అసలు విషయం వదిలేసి మూఢేశ్వర్ అంత క్రితం పేపర్ గురించి చెప్పిందంతా తప్పన్నాడు. గాలం సభను ఎంతో అదుపులోకి తెచ్చాడు. మధ్యలో ఒకటెండుసార్లు గోపాల్రావ్ నేనూ మాట్లాడ్తానని చెయ్యెత్తాడుగాని కాలం సరిపోనందువల్ల చర్చకుల సంఖ్య ఎక్కువైనందువల్ల గాలం అవకాశం యివ్వలేదు. చోర్, మూఢేశ్వర్, మేఘనాథ్‌ల విషయంలో అవకాశం యివ్వటం అన్న ప్రసక్తి లేదు. వాళ్లే తీసేసుకుంటున్నారు తిన్నగా వేదికమీదకు వెళ్లి.

గాలానికి బెంగ పట్టుకుంది. మధ్యాహ్నం సత్యనారాయణరాజు పేపరుంది. ఇల్లా వుంటే అతని పేపరు రసాభాసవుతుంది. కుర్రాడసలే రాజకుమారివైపు మొగ్గు చూపుతున్నాడు కూడాను. ఈ రసాభాసవటం తను అధ్యక్షుడుగా వున్నప్పుడు జరిగితే బావుండదు. ఏమన్నా చెయ్యాలి! అనుకున్నాడు రామరాజు గాలం.

(గత సంచిక తరువాయి)

మూగబోయిన సభ కథ

మధ్యాహ్నం కార్యక్రమం ముందర గాలం బాడ్జీలు పెట్టుకున్న అబ్బాయిల్తో చెప్పి యేదో తీగలున్న పెట్టె తెప్పించాడు. ఒక మీట తన దగ్గర పెట్టుకున్నాడు గాలం. మధ్యాహ్నం సభ ప్రారంభిస్తూ పొద్దున్న చాలామంది చాలా ముఖ్యమైన విషయాలను గురించి చర్చించినా వ్రాతమూలకంగా యివ్వలేదని యివ్వాలని కోరాడు. "అట్లాగే వెళ్లేలోపల యిస్తాం" అన్నారు యివ్వాల్సినవాళ్లు. ఆరోజు మధ్యాహ్నం చాలా యింటెరెస్టింగ్ పేపర్లున్నాయని వాటిలో డాక్టర్ సత్యనారాయణరాజు దొకటని అన్నాడు గాలం ఉపోద్ఘాతంలో.

ఆ తరువాత పేపర్లు చర్చకు వచ్చాయి. గోపాల్రావ్ అనుమానంగా చెయ్యెత్తాడు. "యాస్! డాక్టర్ గోపాల్రావ్" అన్నాడధ్యక్షుడు. గోపాల్రావ్ ఆశ్చర్యపోయాడు తనకి నిజంగానే ఛాన్సొచ్చింది. గోపాల్రావ్ మైకు దగ్గరకు వెళ్లి తను మధ్యాహ్నం లంచ్ సమయంలో కాయితంమీద వ్రాసుకొచ్చింది చదివి, ఆ కాయితం జాగ్రత్తగా గాలం చేతిలో పెట్టాడు ఇంకెవరూ మాట్లాడలేదు ఆ పేపర్ మూఢేశ్వర్‌ది.

మూఢేశ్వర్ జవాబిస్తూ తన పేపర్లో తనే ఒప్పుకున్నట్టుగ తన సొల్యూషన్ ఎక్స్ నెగటివ్ అయినప్పుడు వర్తించదని, అయితే గోపాల్రావ్ చెప్పిందాన్ని బట్టి చూస్తే ఎక్స్‌పాజిటివ్ అయినప్పుడు కూడా వర్తించదని తెలుస్తోందని, దానికి తను కృతజ్ఞుడినని, అయినప్పటికి తన పేపరు విలువ పెరిగిందేకాని తగ్గలేదని అన్నాడు.

"అంటే ఎక్స్ సున్నా అయినప్పుడు వర్తిస్తుందన్నమాట" అనుకున్నాడు బిగ్గరగా సత్యనారాయణరాజు. ఆపైన బిగ్గరగా నవ్వాడు. సభలో పెద్ద తలకాయలు కందులో నవ్వడానికి పెద్ద జోకేం కన్పించలేదు. అల్లా నవ్వటం మొదలుపెడితే తమ పేపర్లన్నింటికి కూడా నవ్వచ్చు. నవ్వడం ఏం మర్యాదా!

సత్యనారాయణరాజు పేపర్ చర్చకి వచ్చినప్పుడు అందరు పెద్దలు దాన్ని బాయికాట్ చేసారు. మేం గుర్తించకపోతే నీ పేపర్‌కి విలువ రాదు జాగ్రత్త అన్న ధోరణిలో తన పేపర్ ఎవరికీ ఉత్సాహం కలిగించకపోవడం చూసి సత్యనారాయణ్రాజు బాధపడ్డాడు. గోపాల్రావ్ ఆ సమయంలో లేచి "ఇంత మంచి పేపర్, చాలా అన్నోటిస్‌డ్‌గా పోతోందని, భారతదేశంలో వున్న పరిస్థితులు మెరుగుపరచటానికి ఒక సైంటిస్టు చేసిన ప్రయత్నం ఎంత చిన్నదైనా, ఎంత కొద్ది మార్పు తెచ్చేదైనా అది గొప్పదని, అదే రిలవెంట్ రిసర్చని ఆవేశంగా మాట్లాడాడు.

సభ సాయంత్రం టీ టైమ్ అవకుండానే ముగిసిపోయింది.

"ఏంట్రూ గోపన్నా ఇవాళ్టి విశేషాలు" అనడిగాడు సిద్ధయ్య టీ యిచ్చేచోట.

"ఇవాళ మధ్యాహ్నం సదస్యంలో అందరికి వున్నట్టుండి మూగతనం వచ్చింది అదే విశేషం డాక్టర్ గాలం ఏదో మంత్రం వేసాడు" అన్నాడు గోపన్న.

ఆ మంత్రం యేమిటో తెల్సుకోవాలని సిద్ధయ్య తొందరపడ్డాడు. ఆ మంత్రం తెలిస్తే పంచాయితీల్లో, జిల్లా పరిషత్తుల్లో చాలామంది నోళ్లు మూయించచ్చు. రామరాజు దగ్గరకు వెళ్లి సిద్ధయ్య "పిల్లో డేంటంటున్నాడు పిల్లగి నచ్చిందా?" అనడిగాడు.

రామరాజు తలూపాడు.

"నచ్చకేటవుద్దిలెండి. పిల్ల బంగారబ్బొమ్మ ఇంతకు రిసెర్చిలో వుంటాడటా! వుంటే ఓ కంట కనిపెట్టుకునుండటానికి మీరున్నారాయె అదే బావుంటుంది లేదూ! రాజకీయాల్లో దిగుతానంటే ఓ మాట నా చెవినెయ్యండి నే ట్రెయినింగిస్తా. మా గోపన్నకి నేనెలాగూ పనికిరాను మా అల్లుడికి మీ ట్రెయినింగూ! మీ అల్లుడికి నా ట్రెయినింగూ! ఎల్లావుంది?"

"నేనేమిటో అనుకున్నానుగాని మీ గోపన్న చాలా బుద్ధిమంతుడండీ." అన్నాడు రామరాజు. గంటక్రితం గోపాల్రావ్ సత్యనారాయణరాజుని పొగుడ్తూ ఆవేశంగా మాట్లాడటం చూసాక రామరాజుకి గోపాల్రావ్ అంటే అభిమానం కలిగింది.

"అన్నట్టు మా గోపన్న, మీ సభలో వున్నట్టుండి సైంటిఫిక్కోళ్లందరికి మూగతనం వచ్చేసిందని చెప్పాడు. ఇందిరాగాంధీకాని సభకొచ్చిందా?" అని మనసులో మాటడిగాడు సిద్ధయ్య.

ఆ మాట వింటూనే గాలం పకాపకా నవ్వేసాడు. "లేదండి. ఎవడిష్టం వచ్చినట్టు వాడు చెత్త వాగెయ్యటం అదంతా రాసి కాయితంమీదివ్వండని అడిగితే అల్లాగే అని యివ్వకపోవటం చూస్తుంటే నాక్కోపం వచ్చింది ఇదంతా వీళ్ల సభలో మూర్ఖుల్ని ఇంప్రెస్ చెయ్యాలని ఆడుతున్న నాటకంకదా అనిపించింది. అందుకని మధ్యాహ్నం ఎవరైన ఏదైనా మాట్లాడితే అది కాయితంమీద రాసివ్వాలని యివ్వకపోయినా బెంగ లేదని, టేపు రికార్డర్ తెచ్చి రికార్డు చేస్తానని దానిబట్టే నేనే రాస్తానని పెద్దతలకాయల చెవుల్దగ్గరో మాటేసాను. అదే మంత్రం. చాలామంది రికార్డులో లేకపోతే చాలా స్టేట్‌మెంట్లిస్తారు. న్యూస్‌పేపర్ రిపోర్టర్లు, మంత్రుల దగ్గరకు పోయేటప్పుడు టేపురికార్డర్లెందుకు తీసుకువెళ్లరో!" అన్నాడు.

సిద్ధయ్య బెంగపెట్టుకున్నాడు. టేపు రికా

ర్థర్ను కాదుగాని అమెరికా లాంటి దేశమే అట్టుడికి పోతోంది. నిక్సన్ అంతటివాడు తట్టుకోలేక పోయాడు. సుబ్బారెడ్డి దగ్గరగాని ఓ మిషన్ లేదుకదా!

వినోదం

మణి ముస్తాబయ్యేసరికి కాన్వరెన్సువారి బస్సొచ్చింది. మణి, సిద్దయ్య, గోపన్న బయల్దేరారు. ఆ రోజు డాన్స్ ప్రోగ్రాం ఉంది. సిద్దయ్యని ఎవరూ పిలవలేదు. అందుకని అతన్ని తీసుకువెళ్లటానికి గోపన్న మొహమాట పడ్డాడు. "అట్టాంటి బెంగలేం పెట్టుకోకు అక్కడ నీలాంటోళ్ల కంటే నాలాంటోళ్లే ఎక్కువుగుంటారు. అయినా నువ్వు నన్ను తీసుకెళ్లేదేంట్రా గోపన్నా. నేనే వస్తున్నా! ఇవాళ తప్పకుండా రమ్మని మంత్రిగార్చెప్పారు ఆయనా వస్తారంట. ఆయన్తో నేను చాలా విషయాలు మాట్టాడాలి." అంటు సిద్దయ్య బయల్దేరాడు.

బస్సు ఏడున్నర గంటలకల్లా థియేటర్‌కు చేసింది గోపాల్రావ్ మణి వెళ్లేసరికి వాళ్ల సీట్లలో ఎవరో కూర్చున్నారు. ఇదేమిటంటే "మీరు రారనుకున్నాం. పోయిందేముంది! మీరిక్కడ కూర్చోండి" అంటూ తీసుకువెళ్లి మరోచోట కూర్చోబెట్టారు. ముందరగా చేసుకున్న ప్లానింగ్ అంతా ఆర్గనైజర్స్‌కి వ్యర్థం అయింది.

"ఎందుకిల్లా ఇష్టమొచ్చినట్టు కూర్చోబెడుతున్నారు?" అని అడిగాడు గోపాల్రావ్ ఓ స్వచ్ఛంద సేవకుడిని

"ఊళ్లో పెద్దలు ఇన్విటేషన్‌కి అయిదుగురు చొప్పున అతిథుల్ని పట్టుకువచ్చారు ఈ థియేటర్లో అంతమందికి చోటు లేదు వచ్చినవాళ్లని పొమ్మనడం ఎల్లా? అందుకని ఇల్లా సర్దుతున్నాం." అన్నాడతను

"వాళ్లల్లా ఎందుకు తెస్తారు?"

"ఆర్గనైజర్స్‌లో కొందరు ఫరవాలేదు అందర్నీ తీసుకురండి, మే మేదో విధంగా సర్దేస్తాం అంటూ భరోసా ఇస్తారు."

గోపాల్రావ్‌కి తను సిద్దయ్యని తీసుకురాకుండా ఉండాల్సింది అనుకున్నాడు. ఆ మాటే మణితో అన్నాడు.

"ఇంతమందిలో మా నాన్నొక్కడే మీకు అలుసుగా దొరికాడు. మా నాన్నొక్కడూ మానేస్తే వీళ్ల ప్రాబ్లెమ్ సాల్వ్ అయ్యేదా? అయినా మా నాన్నేం ఇంకా లోపలికి రాలేదుకదా? అయినా థియేటర్లో చోటులేదు. నాన్న గేటు కవతలే ఉన్నాడు చూడండి" అంది మణి. మణి క్కోపం వచ్చింది. గోపాల్రావ్‌కి అర్థమైంది. అందుకని మరింక మాట్లాడకుండా ఉండిపోయాడు. కార్యక్రమం గంట ఆలస్యంగా మొదలైనాకూడా నోరెత్తలేదు. కాని చుట్టుపట్లవాళ్ళు అనుకుంటుంటే కారణం తెల్సుకున్నాడు.

ఆ రోజున కుమారి శర్మ కథక్ నాట్యం చెయ్యబోతోంది. ఆ పిల్లకి తబలా వాయించేవాడు, తల మాసినవాడులాంటి హంగుదారులేకాక నాట్యశ్రీ లాంటి బిరుదులు, విదేశాల్లో వచ్చిన మెడల్స్ ఉన్నాయి. చాలా కాలంగా మంత్రిగారా పిల్ల గజ్జె కట్టినప్పుడు చూడాలని ముచ్చట పడ్తూవచ్చారు. ఎప్పటికప్పుడు పెరిగే ధరలు, పెట్టాల్సిన కంట్రోల్స్, సమ్మెలు, విదేశీ పర్యటనలు మొదలైన వాటితో కుదరలేదు అందుకని ఆయన ఆరునూరైనా ఇందిరాగాంధి ప్రభుత్వం పడిపోయినా ఆ ప్రోగ్రాం చూడ్డానికే నిశ్చయం చేసుకున్నారు అందుకని తను వచ్చేవరకు ప్రోగ్రాం మొదలవకుండా చూడమని సెక్రటరీకి చెప్పారు. మంత్రిగా రంతటివాడే చూద్దామని ముచ్చట పడుతున్నాడంటే ఆ ప్రోగ్రామ్ చాలా బాగుండి ఉండాలని ఆ సెక్రటరీ అనుకుని తన డెప్యుటీతో నేను, మంత్రిగారు ఆ ప్రోగ్రాంకి మా కుటుంబాలతో వస్తున్నామని ఏర్పాట్లు చూడమని చెప్పాడు. ఆ కబురు చివరికి అందిన లా అండ్ ఆర్డర్‌వాళ్ళు, మొత్తం పాతిక మంది ఆ డాన్సు చూడ్డానికి వస్తున్నారని ఏర్పాట్లు చెయ్యమని ఇద్దరు జమాజెట్టీల లాంటి మనుషుల్ని పంపించారు. వాళ్ళు చూసిరమ్మంటే కాల్చివచ్చే రకాలు. అల్లా రెండు మూడు సార్లు కాల్చటం వీళ్ల ఎక్సెస్‌లు గురించి విచారించాలని ప్రతిపక్షంవాళ్లు పట్టుపట్టడం, ఎన్‌క్వైరీలు వెయ్యటం, వాళ్లు వీళ్ళు మోతాదు మించలేదని కమిటెడ్ రిపోర్టులు వ్రాయటం జరిగింది. ఇంతకు వాళ్లిద్దరు చకాచకా అని ఎకాఎకిని స్టేజిమీదకు వెళ్లిపోయి ఎవరూ తెర తీయకుండా తాళ్లు పుచ్చుకుని నిలబడ్డారు.


"ప్రజలు తెర తీయగరాదా" అంటూ పాడటం మొదలుపెట్టారు. "ఇదేదో పాట ఎవర్దో సెంటినరీలో విన్నాం బాగానే ఉంటుంది కాని ఇప్పుడీ మద్రాసీపాట పాడాల్సిన అవసరం లేదు" అంటూ ఆర్గనైజర్స్ కోప్పడ్డారు.

ఎల్లాగైతేనేం ప్రోగ్రాం ఎనిమిదింటికైతే తొమ్మిదయ్యేసరికి మంత్రిగారొచ్చారు. ఆయన్తో వచ్చినవాళ్లు పాతికమంది, థియేటరు బయట కలిసిన సిద్దయ్యతో వెరసి మొత్తం ఇరవైఆరుమంది లోపలికి వచ్చారు. మంత్రిగారు ఎడంవైపు వాళ్లకి, కుడివైపు వాళ్ళకి టూపులేని కార్లో నిలబడి దండాలు పెడ్తూ పోయినట్టు, దండాలు పెట్టుకుంటూ స్టేజి వద్దకు నడిచారు. అక్కడ మొత్తం ఇరవై ఏడు మందికి చోటు లేదు. అందుచేత వీళ్ళకి జమాజెట్టీలకి కలిపి మొత్తం ముఫ్ఫై కుర్చీలు స్టేజిమీదే ఒక పక్కగా వేశారు, ఆర్గనైజర్స్. మంత్రిగారి ఆశీర్వాదంతో కార్యక్రమం మొదలైంది.

కుమారి శర్మ రంగస్థలం మీదకు వచ్చింది. ముందస్తుగా మంత్రిగారికి నమస్కరించింది. ఆపైన ముఖ్యులకి, ఆపైన దేవుడికి, గురువుకి నమస్కారం పెట్టింది. తరువాత మైకు పట్టుకుంది. క్రితంసారి తను విదేశాలు వెళ్లినప్పుడు, వెళ్లడానికి క్లియరెన్సు బాధలు తిరిగి రావటానికి కస్టమ్స్ బాధలు చాలా పడ్డానని చెప్పి మరో రెండు నెలల్లో తను తిరిగి విదేశాలు వెళ్లదల్చుకున్న విషయం చెప్పి ఆ విషయంలో మంత్రిగారు సహాయం చెయ్యాలని కోరింది.

యువతరం

నందిగామ కె. వి. ఆర్. కాలేజీ విద్యార్థి సంఘం కార్యదర్శి మహమ్మద్ ఆలీకి, సామాజిక వికాసం కలిగించే యితివృత్తం గల చలన చిత్రాలంటేనే యిష్టం. 'మరుపురాని మనిషి' సినిమా నచ్చింది. విద్యార్థి నాయకుడు కనుక ఆదర్శప్రాయంగా వుండాలనే ప్రయత్నం చేస్తుంటాడు. చురుకుగా కలుపుగోలుగా, పదిమంది పెద్దవాళ్లతోను పరిచయాలు చేసుకొని మాట్లాడాలని ఉబలాటపడే ఈ యువకునికి మంత్రులను చూసే అవకాశం చాలాసార్లు కలిగిందికాని — మహా



నాయకులను చూడాలనిపిస్తుందని చెప్పాడు.

మహమ్మదాలీ రూపాయికి చిల్లర దొరకడం మహాకష్టమైన యీ కాలంలో చిల్లర కావాలంటే దగ్గర్లో గల 'స్టాల్'కు పోయి వార్తాపత్రిక కొంటానని చెప్పాడు. పత్రికల్లో యీ దేశంలో వివిధ ప్రాంతాలలో ప్రజలు ఏవిధంగా బ్రతుకుతున్నారు అన్న అంశానికి సంబంధించిన విశేషాలను మొదట చదువుతాడు గ్రంథాలయానికి లైబ్రరీలకి వెళ్లటం అలవాటుంది. జాతి చరిత్ర సంస్కృతి పీటికి చెందిన గ్రంథాలు, మామూలు నవలలు రెండు రకాలు చదువుతాడు వేష భాషలలో సీదా సాదాగా కనపడే ఈ యువజన నాయకుడు ఊర్వశి శారదని చూశాడు. సినిమా 'స్టార్స్'ని చూసి వారి అనుభవాలు కొన్ని వాళ్ల నోటివెంట వినాలనుంటుందిట!

సైకిల్ అలవాటుంది. వాళ్ల కాలేజీలో పెద్ద మైదానం వుంది. క్రికెట్ బాడ్‌మింటన్ లాంటి ఆటలు ఆడేందుకు అవకాశం కల్పించుకునే ప్రయత్నం చేసే 'ఆలీ'కి "యిన్‌డోర్ గేమ్స్" అయిన చదరంగం క్యారమ్స్ అంటే యిష్టం "చదరంగం జాతీయక్రీడ అని భావిస్తున్నాను" అన్నాడు. అమ్మాయిలను అబ్బాయిలను కూడా సోదరభావంతో స్నేహ వాత్సల్యంతో చూస్తాను అన్నాడు మహమ్మద్ ఆలీ. బుకింగ్ ఆఫీసుల వద్ద క్యూలో నిలబడటం నామోషి అనుకోడు సత్య హరిశ్చంద్రుడంటే యిష్టమేనా? అంటే ఆయన పుట్టిన యీ దేశంలో పుట్టినందుకు గర్విస్తాను అన్నాడు. ఆహారపు అలవాట్లు మార్చుకొంటే తిండిగింజల కొరత తీరుతుంది అన్న మాటలో యేదైనా సత్యముంటే — వరి అన్నానికి బదులు గోధుమ అన్నం లేదా రొట్టెలుమాత్రమే గాదు, మన దేశంలో పండే యితర కాయధాన్యాలేవైనాసరే తింటాను అన్నాడు. అధిక ధరలకు రెండు కారణాలున్నాయి యీ కాలేజీ సంఘ నాయకుని దృష్టిలో. (1) ప్రభుత్వ విధానాలు, (2) స్వార్థపరుల దొంగ మార్కెట్ నిల్వలు—మంచి అలవాట్లు సత్ ప్రవర్తన, యువజన జీవితంలో ఎంత విలువైనవో గ్రహించినట్లు కనపడుతున్న ఈ యువకునికి మంచి భవిష్యత్ నాకాంక్షించుతున్నాను.

[వీ రా జీ]

సినిమా

(26 వ పేజీ తరువాయి)

సత్యచిత్రలో అవార్డు విన్నర్స్

"తాసిల్దారుగారి అమ్మాయి" చిత్రాన్ని నిర్మించిన సత్యచిత్ర నిర్మాతలను గిరి రోడ్డులోని వారి ఆఫీసులో కలిశాను ఆఫీసు గదిలో కాశీనాధుని విశ్వనాథ్‌గారు, ముళ్లపూడిగారు కనిపించారు. వీరిద్దరూ అవార్డు విన్నర్సు మరొక 'విజేత' శోభన్‌బాబు కథానాయకుడు

సత్యచిత్ర యొక్క షూటింగు కార్యక్రమం ఆగస్టునుండి ఆరంభమవుతుంది అని సత్యనారాయణ, సూర్యనారాయణగార్లు చెప్పారు

జాక్‌పాట్‌ను దక్కించుకోవాలన్న కోర్కె వుండబట్టే, యింతకాలం ఆగారేమో అనిపిస్తుంది

విశ్వనాథ్ కథకు మూడు భాషల్లో డిమాండ్

విఖ్యాత దర్శకుడు విశ్వనాథ్‌గారి అపూర్వ సృష్టి "ఓ సీత కథ"కు మూడు భాషల్లో నిర్మాణ యోగ్యత లభించింది తమిళం, కేరళం, కన్నడం భాషలలో చిత్ర నిర్మాణం మొదలైంది

హిందీ హక్కుల కోసం పోటీలు పడుతున్నారు కూడా

కృష్ణకు మెరుగైన చిత్రాలు

నాకు తెలిసి అయిదు వున్నాయి ప్రసన్నలక్ష్మి పిక్చర్స్ వారి "కొత్త కాపురం", రవి కళా మందిర్ వారి 'గాజుల కిష్టయ్య' మల్లికార్జునరావుగారి "రక్తసంబంధాలు", [illegible]గారి "చీకటి వెలుగులు", వెంకటరమణా పిక్చర్స్ వారి "జన్మ జన్మల బంధం"



పైన పేర్కొన్న అయిదింటిలో, ఏ ఒక్కటి మరొక్క పాత్రతో సంబంధం లేనిది అవడంచేత, ప్రతి పాత్ర ప్రత్యేకతను గొనియుండడంచేత, అయిదు చిత్రాలు ప్రజలను ఆకర్షించగలవని, కృష్ణ నటనకు ప్రశంసలు లభించగలవని నమ్ముతున్నాను

కొత్తకాపురానికి పి చంద్రశేఖరరెడ్డి, గాజుల కిష్టయ్యకు ఆదుర్తి సుబ్బారావు, రక్తసంబంధాలుకు మల్లికార్జునరావు, చీకటి వెలుగులుకు కె ఎస్ ప్రకాశరావు, జన్మ జన్మల బంధంకు పి సి రెడ్డి దర్శకులు

కొత్తకాపురంలో భారతి, గాజుల కిష్టయ్యలో కొత్తనటి జరీనా జంటగా నటించారు "చీకటి వెలుగులు, జన్మ జన్మల బంధం" చిత్రాలలో వాణిశ్రీ నాయిక రక్త సంబంధాలుకు మంజుల నాయిక

ఈ అయిదు గాక, పూర్ణిమా పిక్చర్స్ వారి చిత్రం కృష్ణ అంతస్తును అధికం చెయ్యగలదు ఈ చిత్రానికి సి ఎస్ రావు దర్శకుడు మంజుల హీరోయిన్

— శ్రీనివాస్

ఆపైన తబలా అసామి చేసే ప్రతి సవాలుకు ఆమె జవాబిస్తున్నది కథక్ గొప్పతనం గురించి చెప్పింది ఓ అయిదు నిముషాలు నృత్యం జేసింది ఆ పైన తను చేసే సవాల్‌కి తబలా అతను జవాబిస్తుంది ఇల్లా పోటీ పడుతూ మరో అయిదు నిముషాలు నాట్యం చేసింది ఈ విధంగా మొత్తం రెండు గంటల సమయంలో ఉపన్యాసాలు నలభై అయిదు నిముషాలు, దండుకు గ్రాటా వేయించుకోడం పావుగంట, నాట్యం ఓ గంట కాలాన్ని ఆక్రమించాయి

ఏ విదేశాలు వెళ్లొచ్చిన కళాకారులంతా అక్కడి ప్రేక్షకులకి ఉపోద్ఘాతాలిచ్చి ఆపైన నాట్యం చెయ్యటం అలవాటవుతుంది ఆ అలవాటు వీళ్లిక్కడయినా వచ్చినా మర్చిపోరు దాంతో ప్రేక్షకులకి బోరు కొడుతుంది అందుకనే గోపాలాన్ బోరెత్తిపోయాడు మణికి మాత్రం ఇదే నచ్చింది మైకు ముందరికి ఆ అమ్మాయి వచ్చి ఉపన్యాసం ఇవ్వటం మొదలుపెట్టినప్పుడల్లా తల ఇటూ అటూ తిప్పి ఓసారి నెక్లెస్‌లు, మరో ఉపన్యాసప్పుడు ప్రశాంతిలో చెవుల దుద్దులు, మరోసారి గాజులు ఇల్లా అన్ని రకాల ఫేషన్లు స్టడీ చేసింది

అడవి కాచిన వెన్నెల వృధాపోకుండా దాన్ని చూస్తూ కూర్చున్న సమయంలో గోపన్నతో "ఇవాల్టి ప్రోగ్రాం చాలా బాగుంది కదా!" అని అడిగింది

"అయిపోయినదా? బోర్ అవుతున్నదా?" అని అడిగాడు గోపన్న మణి జవాబు చెప్పలేదు "ఫీ పొండి!" అంది వాణిశ్రీలాగా

కాన్ఫరెన్సుల తిరునాళ్లు

చివరి రోజు

కాన్ఫరెన్సు చివరి రోజున గోపాలావు వెళ్లేసరికి సెషన్ అరగంట ఆలస్యంగా మొదలవుతుందని తెల్సింది పొద్దున్న లేడీస్ కండక్టెడ్ షాపింగ్ చెయ్యటానికి ఏర్పాట్లు చేస్తున్నారు కాన్ఫరెన్స్ బస్సులలో గైడ్సు తీసుకువెళ్తారని చెప్పారు

ఆడవాళ్ల వెంట మొగవారు కూడా వెళ్ల ఎచ్చునవడంతో, గుంటూరు సత్యనారాయణరాజు వగైరా మొగవాళ్ల స్వంతానికి ఆడవాళ్లు లేనివాళ్లు కూడా అర్జెంటుగా పరిచయాలు చేసుకుని భాభీ, బెహన్ అంటూ ఉన్న ఆడవాళ్లతో బయల్దేరారు

మధ్యాహ్నం డెలిగేట్స్‌కి ఊళ్లో ఉన్న లాబొరేటరీస్‌కి విజిట్స్ ఏర్పాటు చేసారు పొద్దున్నతో సైంటిఫిక్ సెషన్స్ పూర్తవుతాయి ఆ మర్నాడు కూడా ఉండేవాళ్లకోసం ఋషికేశం, హరిద్వారం వెళ్లే ఏర్పాట్లు చేసారు ఆ రోజు పొద్దున్నకి ఉన్న పది పేపర్ల రచయితల్లో నాలుగు పేపర్ల రచయితలే కాన్ఫరెన్సుకు వచ్చారు వాళ్ళు మొత్తం ఏడమంది అందులో గోపాలావ్ ఉన్నాడు ఆనాటి కార్యక్రమాన్ని నడిపించటానికి మాథేశ్వర్‌ని ఎన్నుకున్నారు మొత్తం ఎనిమిదిమంది తేలారు మాథేశ్వర్‌కి తనుకూడా షాపింగ్‌కి వెళ్లాలని ఉంది యు ఎస్ ఉద్యోగం వచ్చేటట్టు చూసుకోవాలి అది వచ్చేటట్టే ఉంది కాని ఆ ఉద్యోగం ఇప్పించే మనిషి అమెరికాలో ఉన్న పెళ్లానికి చీర కొనడానికి ఓ బెహన్‌తో వెళ్తున్నాడు మాథేశ్వర్ తన భార్యని కూడా పంపుతున్నాడుగాని, తనుకూడా ఉంటే ఎందుకైనా మంచిదని అతనికి తోస్తోంది

ఆ మాట తోచినప్పుడు మరో మాట తోచడంలేదు

అందుకని సభ ప్రారంభిస్తూ "షాపింగ్‌కి వెళ్లే బస్సులు మరో అరగంటలో బయల్దేరబోతున్నాయి మనం మొత్తం ఎనిమిదిమందిమి ఇక్కడున్నాం మిగిలిన వాళ్లంతా మనల్ని మన కర్మానికి వదిలేసి ఊరుమీద పడ్డారు, పడబోతున్నారు మీలో ఎవరైనా ఇతర్ల పేపర్లు చర్చించదల్చుకుంటే కాయితంమీద ఇప్పుడే రాసివ్వండి" అని మొదలుపెట్టాడు ఎవరూ ఇవ్వలేదు ఎవరికీ ఉత్సాహంగా లేదు "అయితే సభ ముగిసింది ఎందుకంటే మీరు పేపర్లు ప్రెజెంట్ చేసినా డిస్కస్ చెయ్యడానికి ఎవరూ లేరు" అంటూ వ్యాప్తి పలికాడు


బస్సులో మణి పక్కన కూర్చున్న గోపన్న స్వగతం శివాజీగణేశన్ డైలాగు అందుకున్నది "ఎందుకిలా జరిగింది! తను ఈ కాన్ఫరెన్సులో చదవాలని నేను నెల రోజులుగా అన్నం నీళ్లు మాని పేపరు రాసుకొస్తే ఆఖరికి వినే నాథుడే లేకపోయాడు! ఇన్ని వందలమంది ఇన్ని వందలమైళ్లు, ఎన్ని వేల రూపాయలు మొత్తంమీద తగలేస్తూ వచ్చిందెందుకు? ఈ సంతతో అందర్నీ కలుసుకోడానికా? ఈ రోజు కాన్ఫరెన్సులో చదివే పేపర్లకంటే ఆడవాళ్లతో షాపింగే ఇంతముంది సైంటిస్టులకి వచ్చిందా? సైంటిస్టులు ఇంత చవకబారు మనుష్యులా? వీళ్లమీదా దేశం ఇన్ని ఆశలు పెట్టుకున్నది? ఈ కాన్ఫరెన్సుల్లో చర్చలన్నీ నోరున్నవాడిదే రాజ్యం అన్నట్టు జరిగాయి కొళాయి దగ్గర నుంచి నీళ్లు తెచ్చుకోడం కాన్ఫరెన్సులో పేరు తెచ్చుకోడం ఒకటేనా? మన దేశం బాగుపడదా? పడకపోతే నేనే తిరిగి అమెరికా వెళ్లిపోతే పోతే పోతాను" [అయిపోయింది]

ప్రపంచము యొక్క ప్రప్రథమ డెటర్జెంట్ ఉతికే బార్

సూపర్ 777

హెచ్చు తెల్లదనము, తక్కువ ఖర్చులో





సూపర్ 777 ఉతుకు ప్రపంచములో సరిక్రొత్తది! ఇది క్రొత్త ఫార్ములా దీనికి ఎక్కువ బట్టలను ఎక్కువ తెల్లగా, ఎక్కువ సమర్థవంతంగా ఉతికే సామర్థ్యము ఉన్నది—ఉప్పు నీళ్లలో కూడ! దీని ధర మామూలు బార్ సబ్బుల కంటె తక్కువ కూడ!

[ఒక క్రొత్త రకపు ఉతికే బారును వాడడము ప్రారంభించండి—సూపర్ 777 డిటర్జెంట్ ఉతికే బార్!]

shilpi hpma 6A/73 TE

హైదరాబాద్ నోట్‌బుక్

తిరుమల రామచంద్ర

ముక్కలై దొరికినశిల్పం :

గడచిన అక్టోబర్ నెలలో సాలార్‌జంగ్ మ్యూజియంనుంచి అదృశ్యమైపోయిన ఒక కాంస్య విగ్రహం—ఒక ఏనుగును రెండుపులులు ఘుట్టడిస్తున్నట్లున్నది ముక్కలైనా, దొరికినందుకు పోలీసు శాఖను ప్రశంసించాలి ఇది కనిపించలేదని మ్యూజియం అధికారులు గడచిన అక్టోబర్ 6 న పోలీసులకు ఫిర్యాదు చేశారు ఈ విగ్రహం ముక్కలుగా ఒక తుక్కు సామగ్రి వర్తకుని వద్ద కనిపించింది ఆరాతీయగా దానిని మ్యూజియం చౌకీదారు ఘులాం కబీర్‌ఖాన్ అమ్మినట్టు తెలిసింది. అతనిని పోలీసులు మార్చి 24 న అరెస్టు చేశారు అతడు తప్పు ఒప్పుకొని రు. 144 కు దానిని ముక్కలుచేసి అమ్మివేశానని తెలిపాడు ఏమైనా పోలీసుశాఖను మెచ్చుకోక తప్పదు, కాని, మ్యూజియం అధికారులకు ఒక సూచన చేయకనూ తప్పదు మిలిటరీ గోదాములలో రోజూ సాయంకాలం స్టాక్‌చెకింగ్—వస్తువులు తనిఖీ—వుంటుంది అలాగే మ్యూజియంలోనూ ప్రతి సాయంకాలం వస్తువుల తనిఖీకి కొందరు అధికారులను నియమించడం ఇలాటి అనాహూతాలను తగ్గించవచ్చు

చరిత్ర భీష్ముడు వెంకటరంగయ్య :

87 సంవత్సరాలు గడిచి మగ్గమైపక్కమీదే వున్నా, పడుకొనే భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రను తెలుగులో వ్రాస్తున్న చరిత్రకర భీష్ములు, పద్మభూషణ శ్రీ మామిడిపూడి వెంకటరంగయ్యగారినుంచి ఇప్పటి చలచిత్తులైన యువకులు ఎంతో నేర్చుకోవలసి ఉంది ఎంత వోపిక! ఎంత నిబ్బరం ఆయనకు ఒకరికి డిక్‌టేషన్‌చెప్పే అలవాటులేదు ఆరుగంటల సేపు పుస్తకాలు చదివి, మూడు గంటలు వ్రాస్తారు వారు వ్రాస్తున్న చరిత్ర మూడు భాగాలు మొదటి భాగం ప్రచురించారు అది కుంపిణీకాలం పరిణామాలు వివరించే ఘట్టం ప్రస్తుతం రెండవ భాగంలో 1856 నుంచి 1919 వరకు గాంధీజీ నాయకత్వం వహించేవరకుపరిణామాలు వర్ణిస్తున్నారు ఇంత దాకా 1911 వరకు అనగా వందేమాతరం ఉద్యమం వరకు పూర్తి చేశారు. సాత్త్విక నిరోధమనేది అరవిందుని తత్త్వం దానిని గాంధియే అనుసరించారు జాతీయతత్త్వం ఆంగ్ల పరిపాలనలో ఆసేతు హిమాచలం ఎలా విస్తరించిందన్నది చాల వివరించారు "భగవంతుడు దయదలిస్తే మూడవ భాగమూ పూర్తిచేస్తాను" అన్నారు

మంత్రి శ్రీ బసిరెడ్డి సలహా :

పరిశ్రమ శాఖా మంత్రి శ్రీ పి బసిరెడ్డి ఏప్రిల్ 8వ తేదీన ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల సమాఖ్య సమావేశం అధ్యక్ష పీఠం నుంచి ప్రసంగిస్తూ, పరిశ్రమలు తమ ఉత్పత్తి శక్తిని సంపూర్ణంగా వినియోగించాలని సలహా యిస్తూ, ఇలాటి వాతావరణం కల్పించడానికి ప్రభుత్వం తగిన శ్రద్ధ తీసుకుంటున్నదని అన్నారు పరిశ్రమాభివృద్ధి లేనిదే రాష్ట్ర సమైక్యం జరుగదు భావసమైక్యం బలపడడానికి తెలుగు దేశంలోని నాలుగుచెరగులూ పూర్తిగ పరిశ్రమలతో వికసించడం అవసరం కనుక, ప్రభుత్వం ఆయా పరిశ్రమల అవసరాలను, సమస్యలను తెలుసుకుని, వాటి పరిహారానికి ప్రయత్నించడం,తన యంత్రాంగాన్ని పూర్తిగా వినియోగించడం అవసరం.

సామాన్యుని సణుగుడు

పాలకై పంచదారకై కిలో అక్కొళ్లకై 'కై' మోడ్చి క్యూలోన నిల్చు జనులు "వయోజనులు" అన్నాడు 'కవి' వీళ్లే 'వోటు' వేయటానికీ, క్యూలో నుంచుంటారు వీళ్లే పోస్టాఫీసుల్లో "కార్డు" కొనటానికి, "మణియార్డర్" కట్టడానికి, క్యూలో నిల్చుంటారు రైల్వేస్టేషన్‌లో టిక్కెట్ కొనుక్కుందికీ క్యూలో నిలబడతారు టిక్కెట్ కొనుక్కొని రైలెక్కటానికి టిక్కెట్ కలెక్టర్‌ని 'బాబ్బాబూ!" అంటూ బ్రతిమాలేదీ యీ జనమే సహకార రంగంలో పంపిణీ చేసే పదార్థాల కోసం, యీ జనమే, కార్డు సంచీ పట్టుకొని అక్కడున్న గుమాస్తాలచేత "లేదు పోవయ్య!" "రేపు రావయ్యా" అని చీవాట్లు తింటుంటారు సిద్ధాంతం చాలా గొప్పది మన దేశ చరిత్ర సంస్కృతి మన దేశానికి దాస్యాన్ని బాపి, స్వతంత్రం యిచ్చిన వాళ్లూ, చాలా గొప్ప వాళ్లు వాళ్ల వారసులు గద్దెమీదున్న వాళ్లూ యింకా గొప్పవారు బియ్యం, పంచదార, పాలు, గోధుమలు, వొళ్లు తోముకునే సబ్బు ముక్క, అన్నీ క్యూలో నిలబడి, బ్రతిమాలి తెచ్చుకొనే స్థితికి జనాన్ని తెచ్చింది వాళ్లే రైల్వేస్టేషన్‌లో "రైలెళ్లిపోతుంది బాబ్బాబూ!" అంటే తప్ప టిక్కెట్ ముక్క పారేయని గుమస్తాకి, పోస్టాఫీసులో పావుగంట ముందే "క్లోజ్" చేశాం యిక "అమ్మం" "యిక కట్టుకోం" అనే గుమాస్తాకి కోఆపరేటివ్ స్టోర్స్‌లో 'ఐదున్నరకే అమ్మకాలు బంద్ చేశాం లకవుంట్‌లు చూసుకోవాలి' అన్న గుమాస్తాకి కూడా, సరుకులు, టిక్కెట్‌లు, కార్డులు యివన్నీ చెల్లకపోయినా, నెలాఖరున జీతాలు ముట్టుతాయి అలా జీతాలందని దుకాణాలే యివైతే మధ్యతరగతి జనులు డబ్బులిచ్చి "బాబ్బాబూ' అంటూ ప్రతిచోటా బ్రతిమాలనక్కర్లేదు!

'రైల్వే'కి నష్టమొస్తే జీతాలు తగ్గించరు జనం మీద సుంకాలు వేస్తారు మిగతావి అంతే ప్రయివేటు సర్వీసులో బస్సులుంటే, ఆర్ టి సి లో చిల్లర డబ్బులుంచుకొనే కండక్టర్‌లను బ్రతిమాలి ఎవ్వడూ ప్రయాణం చేయడు ప్రక్కనున్న ప్రయివేట్ బస్సులో వెళ్తాడు రైల్వేలు గవర్నమెంట్ వారివే కనుక, డబ్బులిచ్చి బ్రతిమాల్తాడు వయోజనుడు పంచదార అంతా "సూపర్" మార్కెట్‌లోనే వుంది కనుక చచ్చినట్లు వాళ్లదగ్గరే కొనాలి కనక, 'పలుకుబడి' 'కాకా' 'లంచం' యిత్యాది అన్ని అస్త్రాలు ప్రయోగించి తనకు జన్మహక్కుగా రావాల్సిన కోటాని దయాధర్మ భిక్షగా కొనుక్కుంటాడు వయోజనుడు ఎందుకంటే ప్రజాస్వామ్యం కోసం వయోజనుడు "వోటు" వేశాడు. ప్రతిదానికి కేవలం ప్రభుత్వంవారి చౌక డిపోల్లో పడిగాపులుపడి, 'లేదు పొమ్మని' పించుకుంటూ వుండే సామాన్యుడికి అక్కడేమీ వుచితంగా యివ్వరే!? సరుకులు కొనగా రావాల్సిన బాకీ చిల్లర కూడా లేదంటారు పైకం తీసుకొని ఎక్కడో అక్కడ పొట్ట తిప్పలు పడితేనేగాని యీ క్యూల్లో నిలబడటానికి నాలుగు రాళ్లురావు మరి జీవితంలో పగలంతా యీ 'చౌక' డిపోల్లోనే నిలబడితే ఉద్యోగవృక్షలు చెల్లించాల్సిన ఖరీదెంతో ఏ షరాబుకైనా, ప్రజాస్వామ్య నాయకుడికైనా తెలుసా అంట? లేక రాత్రులు పనిచేసి పగలు క్యూలో రేషన్ కొనుక్కోవాలా? అంట! ●

దీక్షితార్ ద్విశత వార్షికోత్సవం

నటరాజ సాంస్కృతిక సమితి, సనత్‌నగర్ సాంస్కృతిక సంఘం యాజమాన్యాన మార్చి చివరి వారంలో కళాభవన్‌లో జరిగిన కర్ణాట సంగీత త్రిమూర్తులలో ఒకరయిన ముత్తుస్వామిదీక్షితార్ ద్విశతవార్షికోత్సవములో శ్రీ మంచాల జనార్దనరావు దీక్షితార్ గొప్పతనాన్ని వివరించారు దీక్షితార్ ఏయే సందర్భాలలో తమ కృతులు రచించినదీ, త్రిమూర్తులలో ఒక్కరుగా ఆయన ఎలా మాన్యత పొందినదీ వివరించి, కృతులను పాడారు


గర్భిణులకు పౌష్టికాహారం

సంఘ సంక్షేమ శాఖా కార్యదర్శి శ్రీ ఎం ఏ హలీం అధ్యక్షతన ఏప్రిల్ 1వ తేదీన జరిగిన పౌష్టికాహార విషయ గోష్ఠిలో "గర్భిణులకు శిశువులకు పౌష్టికాహారం అవసరమని అందరూ గుర్తించినా, పౌష్టికాహారం సరఫరాకు తీవ్రమయిన కృషి జరగడం లేదు పంచవర్ష ప్రణాళిక కేటాయింపులలో కోతవల్ల పౌష్టికాహారం సరఫరాలో మరింత లోటు కలిగింది" అనే సభ్యులందరూ ఏకగ్రీవముగా అభిప్రాయపడ్డారు పసిపాపలు పెరగడానికి అవసరమైన విటమినులు, మాంసకృత్తులు, ఇతరపదార్థములు తక్కువగా ఉండడం వల్ల నష్టమని, ఈ విషయంలో తగిన శ్రద్ధ తీసుకోవాలని పలువురు ప్రసంగించారు జాతీయ పౌష్టికాహార సంస్థకు సంబంధించిన డాక్టర్ లీలా అయ్యంగార్, డాక్టర్ మాలతీ దామోదరన్ పుష్టికర ఆహారం గురించి పరిశోధన వ్యాసాలు సోదాహరణంగా చదివారు, మహిళా సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టరు కృష్ణకుమారి పౌష్టికాహార పథకం అమలుపరచడంలోని సాధకబాధకాలను చర్చించారు

హైదరాబాద్ నోట్ బుక్

ఉపశ్రుతి.

"వర్ణాంతర వివాహాలు చేసుకున్న వారి పిల్లలు తలిదండ్రుల వర్ణంలో దేనినైనా స్వీకరించవచ్చునని ప్రభుత్వం నిర్ణయించింది చూచారా? అన్నాను ఒకరితో "అయ్యా, నేను లలాటి దేమీ లేక ఏదైనా మంచి ఉద్యోగం వస్తే, ఇప్పటి వర్ణాన్ని ఏడు తరాల వరకు వదులుకోడానికి సిద్ధం" అన్నాడు ఆయన ●



తాళి కట్టిన దొంగలు

యస్. కాశీవిశ్వనాధం

''చుక్కమ్మ కోరుకోవాలేగాని చుక్కల్లోని చందమామనైనా తెచ్చి ఆమె కొప్పులో ముడవగలడు రాజయ్య''

''చుక్కమ్మకి సంతోషం కలుగుతాదంటే సింహంనోట్లో బుర్రదూర్చగలడు రాజయ్య''

రాజయ్యకి చుక్కమ్మ మీదున్నంత మక్కువ బహుశా ముంతాజ్ మీద షాజహాన్‌కి గూడా వుండదేమో!'' నని ఆ గ్రామంలో కొంతమంది చరిత్ర చదువుకున్న వారి అనుమానం కానీ, చుక్కమ్మ దుకాణంలోని సారా కష్టమర్సుకా అనుమానం లేదు. చుక్కమ్మ అడిగితే తన గుండెను కోసి పింగాణి ప్లేట్లో పెట్టి యిచ్చేస్తాడు రాజయ్య అని వారికో గట్టి నమ్మకం. బలానికి ఏనుగు, పౌరుషానికి పులి, మాయకి నక్క విశ్వాసానికి కుక్క [ఇవన్నీ చుక్కమ్మ అభిప్రాయాలే] అయిన రాజయ్య 'ఆసమయంలో' ఎందుకలా చేవచచ్చి వూరుకున్నాడో అక్కడున్న వారెవరికీ అర్ధంకాలేదు.

ద్రౌపది కేశపాశాలు దుశ్శాసనుని వ్రేళ్లల్లో చిక్కుకున్నప్పుడు ద్రౌపది కళ్లలో మెరిసిన ఎరుపులాంటి మెరుపు—రాజమ్మ కళ్లు కక్కిన ఎరుపు ముందు తలఒంచిన దారుణ సమయం ఏళ్లతరబడి జాగ్రత్తగా పెంచుకొచ్చిన చుక్కమ్మ పరువు టపీమని బద్దలై ముక్కలు చెక్కలైన భయంకర ఘడియలవి.

అసలేం జరిగిందంటే...

ఐకమత్యం కొరవడిన భారతీయుల్ని బ్రిటీష్‌వాడొచ్చి కాలికింద అణిచిపెట్టి ఏక చక్రాధిపత్యంగా దేశాన్నే ఏలినట్టు, ఆవూళ్లో వున్న చిల్లర మల్లర సారాదుకాణాల్ని ఒక్క దెబ్బతో మూయించి కేవలం తన దుకాణాన్నే చక్రవర్తి దుకాణంగా ప్రకటించి సారా సామ్రాజ్యాన్ని చుక్కమ్మ ఏలుతున్న రోజుల్లో— ఆవిడ దుకాణం ఎదుట మరో సారా దుకాణం వెలిసింది. దాంతో తనకు ఎదురుచెప్పిన వ్యక్తిని 'డిక్టేటరు' చూసినట్టు 'డర్టీ'గా చూసింది. అంతేకాదు, కొత్తగా వెలిసిన దుకాణం మీద మకిరిపట్టిన తన మాజీ మొగుడు వెంకటేసు కన్పించేసరికి ఆమెకళ్లు నిప్పుల బంతుల్లా మెరిసాయి. అతను మెలివేస్తున్న మీసాలు తన గుండెను కోయడానికి నూరిన కత్తుల్లా కనిపించేసరికి చుక్కమ్మ కోపం చుక్కలనంటింది. అతని పక్కనున్న రెండోభార్య రోశమ్మని చూడగానే రోషము, పుక్రోషమూ వచ్చాయి. దాంతో చుక్కమ్మ నిప్పంటించిన తారాజువ్వలా లేచింది. విడిచిపెట్టిన బాణంలా ఎదుటి దుకాణంవైపు పరుగు తీసింది ఆడపులిలా అరచి మగసింహంలా కలబడింది. ఆక్షణంలో ఆమె ముఖంలో, ఒంటిలో ప్రకటితమైన కోపాన్ని చూసి చూపరులంతా ఆమెనరాలు పుటుక్కున తెగిపోతాయని, కళ్లురెండూ 'ఫటేల్'మని పేలిపోతాయనీ అనుకున్నారు.

కానీ, తెగవలసిన నరాలు తనవి కావని, పేలవలసిన కళ్లు గూడా తనవి కావని అవి తప్పకుండా ఎదుటి కొట్టు మాజీ మొగుడు వెంకటేశువి, వాడి యిప్పటి పెళ్లాం రోశమ్మవే అవుతాయని అరిచింది. కానీ, ఆడపులి అరుపులకి మేకలు, గోవులు జడుస్తాయిగాని సింహాలు, ఖడ్గమృగాలు జడవనట్టు వెంకటేశు వీసమెత్తయినా జడవలేదు. రోశమ్మ కనీసం నములుతున్న కారాకిళ్లీ వుమ్మయినా బయటికి వూయలేదు. బాణంలా దూసుకొచ్చిన చుక్కమ్మని బంతిని తన్నినట్టు తన్నాడు వెంకటేశు. జుత్తు పట్టుకొని ఈడ్చాడు. బండబూతులు బండెడు తిట్టేడు. ఇవన్నీకాక ఆఖర్న ''నీ దిక్కున్నోడితో చెప్పుకో—ఫో'' అన్నాడు.

అదిగో ఆ సమయంలో ఆ దృశ్యాన్ని చూసిన జనానికి ఏమనిపించిందంటే ద్రౌపదిని అవమానించిన దుశ్శాసనుడ్ని భీముడు చెండాడినట్టు, వెంకటేశుని రాజయ్య చెండాడుతాడనుకున్నారు. అక్కడ నెత్తుటేళ్లు పారుతాయని భయపడ్డారు — కానీ, వాళ్ల వూహాలు తారుమారయ్యాయి.

రాజయ్య చూడ్డమైతే అంతా చూసాడు. కానీ, కళ్లు వుండీ కబోదిలా, బలంవుండీ గూడా పిరికివాడిలా వుండిపోయేడు.

వెంకటేశుతన్నిన తన్నులు, కొట్టిన దెబ్బలు చుక్కమ్మ శరీరాన్నే బాధించాయి — కానీ, ఆ సమయంలో రాజయ్య వహించిన దారుణమైన మౌనం ఆమె మనసుని కత్తులతో కోసింది. అందుకే చెదిరిన జుత్తుతో, కరిగిన బొట్టుతో, చిరిగిన చీరతో, నిప్పులుకక్కే కళ్లతో, వణుకుతున్న శరీరంతో, బుసలుకొట్టే స్వరంతో, ఫెళ్లుమంటున్న ఎండలో సూర్యుడి కెదురుగా నిలబడి సూర్యుడి కంటె ఎర్రగా, వెర్రిగా మండుతూ యిదిగో యిలా అంది.


''రాజయ్య మనిసికాడు. ఆడుత్త నంజి... పాముకి పాలుపోసి పెంచినట్టు ఈడికి సారా పోసి పెంచేను. పొణ్ణం పొద్దంటే కోడి కూరలు తినిపించేను నా వొళ్లప్పగించేను. ఈడికి ఎట్టిన తిండేగాని అదిగో ఆ వూర కుక్క కెట్టుంటే, ఈ ఎంకటేశు గాడు నాకింత అగుమానం చేసినందుకు ఆడి కండ కెక్కలాగిస్సి ఆడి పేగులు తెంపి నా మెడలో

దండనును. కానిదు మసినకాదు కుక్కా కాదు. ఈ ఎంకటేశు గోడు, ఆడికాడ్ల కాణీ కంచానికి, అర్ధణా మంచానికి చేరిన ముండ రోశమ్మ కలి్ నామీద కత్తిగట్టి నా కొట్టెదుట మరో కొట్టు 'ఓపెనింగ్' చేసేరు. ఈవూరి పెజానీకాని కంతా తెలు). ఈవూరి ంగతగోరి దగ్గిర్నించి బారి కోడి వరకు నా కొట్లోని సారా తాగుతారు. ఎంకటరాజాగారి కాణ్ణించి ఒచ్చినసంతులు గోరి, వరకు నా కొట్లో మాంసవే తింటారు. అంటేత క్కడ మరో కొట్టు లెగ్గాడడు. లెగిస్తే నా వొప్పకోను. న్యాయం సెకారం అడగడని కెలేను. అన్యాయంగా దెబ్బలు తిన్నాను. నేనే పతివ్రాతనైతే, వేనేగనక సిమ్మాద్రప్పన్న ం తురాలినైతే, నన్నుకొట్టిన ఎంకటేశుగోడు యిప్యాల్టిన్ంచి స్సరీగా మూడో రోజు నాటికి గట్టిగల్సిపోవాల,మట్టిగల్సి పోవాల మట్టిగల్సి పోవాల''—అంటూ పళ్లు పటపటలాడిస్తూ, నేలమీదనున్న మట్టితీసి గాల్లో ఎగరేసింది.

జనం వెళ్లిపోయేరు. సూర్యుడు చల్లబడ్డాడు. కాని చుక్కమ్మ చల్లబడలేదు. ,బగబ మూడుగా 'సులసారా ఎత్తిన గ్లాసు దించకుండా తాగని పిక్క మిద పడిపోయింది.

ఇప్పుడు చుక్కమ్మ నిద్రపోతోంది గాబట్టి యిప్పుడే ఆమె గతం గురించి గబగబ చెప్పెయ్యాలి. వారూ వీరూ చెప్పిందాన్నికలిపి, ఖచ్చితమైన నిజాన్ని తయారుచేసి, చెప్తున్నానిదంతా.

మోహిని అమృతం పంచడం కోసమే పుట్టినట్టు, చుక్కమ్మ కేవలం సారా అమ్మడం కోసమే పుట్టిందన్నాట్ట ఆ వూరి మున్సబో సారి. అయితే మోహినికి వున్న పక్షపాతబుద్ధి చుక్కమ్మకి లేదు. తన దుకాణానికొచ్చిన వారందరికీ ఒక్కలాగానే సారాకొల్చి యిచ్చింది. తండ్రి అప్పజెప్పిన అణాకాణీ వ్యాపారానికి తన తెలివితేటలు జోడించి పదింతలు పెంచిందట. ఆమె వ్యాపారం మర్రి వృక్షంలా విస్తరించి ఎంతో మంది సారాకూలీలకు వుపాధిని కలిగించింది ఆమెఅందం సామాన్యమయిందేం కాదు. దేవుడి మెప్పుకోసం దేవతలు ప్రత్యేకించి తయారుచేసి ప్రెజెంట్ చేసిన పాలరాతి బొమ్మ—చుక్కమ్మ అని ఆ వూరికొచ్చిన లైటో భజనదాసు భద్రాచలం ఓ సారి సారా తాగుతూ అన్నాట్ట. ఆమె ఎయిసుల ఎట పిటలాడుతున్నపుడు, ఆమెలోని కోర్కెలు బుసలు కొడుతున్నప్పుడు. వయసుకి వలపన్ని, కోర్కెలకు నాగస్వరంవూది మనిషిని మచ్చిక చేసుకుని—తర్వాత 'మొగుడు' స్థానంలోకి ప్రవేశించినవాడు వెంకటేశ్వర్లే! అయితే ఆమెకు పెళ్లయినా, ఆమె దుకాణానికొచ్చిన సారా కస్టమర్సుకి ఆమె అందమైనముఖం. ఎత్తైన గుండెలు మాత్రమే గుర్తుండేవటగాని ఆ గుండెల మీద వ్రేళ్లాడుతున్న తాళిబొట్టు మాత్రం గుర్తుండేది కాదట చుక్కమ్మ సారా అమ్మి అమ్మి చివరకి తనే 'సారా'గా మారిపోయిందట. ఆమెను చూస్తుంటేనే సారా తాగినంత మైకం ఆవరించడం వల్ల, ఆమె కోసం కొంతమంది దీపంచుట్టూ పురుగుల్లా తిరిగేవారట. అయితే దీపం చుట్టూ తిరిగే పురుగులు, చూసేవారికి ఇబ్బంది కలిగించినా, దీపాన్ని మాత్రం ఏమీ చెయ్యలేనట్టు. పురుగుల్లాంటిపురుషులు వెంకటేశుకి కోపం తెప్పించినా చుక్కమ్మనేం చేయలేని పోయేవారట. అలా తనకోసం వచ్చినవారు ఎక్కువవటంతో, మొదట్లో గూట్లోక



దీపంలా గుడ్డిగా వెలిగే చుక్కమ్మ వ్యాపారం, క్రమంగా లక్షవాల్టుల విద్యుద్దీపంలా మెరవ సాగిందట. ఆమెగల్లా పెట్టె బరువు పెరిగే సరికి కొంతమంది పోకిరీ మనుషులు చొరవ చేసుకుని పాలకుండని పాములుచుట్టేసినట్టు ఆమెను చుట్టుముట్టేరట.

తేలుకుట్టిన దొంగలు

అంతట వెంకటేశ్వర్లు వేడెక్కిపోయి పాముల్ని తగిలెయ్యబోయాడు కానీ ఆ పాములు అతనిమీద బుసకొట్టే సరికి అతని మనసు పుటుక్కుమని తిరిగిపోయి యిలా అన్నాట్ట "చుక్కమ్మా, నీకీ బుద్ధి మంచిది గాదు మొగుడంటూ ఒకణ్ణి నేనుండగా, మరొకల్తో మరోలా నడుసుకోడం నాయంకాదు" అని అన్నప్పటికి ఆమె నన్ను కాదన్నట్టుగా వూరుకుందిట దాంతో మరీ రెచ్చిపోయి "ఛీ త్తి రేకి, సారాతాగిన

అడదాన్నైనా నమ్మొచ్చును గాని సారాగా మారిపోయి, సానిఆట లాడేదాన్ని మాత్రం నమ్మగూడదని'' తిట్టి తిట్టి, ఓ చిక్కటి చీకటివేళ ఆమె ఒంటిమీదున్న నగలన్నీ నిలువుదోపిడీ చేసేసి పరారై పోయాడట.

'మొగుడు పోతే మరో మొగుడు రావొచ్చు గాని, నగలుపోతే మళ్లీ నగలు రావు కదా''ని చుక్కమ్మ నాల్రోజులపాటు 'నగ'లేడ్పులు ఏడ్చిందట ఆమె కళ్లు గండికొట్టిన చెరువుల్లా పుష్కలంగా నీరుకార్చి, ఆ తర్వాత సెలయేటి పాయల్లాగ మెల్లిగా సన్నగా నీరు కార్చడం ప్రారంభించాయి అలా ఏడుస్తున్న రోజుల్లోనే రాజయ్య తారసిల్లాడట.

రాజయ్య వచ్చిందగ్గర్నుంచీ కథ నాకు తెలుసుగాబట్టి 'అట' 'అట'అన్నపదాలు తీసేసి తిన్నగా, యదార్థంగా కథ చెప్పుకొచ్చేస్తాను. రాజయ్య కండలు ఆమె కళ్లకిపూలదండల్లాగ, అతని ముఖం సాయంసంధ్యలో మెరిసే సూర్య బింబంలా ఎర్రగా కన్పించాయి. మొత్తమ్మీద తను రాజ్యభ్రష్టుడయిన రాజుగార్లాకాక, రాజ వర్చస్సుతో పుట్టిన సామాన్యుడిలా కన్పిం చాడు తెల్లారి లేనాక తన వ్యాపారం మాయ గాళ్ల తోటి, మందుగాళ్లతోటీ ముడిపడి వుంటుంది గాబట్టి రాజయ్యలాటివాడి రక్షణ తనకవసరమని గ్రహించి రాజయ్యకి తన చూపుల బాణాన్ని వదిలింది చుక్కమ్మ రాముడి బాణానికి చావని జీవుడు వుంటే వుండొచ్చునేమో గాని-చుక్కమ్మ చూపుల బాణానికి లొంగని సరసుడు, పురుషుడు వుండరుగాక వుండరని నిరూపిస్తూ రాజులాటి రాజయ్య ఆమెకు, ఆమె వ్యాపారానికి రక్షక భటుడై పోయాడు.

రాణీగారి మొగుడు రాణీగారి మొగుడే అవుతాడుగాని రాజుమాత్రం అవడన్నట్టు చుక్కమ్మ మొగుడు, వ్యాపారానికి షావుకారవ లేదు సారామోసే కూలీల మీద పెత్తనం చెయ్యడం, స్వయంగా దగ్గరుండి బట్టీ సారా మోయించుకురావడం లాంటి ముఖ్యమైన పనులు మాత్రం చేస్తున్నాడు. ఇలా వ్యాపారం సాగుతుండగా సాగుతుండగా, చుక్కమ్మ దుకాణం ఎదుట ఎప్పుడో పరారై పోయిన వెంకటేశం, రోశమ్మతో కలిసి ప్రత్యక్ష మయ్యాడు పోటీగా మరో సారా దుకాణం పెట్టేడు ఆ తర్వాత కథంతా యీ కథా రంభంలో జరిగిందే.

ముందుజెప్పిన తగువు జరిగి సరిగ్గా మూడంటే మూడే రోజుల తర్వాత ఓ తెల్ల వారుఝామున వూరు వూరంతా గుప్పుమంది. నిద్ర మేల్కొన్న కోళ్లు కుయ్యటమా మాన టమా అని సంశయిస్తున్న సమయంలో ''వూరవతల మావిడితోపులో వెంకటేశుగాడ్ని ఎవరోచంపి పారేసారు''అన్నవార్త వూరి ప్రజ లకి మేల్కొలుపు పాడి, భయంలో ముంచింది. రోశమ్మ గొల్లుమంది.

చుక్కమ్మ మాత్రం గబగబ నిద్రలేచి, స్నానంచేసి, తడియారని చీరతో, అప్పుడే తూర్పు కొండలమీద నించి ఆకాశం మీద కొస్తున్న సూర్యుడి కెదురుగా చేతులు జోడించి నిలబడి ''తండ్రీ, సూర్నారాయణ మూర్తీ నువ్వున్నావు, సిమ్మాద్రప్పన్న తండ్రీ నువ్వూ నా పచ్చాన వున్నావు. నీ బత్తురాలి అనుమానం నీ అనుమానంగా భావించి, శత్రువుని చీల్చి చెండాతీసినావు'' అంటూ భక్తిగా దణ్ణం పెట్టి తర్వాత కసిగా రోశమ్మ కొట్టుమీద తుపుక్కున వూసింది.


రోశమ్మ మాత్రం రేసుగుర్రంలా పరుగులుతీస్తూ మగపులిని పోగొట్టుకున్న ఆడపులిలాగ చాలాసేపు ఏడ్చి ఏడ్చి చుక్కమ్మని, రాజయ్యని విడి విడిగాను, వుమ్మడిగాను, మొత్తంమీద లక్షాతొంబై వేల తిట్లుతిట్టి ఆఖర్న ''దేవుడు లేడా? ఇంత అన్యాయం జరిగేక అటు దేవుణ్ణి యిటు పోలీసుల్ని నిద్రపోనిస్తానా?'' అంటూ వెర్రిగా అరిచింది

ఆరోజు మార్చి పదవతారీఖు, సోమవారం

* * *

శ్రీ హరిపురం పోలీస్ స్టేషన్లో హెడ్డు అచ్చిరాజుకి గుండెల్లో రాయి పడింది. కానిస్టేబులు బుచ్చిరాజు గుండె తాత్కాలికంగా ఆగిపోయింది. యస్సై అప్పారావు కాటు వెయ్యడానికి ఎవరూ దొరకని తాచుపాములా బుసలు కొడుతున్నాడు. వాళ్ల కస్టడీ నించి ఓ సారా కూలి చిత్రంగా తప్పించుకుపోయాడు. అదీ వారి భయాలకి కారణం.

సోమవారంనాడు తెల్లవారుఝాము నాలు గయిదు గంటలప్పుడు మిరియాలపాడు అనే గ్రామంనించి బండిమీద డజను సారా ట్యూబులు వేసుకొస్తున్న ఒకానొక సారా కూలిని వీరంతా కలిసి పట్టుకున్నారు. వాడి మీద ఛార్జిషీటు తయారుచేసారు సబ్మిట్ చేసారు. తీరావాణ్ణి కోర్టుకి తీసికెళ్లాలను కుంటుండగా సారా కూలీ వీళ్ల కన్ను గప్పి పారిపోయాడు పై అధికారుల దృష్టిలో యిప్పటికే తను అసమర్థుడిగా చూడబడు తున్నందుకు, ఇపుడు మళ్లా యిలా జరిగినం దుకు యస్సైగారు -- చెడ్డ చిరాకుపడి పోతున్నాడు. తన అండర్లోవున్న అచ్చి రాజుని, బుచ్చిరాజుని తిట్టగలిగినన్ని తిట్లూ తెలుగులోను, ఇంగ్లీషులోను తిట్టి తిట్టి — ఆఖర్న ''మీరిద్దరూ పోలీసు పనికేగాదు, పాకీ పనిగ్గూడ పనికిరారు మీ చేతికి దొంగలు, సారా కూలీలు దొరకనే దొరకరు ఏదో నా ప్రతిభవల్ల యీ ఒక్కడూ దొరికితే వాణ్ణిగూడా వదిలేసారు. సారాతోపాటు మనిషి గూడా దొరికినట్టు రిపోర్టు రాసి పంపించాం. ఇప్పుడాడిస్థానంలో ఎవణ్ణి నిలబెడతాం?



అసలే మేస్త్రీటు తల్లికి మొగుడు రకం. ఆడేసే ప్రశ్నలకి జవాబులు చెప్పలేక చిన్నప్పుడు మాయమ్మ పట్టిన కాకరాకు పసర బయట కొస్తున్నాది. ఇప్పుడు మీ రిద్దరూ ఏం చేస్తారంటే—ఎంటనే ఎల్లి, ఈ చుట్టుపట్టు మనకి తెల్సిన పాత కేడీగాణ్ణో, మనో చుట్టరికం వున్న ఏ సారాకూలీగాణ్ణో ఏదో పిల్లిమాయ చేసి లీసుకురండి. ఈ సారికి ఆడిని నిలబెట్టి ఏదో బొమ్మాట ఆడిద్దాం" అంటూ వారిని వెంట తరిమాడు.

అలాంటి అవసరాలు కలగాలేగాని, కలిగితే ఏం చెయ్యాలో అచ్చిరాజుకి, బుచ్చిరాజుకి ఒకరు చెప్పక్కర్లేదు. అచ్చిరాజు పుట్టినప్పుడు 'కేర్ కేర్ కేర్' మని ఏడవలేదట 'కేడీ కేడీ కేడీ' అని ఏడిస్తే వీడు ఎప్పటికైనా దొంగైనా అవుతాడు లేదా పోలీసైనా అవుతాడని అతని తండ్రి గ్రహించినవాడై, దొంగల్ని పట్టే పోలీసు డిపార్టుమెంటులో జాయిన్ చేయించాడని వినికిడి. వారిద్దరు తిన్నగా రాజయ్య దగ్గరకొచ్చి అడిగారు.

పూటకి గడవని రోజుల్లోనైతే రాజయ్యకి పోలీసులంటే కొంచెం భయం వుండేది గాని, రాజయ్య పరిస్థితి చుక్కమ్మవల్ల మారిం దగ్గర్నించి భయంకాస్త స్నేహంగా మారి పోయింది. పోలీసు అచ్చిరాజు గూడా స్నేహ పూర్వంగా ఇలా అన్నాడు. "ఒరే రాజియ్యా, కష్టాలెవరికైనా వస్తాయి హరిశ్చందు ల్లాటోడికి ఇస్వామిత్రుడి మూలకంగా కష్టా లొచ్చి అరణ్యాలంట ఎల్లిపోయాడు. కాకీ బట్టల్ని ఏసుకుని కేటుగాళ్లల్లో రాచుకుతిరిగే పోలీసోళ్లం మేవనగా ఎంత ? ఈ విషయంలో నువ్వే సాయపడాలి. మునుపయితే నిన్ను దబాయించి లొక్కుపోయావోళ్లం. కానీ, తొండ ముదిరి వూసరవల్లి అయినట్టు నువ్విప్పుడు సారాకూలీనించి షావుకారమ్మమొగుడైపోయేవు. అంచేతే విన్నప్పుడు 'రిక్వెస్టు' చేస్తున్నాం. మా పీకలమీద కూకున్న ఈ మంగలికత్తిని తప్పించి పున్నెం కట్టుకోండు బాబ్బాబూ"— అంటూ దీనంగా ప్రార్థించాక రాజయ్య అసహ్యంగా ఆవులించి అభయం యివ్వడానికి సిద్ధమైన వాళ్లాగా పోజుపెట్టి "ఎప్పుడు దొరికాడాడు ?" అన్నాడు.

"సోమవారం నాడు తెల్లారుగంట్ల నాలుగైదు గంటలప్పుడు"

"ఎక్కడ ?"

"మిరియాలపాడు గ్రామందగ్గర"

తేలుకుట్టిన దొంగలు

"అదిక్కడ కెంత దూరం ?"

"పది మైళ్లు"

"అయితే ఆ రోజున ఆ టయింలో నన్ను అక్కడ సారాతో పట్టుకున్నట్టు కేసు ఎడతారన్నమాట"

"అవున్నా అవున్నా—కాదనకరా కాదనకరా"

రాజయ్య ఒక్క నిమిషం ఆలోచించి — మరునిమిషంలో "సరే, మీ యిష్టం" అన్నాడు

* * *

కోర్టులో కేసు జరిగింది. ఫలాన రోజున ఫలానాచోట, ఫలానింత సారాతో దొరికిపోయి

గ్రంధావిష్కరణోత్సవం

పత్రికలు పంచలేదు
విందులు జరగలేదు
భట్రాజులు పొగడలేదు
చప్పట్లు కురవలేదు
దండలతో మెడ నిండలేదు
కెమెరా క్లిక్కు మనలేదు
విలేఖరులు గుమిగూడలేదు
ఆటోగ్రాఫులు అడగలేదు
కలలు కంటున్న కవిగారు
ముద్రాపకుడు అందించిన
ప్రెస్ బిల్లు చూసీ చూడగానే
ముఖంతిరిగి పడిపోవడంతో
సభ సమాప్తమైంది !

— ఏ. సూర్యప్రకాశ్

నట్టు రాజయ్య కోర్టులో ఒప్పేసుకున్నాడు. జడ్జీగారు జుల్మానా వేశారు. చుక్కమ్మ కట్టేసింది.

"మీ వుజ్జోగాలకి వుప్పుగాలి తగిలీ కుండా వుండటానికి మా చేతి చమురు ఒదిలి పోనాది. ఏటి చేస్తాం ? మా మీద పోలీసులు మారాటి'తల్లి ప్రేమ చూపించినా మాకు మాత్రం అలాంటిదేం లేదు జెవానుబాబూ"— అంది చుక్కమ్మ కేసు అయిపోయింతర్వాత.

* * *

శ్రీహరిపురంలో జరిగిన వెంకటేశు హత్య కేసు విచారణకొచ్చింది. రోశమ్మ యీ విషయంలో చాలాగట్టిపట్టేపట్టింది. "చుక్కమ్మ రాజయ్య లిద్దరూ కుమ్మక్కయి యీ కూనీ చేసారు"ని ఆమె వాదన. రాజయ్యని ముఖ్య అనుమానితుడిగా తీసుకున్నారు రాజయ్య కోర్టులో చెప్పవలసిన నాలుగు ముక్కలు తడుముకోకుండా చెప్పాడు ఆ మాటల సారాంశమేమిటంటే "ఫలానా రోజున, ఫలానా చోట జరిగిన కూని నేనే చేసానని ఆరోపించేరు. కానైతే, అదేరోజున అదే సమయంలో నేను మిరియాలపాడు గ్రామం దగ్గర సారా తీసుకొస్తూ, పోలీసులకి దొరికిపోయేను. అప్పట్నించి కేసు అయిందాకా పోలీసుల కస్టడీలోనే వుండి, కింది కోర్టులో జురిమానా రశీదును కట్టుకుని విడుదలయ్యాను కోర్టు వారు నేను కట్టిన జరిమానా రశీదును చిత్తగించొచ్చు నేను దొంగసారాతో ఆ రోజున మిరియాలపాడు గ్రామందగ్గర దొరికానే తప్ప ఆ సమయంలో శ్రీహరిపురంలో నేను వెంకటేశుని హత్య చేయలేదు అసలు నేనప్పుడు శ్రీహరిపురంలో లేనేలేను"

అతను చెప్పిన స్టేట్‌మెంటుకు పోడ్డు అచ్చిరాజు, కానిస్టేబుల బుచ్చిరాజు యస్సై అప్పారావు లిచ్చిన సాక్ష్యాలు బలమిచ్చాయి

రాజయ్య మీద వున్న కేసు కొట్టివేయబడింది.

రోశమ్మ ఘొల్లుమంది. ఆ వార్త విన్నాక చుక్కమ్మ దేవుడికి దణ్ణం పెట్టింది

సబిన్స్పెక్టరు అప్పారావు ఐసుకొట్లో పెట్టిన మనిషిలా గడ్డ కట్టుకుపోయాడు

బుచ్చిరాజు, అచ్చిరాజులు దెయ్యం పట్టిన మనుషుల్లా వెర్రిచూపులు చూసారు.

రాజయ్య చెప్పిందంతా అబద్ధమని వీరందరికీ తెలుసు కానీ, ఆ విషయం ఎవరూ బయటకి చెప్పలేకపోయారు— తేలు కుట్టిన దొంగల్లాగ !

ఆ రాత్రి

"గుళ్లో దేవుడులేడు, కోర్టులంట న్యాయంలేదు లేదు, అసలీ లోకంలో ధర్మం, న్యాయం లేవు లేవు లేవు" అంటూ రోశమ్మ పిచ్చెక్కినట్టు అరుస్తుంటే —

"మగోడివంటే నువ్వే ! లచ్చ తిట్లు తిట్టి నోరు పాడుచేసుకునీ బదులు, ఒక్క పోటుపొడిచి నా శత్రువుని తుడిచి పారేసినావు— మగోడివంటే నువ్వే" అంది చుక్కమ్మ నర్తనశాలలో కీచకుణ్ణి వధించిన భీముణ్ణి చూచిన ద్రౌపదిలా రాజయ్యవైపు చూస్తూ.

అచ్చిరాజు, బుచ్చిరాజు, యస్సై అప్పారావులు మాత్రం తేలుకుట్టిన దొంగల్లాగ నోరువిప్పి నిజం చెప్పలేక పోతున్నారు.

తండ్రిని చంపిన కొడుకు

నెల్లూరుకు 20 మైళ్ళ దూరంలో ఉన్న చెర్లపల్లి గ్రామానికి చెందిన వో సుపుత్రుడు తన తండ్రి ధాన్యం తీసుకువెళ్తుంటే తను ధాన్యం తీసుకోవద్దన్నాడట. ఆ మాటను తండ్రి పెడచెవిని పెట్టేసరికి నాగలి కర్రతో తనయుడు, తన తండ్రి నెత్తిన వోటి పెట్టాడుట. ఆ దెబ్బకు, ఆ తండ్రి గూడూరు ఆసుపత్రిలో చనిపోయాడుట.

ఎప్పుడూ లోటేనా ?

1975–76 సంవత్సరాంతానికి హైదరాబాదు ఉస్మానియా విశ్వవిద్యాలయానికి ఆదాయ వ్యయ లెక్కలలో 81 లక్షల రూపాయలు తక్కువ గావచ్చుని, ఆదాయాన్ని వ్యయం మించిపోడమే యిందుక్కారణమనీ ఆ విశ్వవిద్యాలయం పేర్కొన్నదట. 1975—76 లో ఆదాయం సుమారు 334.65 లక్షలుండవచ్చుని, ఖర్చులు మాత్రం 381.1 లక్షలుంటాయని, ఈ సంవత్సరాంతం లోనే 34 లక్షల 49 వేలు ఆదాయానికి మించి ఖర్చయిందని, కనుక 1976 నాటికి 81 లక్షలు అవుతుందనీ కూడా వారన్నారుట. హ వ్వె బ వు ట్ ఆంధ్రా యూనివర్శిటీ అండ్ వెంకటేశ్వరా !

ఉరి, శిక్ష–రెండూనా !

ఒంగోలు (ప్రకాశం) జిల్లాకి వగుటూరి వారి పాలెంకు చెందిన బలికురి సుబ్బులు అనే అతని భార్య నాగేంద్రమ్మ తన భర్తతో కాపురం చేయలేక తన పుట్టింటికి వెళ్లిపోయిందట. దాంతో సుబ్బులుకు కోపం వచ్చి 1974 సెప్టెంబరు 3వ తేదీన తను ఆ వూరు వెళ్లి బియ్యం మిల్లుకు వెళుతున్న నాగేంద్రమ్మను దారిలో అడ్డగించి, తనతో రమ్మన్నాడట. దానికామె సమ్మతించక పోయేసరికి గబుక్కున కత్తి తీసి ఆమెను పొడిచిచంపి, తానూ పొడిచేసుకున్నాడట. కానీ విధివశాత్తు చావు తప్పడం వల్ల చట్టం విచారించి హత్య చేసినందుకు ఉరి శిక్ష, ఆత్మహత్యా ప్రయత్నం చేసుకున్నందుకు ఆరు నెలలు కటిన శిక్షా విధించిందట.

వక్కపొడి తగాదాలో కాల్పులు

నాసిక్ జిల్లాకు చెందిన మలేగావ్ గ్రామములో ఒక వ్యక్తి వో కిళ్లీ కొట్టులో కిళ్లీకొని, కొంచెం వక్కపొడి విడిగా ఇవ్వమన్నాడుట. దాంతో అతనికి కొట్టతనికి వాగ్యుద్ధం రగుల్కొని, అదివిలికి గాలివానై భయంకర జంరూమారుత మయ్యిందట. రాళ్లు రువ్వుకోడాలు, పోలీసుల లాటీ చార్జీలు, కాల్పులవరకూ వెళ్లి తత్ఫలితంగా ముగ్గురు చనిపోవడం జరిగిందట.

సరికొత్త స్టవ్

దేశంలో ఏ వ్యక్తి అయినాసరే, లేక ఏ సంస్థ అయినా సరే ప్రస్తుతం ఉన్న కిరోసిన్ స్టవ్‌లకన్నా తక్కువ కిరసనాయిలుతో ఎక్కువమంటను, వేడిని పుట్టించే స్టవ్ కనిపెట్టే, వారికి ఇరవై అయిదు వేల బహుమానం ఇవ్వబడుతుందని కేంద్ర పెట్రోలియం, కెమికల్స్ మంత్రి మిస్టర్ కె డి మాలవ్యా అన్నారట. ట్రై. వై నాట్యూ బీ లక్కీ!

మూఢనమ్మకాలు

రాయఘర్‌కు చెందిన జాబ్లా గ్రామంలోపత్రాస్ ఇగ్గే అనే యిద్దరు ఆదివాసులు, తమకు మంచి వానలు రావాలని, పంటలు బాగా పండాలని ఉరాణవ్



ఫాలాక్షుని డైరీ

అనే మరో ఆదివాసిని పర్వతదేవునికి బలి ఇచ్చారుట. అదేమంటే తమకు పర్వతదేవుడు కలలో కనుపించి మంచివానలు, చక్కనిపంటలుకావాలంటే నరబలి కావాలని కోరాడని, అందుకే తాము ఉరాణ్ ను గొడ్డలితో నరికి అతనితలను పర్వత దేవునికి నైవేద్యంపెట్టి, రక్తం తమ పొలాలలో జల్లామనీ పోలీసులకు చెప్పారట.

తిరుమల సత్రంలో హత్యా?!

తిరుపతి దేవస్థానం ధర్మ సత్రములోని ఒక గదిని తీసుకున్న యువకుడు ఆ గదిని వాడక పోడం, ఆ గది తాళం వేసి ఉండటం చూసిన దేవస్థానంవారు అనుమానంతో, పోలీసుల సహాయంతో ఆ గది తలుపు పగలేసి చూస్తే లోపల యువకుడు రక్తపుమడుగులో పడి, చనిపోయి ఉన్నాడట. అతడి ఏ వూరివాడో, ఇతర విశేషాలేవిటో ఇంకా తెలలేదట. దేవస్థాన ధర్మసత్రములో, యిలాంటి హత్య జరగడం యిదే మొదటిసారట!

లేటైనా జేరింది

సికిందరాబాద్ స్టేషనులో పనిచేస్తున్న ఎం. వి. బాలరాజు అనే ఆయన 1968 ఆగస్టు 20వ తేదీన కొత్తగూడెంలో ఉన్న తన బంధువు భిక్షపతికి పో కార్డు రాసి పడేశారట. ఆ కార్డు 280 కిలోమీటర్లు ప్రయాణం చేసి 1975 మార్చి 20వ తేదీన భిక్షపతికి చేరిందట. ఆరు సంవత్సరాల ఏడు నెలల కాలం ఆ కార్డు విసుగు చెందని విక్రమార్కుడిలా సహసంవహించి చివరికి తన నాథుణ్ణి చేరిందన్నమాట— హేట్సాఫ్ టు పోస్టల్ డిపార్ట్‌మెంట్.

ఆకలి చేసిన నేరం

బరోడాకు చెందిన వకీల్‌పురా గ్రామంలో ఒకామె తన భర్త రెండు నెలల క్రితం చనిపోయిన నాటి నుంచి దరిద్ర బాధను తట్టుకోలేక తన ముగ్గురు పిల్లల ఆకలి బాధ తీర్చలేక, వేరే ఉపాయం లేక ఆ ముగ్గురి పిల్లలను నూతిలో తోసేసి, తామూ దూకిందట. ఎటొచ్చీఆమె ఒక్కర్తే బతికిందట. తత్ఫలితంగా చట్టం ఆమె మీద హత్యా నేరం, ఆత్మహత్యా ప్రయత్న నేరంమోపి ఖైదు చేశారట ఆమెను నూతిలోంచి తీసి, రక్షించాక.


ఉండి కర్మ! లేని దరిద్రం!!

సాక్ సిటీకు చెందిన కత్తమాడమ్స్ అనే వీధివరాలు నడివీధులలో ముష్టి ఎత్తుకుంటూ 'బిడదాన్ని మాత్రం కాను" అనిజనానికి నచ్చచెప్తూ ఉండేదట. ఈమె తన 71వ ఏట తిండి లేక మాడి, చనిపోయిందట. ఆమె ఆస్తి ఎనిమిది లక్షల డాలర్ల డబ్బు రూపంలో ఉందట. అంతేగాక, పదహారువేల డాలర్ల విలువగల స్టాక్ సర్టిఫికేట్లు కూడా ఉన్నాయట. అందుకే సంపాదించడానికి అదృష్టం తినడానికి దంత సిరి ఉండాలని పెద్ద వాళ్ళంటారు.





ఇండియాలోనూ విదేశములలోనూ ఇప్పుడు అధికమైన ప్రమాణములో కావలసియున్నది ఈ కొబ్బరి పీచు



తక్కువ పెట్టుబడితో ఉన్నతమైన పద్ధతిలో కొబ్బరిపీచును తయారుచేయు యంత్రములు ఇవిగో!


కొబ్బరిపీచును తయారించుటకు ఇండియాలో
ఇంతవరకు సరియైన యంత్రములు లేకుండెను.
అధిక ప్రమాణములో ఉత్పత్తిచేసి
ఎగుమతి చేయుటకు వీలు లేకుండెను

ఇప్పుడు దీనికి కావలసిన అన్నియంత్రములనూ
మేము తయారించి యున్నాము
దీని మూలముగా మీరు తక్కువ కాలములో
ఎక్కువ ప్రమాణములో కొబ్బరి పీచును ఉత్పత్తి
చేయవచ్చును. అధిక ప్రమాణములో
ఎగుమతి చేయుటవలన అధిక రాబడిని
ఎదురు చూడగలరు మీకూ మీ దేశమునకు!


ఇంతవరకు దక్షిణ ఇండియాలో 12 స్థలములలో,
మా 'ఎన్నార్' యంత్రములు
సరియైన విధముగా పని చేయుచున్నవి
తక్కిన వివరములకూ, సరియైన సలహాకూ
మమ్మల్ని సంప్రదించండి
(ఉత్తరాలను ఇంగ్లీషులో వ్రాయండి)

Manufacturers
BHARAT MOTORS
5 Greames Road Madras 600006
Phone 86204 Cable FIBRO-FLEX


adsindia



Defibering Machine




Turbo Cleaner




Crusher

Ennor

యంత్రములు
కొబ్బరిపీచు
తయారించుటకు



Revolving Screener



Fibre Baling Press

లున్నాయు ?'' మురిపెంగా అడిగాడు హోటల్ యజమాని.

''లేవు బాబు! ముప్పయి పైసలున్నాయి.'' జేబులోనుండి తియ్యబోయాడు ఆచారి.

చిరునవ్వు నవ్వాడు హోటల్ యజమాని ''ముప్పయి పైసలున్నాయా? వాటికి ఎవ్వడు నీ ముందర ఎంగిలి విస్తరికూడ వేయడు. టీ వస్తుంది తాగు ''

''టీ ముప్పయి పైసల బాబు?'' నిర్ఘాంత పోయాడు ఆచారి.

''ఆఁ! అది యీవాల్టికి! రేపటినుండి ముప్పయయిదు నీకు చదువస్తుందా? అక్కడ బోర్డ్ కట్టాము చూడు.''

''బాబుగారు దయచూపించండి! కడుపు మండిపోతుంది. ఓ పట్టెడన్నము పెట్టించండి! ప్లీజ్...

''ఛఛ! ఏంట్రా జిడ్డులా!... ఒరేయ్ మూర్తి... ఓ టీ, ఓ రొట్టె పట్రా...ఆ ముప్పయి పైసలక్కడపెట్టు—మా ప్రాణాలు తియ్యటానికే పుట్టార్రా మీరంతా ఛి ఛి!'' చాల విసుక్కుంటు అన్నాడు హోటల్ యజమాని.

ఆచారి కళ్ళలో నీళ్ళు తిరిగాయి శిలా విగ్రహంలా నిల్చుండిపోయాడు. తలదిమ్ముగా నొప్పిగావుంది—చిన్నగా కడుపు నొస్తుంది—చెవుల్లో కీచురాళ్ల శబ్దంలా వినపడుతుంది—కళ్లు చీకట్లు గ్రమ్ముతున్నాయి. తన చివరిసారి ఆత్మహత్య ప్రయత్నం ఫలించి

చక్రడోల

(9వ పేజీ తరువాయి)

వుంటే, ఎంత బాగుండెదనుకున్నాడు. ఎందుకు కొరగాని యీ తనువునుండి జీవుడు వేరయి, పరమాత్మలో కలియక పోయెనేనని విలపించాడు ... కళ్ళల్లో నీరు యింకిపోయింది, గుండెలో తడి ఆరిపోయింది. మౌనంగా తలవంచుకొని నిల్చొన్నాడు.

హోటల్ కుర్రవాడు టీ గ్లాసు క్రింద పెట్టి, దానిపై రొట్టె పెటి, స్తంభించి పోయిన ఆచారిని చూస్తూ వెళ్లిపోయాడు.

రొట్టెనుచూస్తు గుటకలు వేస్తూ, చప్పున కూర్చుండిపోయాడు ఆచారి. ఆవురా వురంటు రెండు నిముషాల్లో ముగించి ఖాలి గ్లాసును గద్దెపై పెట్టాడు. రెండు నిముషాల తర్వాత కడుపుబగ్గున మండినట్లనిపించింది. మూలకు జరిగి మోకాళ్ళపై కూర్చుండి పోయాడు...

తుక్కు చిమ్ముతున్న కుర్రవాడు పిలిచేంత వరకు తేరుకోలేకపోయాడు అలా ఏంతసేపు కూర్చుండిపోయాడో ఆచారికి తెలియదు. తిన్నగా లేచి హోటల్ యజమాని ముందు కొచ్చాడు.

''ఆఁ, వెళ్లు! వెళ్లు!'' ఇంకా ఏదయిన అడుగుతాడేమోనని ముందుగానే హెచ్చరించు కున్నాడు హోటల్ యజమాని

''ఏదయిన పనివుంటె యిప్పించండి బాబు!'' తాను తిరుగుతు వచ్చిన అన్ని చోట్ల అడిగినట్లే, మామూలు ఉపోద్ఘాతాన్ని యిక్కడకూడ మొదలు పెట్టాడు.

''పనా!... యిక్కడ నువ్వుచేసే పనేమి లేదు వెళ్లు''

''అలా అనకండి బాబు! ఏపనైనాసరె చేస్తాను ''

''కట్టెలు కొట్టడమొచ్చా?'' వ్యంగ్యంగా అడిగాడు హోటల్ యజమాని.

'...'నిస్సత్తువను ప్రకటించాడు ఆచారి.

''నీళ్ళు మోయడం చాతనవుతుందా ?''

''...ఇంకేదయినా పనివుంటే చెప్పండి బాబు!''

''యింకెం చాతనవుతుంది నీకు!... ఆఁ బస్సుల్లో వచ్చి పోయెవాళ్ళకు నీళ్లందిస్తావా ? అడిగాడు హోటల్ యజమాని.

''ఆఁ! చేస్తాను బాబు!''

ఉదయం తొమ్మిది నుండి, సాయంత్రం ఏడుగంటల వరకు చెయ్యాలి. ఏమాత్రం అడుగుతావ్ ?'' అడిగాడు హోటల్ యజమాని.

''మీదయబాబు !''

'అలాకాదు! ఇప్పుడేఖచ్చితంగా అడుగు.'

''రెండు పూటలు కొంచెం అన్నం పెట్టించండి!'' అదే మహాభాగ్యంలా అడిగాడు ఆచారి.

''ఏంటి! రెండు పూటలా ? వొరె పిచ్చి మొహమా, రెండు పూటలంటె ఈ రోజుల్లో, నాల్గు రూపాయలు కావాలి తెల్సా ?... అదేం కుదరదు రోజుకో రూపాయిస్తాను చేస్తావా? ఖచ్చితంగా తేల్చుమన్నట్లు అడిగాడు హోటల్ యజమాని.

''వొక్కపూటయిన అన్నం పెట్టించండి బాబు!'' దీనంగా అడిగాడు ఆచారి.

''అయితే వెళ్ళు '' నిర్లక్ష్యంగా మొఖం తిప్పుకున్నాడు హోటల్ యజమాని.

''సరేబాబు! ఆ వొక్క రూపాయె యివ్వండి.''

''డబ్బులుమాత్రం మొదలడు గొద్దు. రోజా సాయంత్రమే యిస్తాను. అలా అయి తేనే రేపుదయంనుండి పనిలోకి రా.''

''సరేబాబు...!'' నమస్కరించి కదిలాడు ఆచారి.

* * *

దీర్ఘప్రయాణంలో స్వల్పవ్యవధి విశ్రాంతికై, వచ్చిన బస్ ఆగిపోయింది. ''ఆఁ హైద్రాబాద్ ఆర్డినరి.'' స్టాండ్ ప్రధాన కూలి బీడి పారేస్తూ గట్టిగా అరిచాడు.

చిన్న తడికెల గుడిసెలోనుండి ప్లాస్టిక్ జాడి అల్యూమినియమ్ గ్లాసుతో, అడుగులో అడుగు వేసుకుంటూ వచ్చాడు ఆచారి. స్టాండ్ వ్యాపారులు తమ అమ్మకం వస్తువుల పేర్ల వివరాలను గట్టిగా చెప్పుకుంటూ బస్ చుట్టూ తిరుగుచున్నారు. 'క్యూ' సిస్టమ్ ఆచరణలో అసాధ్యం. అన్నంత ఖచ్చితంగా ప్రయాణికులు కలియబడుతున్నారు.

''మంచినీళ్ళు బాబు!...మంచినీళ్ళు! ..'' అనుకుంటూ అడిగినవారికల్లా క్రమంగా యిస్తున్నాడు ఆచారి. మధ్య మధ్య తడికెల గుడిసెలోకి వెళ్తూ, జాడిలో నీళ్ళు నింపు కొస్తున్నాడు.

''ఏయ్ నీళ్ళు?'' పిలిచాడు చివరనున్న నల్లకళ్ళద్దాల మనిషి.

గ్లాసు కడిగి, ముందునుండి చివరకువెళ్ళి,

వో గ్లాసెడు నీళ్ళుపోసి యిచ్చాడు ఆచారి.

కళ్ళద్దాల మనిషి తీసుకొని, ప్రక్కనే కూర్చున్న భార్యకిచ్చాడు–పుక్కిలించిన నీళ్ళను బయటకుమ్మేస్తూ, ఆచారిని చూసిందామె.

"ఈ నీళ్ళెవ్వరిచ్చారండి?" రుస రుస లాడుతూ భర్త నడిగింది.

"ఏమైనా చెత్త వచ్చిందా?" అపరాధం జరిగినట్లు అడిగాడు భర్త.

"ముందు చెప్పండి?"

ఆయనే అన్నట్లు తలతో చూపించాడు భర్త.

"అయితే ఈ నీళ్ళు వాని మొహానే కొట్టండి!" గ్లాసు భర్త చేతిలో పెట్టింది.

"ఏం జరిగింది సంధ్యా?" తడబడుతు అడిగాడు భర్త.

'వాడి మొహం చూస్తేనే డోకొస్తుంది! ఎలా తీసుకున్నారండి? బుద్ధి లేకపోతేసరి. యిచ్చేవాడికి సిగ్గు లేకపోయినా...'

ఆచారికి కూడా ఆమె అంటున్న మాటలు వినబడుతున్నాయి.

నల్లకళ్ళద్దాల మనిషి మొఖం పెట్టు కున్న అద్దాలకంటె ఎక్కువ నల్లబడిపో యింది. భార్య అంటున్న మాటలు ఎవరైనా వింటున్నారేమోనని చుట్టుప్రక్కల వాళ్ళను పరిశీలించి చూస్తూ, గ్లాసు బయటకు పెట్టాడు.

"...దాహంతో చస్తున్నా! కాస్త హోటల్ నుండి పట్రండి" భర్తను రెట్టించింది.

గ్లాసు తీసుకొని, నిశ్శబ్దంగా తడికెల గుడిసెవైపు నడుస్తున్నాడు ఆచారి. 'వాడి మొఖం చూస్తేనే డోకొస్తుంది'. ఆమె అన్న మాటలు చెవుల్లో గింగుర్లు తిరుగుతు న్నాయి...

"ఏయ్ భీష్మాచార్యులు" అని వేపచెట్టు క్రిందవున్న యువకత్రయంలోనుండి. చప్పట్లు కొడ్తూ, ఆచారిని పిలిచాడొక్కడు. ఆధునిక నాగరికంగా, భారతదేశ అభివృద్ధికి నిదర్శనంగా, ఈ ముగ్గురిని పేర్కొనవచ్చు. అలా వున్నారు. చేతుల్లోని పుస్తకాలను, విలాసంగా త్రిప్పుతూ నిల్చొని ఉన్నారు.

".. నీళ్ళు కావాలా బాబు ?" వారిని సమీపించి అడిగాడు ఆచారి.

"అందుకేగద బాబు పిలిచాం!" జోక్ చేశాడు. నుదురు చెవులు, మెడ కనిపించ కుండా, వెంట్రుకలు పెంచుకున్న యువకుడు.

నీళ్ళు పోసిచ్చాడు ఆచారి.

నీళ్ళందుకొని, నోట్లో పోసుకొని ఉమ్మేసి "నీళ్ళు పొయ్యిమీదినుండి తెచ్చారా తాత గారు" అని వ్యంగ్యంగా అడిగాడు. వున్న చిన్న మొఖం కాస్త కనిపించకుండా, వెంట్రుకలు, బండి చక్రాల్లాంటి కళ్ళద్దాలతో మొఖాన్ని దాచుకున్న యువకుడు.

ముగ్గురు గొల్లున నవ్వారు. ఆచారివద్ద నుండి జాడి తీసుకొని, ఒకరి తర్వాత ఒకరు చెట్టు చాటుకు వెళ్ళి, చెమట మొఖాల్ని కడుక్కొన్నారు.. ఈ వ్యవధిలో ఏదో పోగొట్టు కున్నవారిలా, లేడిస్ శల్టర్‌లోకి, నిల్చొనివున్న బస్‌లోకి గుచ్చి, గుచ్చి చూడసాగారు.

"వారేయ్, పోయిందిరోయ్!" మోచేత్తో ప్రక్కవాన్ని పొడుస్తూ దిగాలుపడిపోయాడు మూడవవాడు. నేను మనిషినే; అన్న స్వంత హామీ యిచ్చేంతవరకు, ఎవ్వరు ఆయనతో ఏకీభవించరు. అలా ఉన్నాడు.

చక్రడోలు

"పోయిందట్రా ?" నోరు తెర్చాడు ప్రక్కవాడు.

నిశ్చేష్టుడయి వారి నడతలనే చూస్తు న్నాడు ఆచారి.

"...వారే భ్లేండ్సు! ఆ సూర్యకాంతం వెనకాల వుంది చూడండి..." చూయిం చాడు అద్దాల యువకుడు.

వారి బాధ్యత-క్రమశిక్షణ రహితానికి నొచ్చుకున్నాడు ఆచారి. వారి దుష్ప్రవర్తన, అర్థంలేని నవీన, నాగరిక అలంకారాలనుచూసి; ఈ యువతరమంతా యిలాగే తయారైతే దేశ భవిష్యత్ ఏమిటని ఆలోచించసాగాడు...

"...ఏమండి తాతగారు! ఏ అమ్మాయి నయినా నేకెడ్‌గా చూశారా ఏంటి అలా కొయ్యబారిపోయారు ?" గేలి చేశాడు మూడవవాడు.

యిక అక్కడ వోక్షణంకూడా వుండకూడ దనుకొని, వెనుదిరిగాడు ఆచారి.

వాగుడు కాయ

24 ఏళ్ళ టిమ్‌హార్టి (మిన్నిసోటా, అమెరికా) ఈ మధ్య ఏక బిగిన 144 గంటలు మాట్లాడి ప్రపంచ రికార్డు స్థాపించాడు. పూర్వపు రికార్డు 138 గంటలట

స్టాండ్ కూలీలు మూకుమ్మడిగా చేరి, కీచులాడుకుంటు, చెడ్డబూతులు తిట్టు కుంటున్నారు. మధ్య మధ్య నవ్వుకుంటు కలియబడుతున్నారు.

"ఏయ్ నీళ్ళ ముసలాడా..." ఆచారిని పిలిచాడు స్టాండ్ ప్రధాన కూలి.

ఆచారి వార్ని సమీపించి గ్లాసులో నీళ్లు పొయ్యబోయాడు.

"యియ్యద్దు ? యీ విద్యగాడ్డులు ఈ యీ రెండు పిలాస్టిక్ లోటాల నిండా నీళ్లు తాగ్తామని, పందెం కాసుకుండ్రు. యిద్దువు పదా..." అన్నాడు ప్రధానకూలి.

అందరు తడికెల గుడిసెవైపు నడిచారు.

* * *

సాయంత్రం ఐదుగంటలవుతుంది. క్రితం రోజుకంటె ఎండ కొంచెం విదిగింది. వడగాలి హోరున వీస్తోంది.

ఆచారి ఆకలి బాధ సూర్యునికి గజం దూరంలోవున్నంత మండిపోతుంది-పరిస్థితి మరికొంచెం క్షీణించింది. ప్రయాణికులకు, స్థానికులకు అడిగిన వారికల్లా జీవచ్ఛవంల్లా నీళ్ళందిస్తూనే వున్నాడు... తలఎత్తి ప్రొద్దు చూశాడు. యింకా రెండు, రెండున్నర గంటలు ఓపిగ్గా సర్దుకుపోవాలి రూపాయి వస్తుంది. ఏదైనా తినవచ్చు అనుకున్నాడు వేవిళ్ళబాధను అణచిపెట్టుకునే ఉద్దేశ్యంతో, యింకో మూడుగ్లాసుల నీళ్ళు తాగాడు.

"ఆం! హనుమకొండ, వరంగల్ ఎక్స్ ప్రెస్" అరిచాడు కూలివాడు

అరుపువిన్న ఆచారి, తడికెల గుడిసెలో నుండి నీళ్లు తీసుకొని రెండడుగులు నడి చాడు. కాళ్ళు తడబడినాయి. కళ్ళకు ఏమీ కనబడలేదు వోక్షణం చుట్టు తడుము కున్నాడు గజ, గజ వణకుతు, అటు యిటు సొలగుతు, మండుతున్న నేలపై నిటారుగా పడిపోయాడు... గ్లాస్, నీళ్ళజాడి ఆచారికి యిరువైపుల పడి వున్నాయి. నీటి రూపంలో ఏకధాటిగా వాంతి చేసుకోసాగాడు ఆచారి.

స్థానికులు ప్రయాణికులు ఆచారి చుట్టు మూగారు.

వో పావుగంట తర్వాత హోటల్ యజ మాని వచ్చి, జరిగిన సంగతి తెలుసుకొని, జనాల్ని తోసుకుంటు లోనికి వెళ్ళాడు.

"దా. హం! హూఁ ..దా...హ..."ఆచారి సన్నగా గొణుగుతున్నాడు.

రెండు నిముషాలు చూసి గ్లాస్, జాడి కుర్రవానిచేత పట్టించుకుని వెళ్ళిపోయాడు హోటల్ యజమాని.

జనాలు మూగివుండటం చూసి, డిస్పెన్సరి వైపు వెళ్తున్న డాక్టర్ శేఖర్, ఆచారి పడి వున్న చోటుకు వచ్చాడు "ఏం జరిగింది?" అడిగాడు వొకతన్ని. పరిస్థితి వివరించి చెప్పాడు, ఆ పెద్దమనిషి. కొందరు ప్రక్కకు తప్పకొని శేఖర్‌కు దారిచ్చారు... ఆచారిని చూసి తెల్లబోయాడు శేఖర్.

"హూఁ...దా...హం...హూఁ..." ఆచారి నిలువెల్లా వణికిపోతున్నాడు. మాటలు గొంతులోనే విరిగిపోతున్నాయి.

"యీయాయన కెవ్వరయినున్నారా?"ఆచారికి స్వల్పదూరంలో నిల్చుండి, కొంచెంసేపుచూసి ఏదురుగా వున్న వాళ్ళను చూస్తు అడిగాడు శేఖర్.

"ఏ కలీ ఆయా డాక్టర్ సాబ్. యహాఁ కా నయా హై" కూలీలలో నుండి చెప్పా డొక్కడు.

"చూస్తుంటే పరిస్థితి ప్రమాదంగానే వుంది! గ్లూకోజ్ యిస్తే బ్రతుకొచ్చు."

తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచాడు శేఖర్.

"గ్లూకోజ్ యిస్తే బ్రతుకుతాడట!" "గ్లూకోజ్ యిస్తే బ్రతుకుతాడట!" అని ముందున్నవాళ్లు, వెనుకున్నవాళ్ళకు చెప్పతున్నారు. "గ్లూకోజ్‌కూడ కల్తీదే వస్తుందటగా, యీ రోజుల్లో!" వెనుకున్న యువకత్రయంలోనుండి పెదవులు వింతగా ఆడిస్తు అన్నాడు, కళ్ళద్దాలయువకుడు. కొందరు గొళ్ళున నవ్వారు. పిల్లికి చెలగాటం—ఎలుకకు ప్రాణసంకటంలా తయారైంది ఆచారి పరిస్థితి.

"దా...హం...హూ......" నాలుకను పెదవులమధ్య త్రిప్పకొంటున్నాడు ఆచారి,

"కొన్నీళ్ళు టపట్టండయ్యా పాపం!"... "మంచినీళ్లు తెండయ్యా!"... "జర్దా పానీలావ్ బాహి"...అని వొక్కరికొక్కరు చెప్పకుంటున్నారు. కాని ఎవ్వరు వెళ్ళటంలేదు. ఆచారి చుట్టూ వున్న ఎందరికో దాహంతీర్చాడు. కాని ఆచారి దాహం తీర్చటానికి, ఎవ్వరు సాహసించటంలేదు. తోటి మానవులయినందుకు, ఆచారిని నీడకు తీసుకెళ్ళి, పండబెడదామని కూడా ఎవ్వరూ ఆలోచించటంలేదు. గారడి చూసినట్లు చూస్తున్నారు వేడిమిభరించలేక చూసినవాళ్లు వెళ్ళిపోతున్నారు. కొత్తవాళ్ళు ఏదైనా వింతప్రదర్శన నేమోనని నడకను హెచ్చిస్తు వస్తున్నారు.

సాయంత్రం ఏడుగంటలు దాటింది. ఇప్పుడు ఆచారి పీపుమండుతుందని, బాధపడటంలేదు—ఆకలవుతుందని, చింతించటంలేదు—దాహమని అర్తించటంలేదు. చాల ప్రశాంతంగా వున్నాడు. మొఖంపై ఈగలు సయ్యాటలాడుకొంటున్నాయి.

* * *

హోటల్ రేడియోనుండి వార్తలు వినబడుతున్నాయి—

...విశేషాలు మరొకసారి... అధికధరలకు నిరసనగా, నేడు విజయవాడ బంద్ జరిగింది యీభై లక్షల టన్నుల ధాన్యం దిగుమతి చేసుకోటానికి, ఇండియా ప్రయిత్నిస్తున్నట్లు, అమెరికాలో వొక వ్యవసాయ నివేదికలో ప్రకటించారు.. రాష్ట్ర ఆహార గిడ్డంగులలో, ఆహారనిల్వలు సమృద్ధిగా వున్నాయని, పంపిణీ సవ్యంగా జరుగతుందని, ఆకలిచావులు సంభవించాయన్న వార్తలు వట్టి పుకారులేనని, రాష్ట్ర ముఖ్యమంత్రి నేడొక బహిరంగసభలో చెప్పారు...వార్తలు...సమాప్తం—



'సన్నివేశం ఐపోయినా ఆ ఎక్స్ట్రా పిల్ల ఏడుస్తూ వుందేవిటోయ్ ?"

"తనకివ్వాల్సిన డబ్బులుగురించి సార్!"

★ పుస్తకాలు ★

విద్యార్థి విప్లవం

రాధా రహేష్ అను విద్యార్థి విప్లవం మా కార్యాలయం చేరింది. రచన: శ్రీ ఆదివిర్. 152 పేజీలు వెల 5 రూపాయలు. ప్రతులకు శ్రీ రెడ్డి వీర్రాజు, గుమ్మిలేరు—533232, (తూ. గో. జిల్లా.)

సరిహద్దులు

శ్రీ 'ముద్దంశ్రీ' రచన 'సరిహద్దులు' స్త్రీ పాత్ర లేని నాటిక మా కార్యాలయము చేరినది. 46 పేజీలు, వెల 2 రూపాయలు. ప్రతులకు శ్రీ ఉదయ సాహితి పబ్లికేషన్స్, మహంతిపురం, విజయవాడ—1.

కాపలా వాని దీపం

శ్రీ హరీంద్రనాథ్ చటోపాధ్యాయ రచన 'కాపలా వాని దీపం' స్త్రీ పాత్ర లేని నాటిక మా కార్యాలయం చేరింది. 16 పేజీలు, వెల రూపాయి. ప్రతులకు శ్రీ ఉదయ సాహితి పబ్లికేషన్స్, మహంతి పురం,విజయవాడ—1.

ఆధునికాంధ్ర సాహితీ నిర్మాతలు

'కళాసాహితి' వారు ప్రపంచ తెలుగు మహాసభల సంవత్సర కానుకగా వెలువరించిన ఆధునికాంధ్ర సాహితీ నిర్మాతలు (ఉపన్యాసవ్యాస సంపుటి) మా కార్యాలయం చేరింది. ఇందులో పదిమంది ఆధునికాంధ్ర సాహితీ నిర్మాతలపై పదిమంది ప్రముఖ సాహితీవేత్తల ఉపన్యాసాలు ఉన్నాయి. 96 పేజీలు, వెల 5రూపాయలు ప్రతులకు : 2—2—1142, నల్లకుంట, హైదరాబాదు—500044.

నవ చేతన

కవితా సంపుటి, సంకలన కర్త : శ్రీ కందుకూరి వెంకటేశ్వర్లు. 46 పేజీలు, వెల రెండు రూపాయలు. ప్రతులకు : పొందిపని పబ్లికేషన్స్ బచ్చుపేట, మచిలీపట్నం.

ఉత్తరాలు

సీరియల్

జి. పరిమళాసోమేశ్వర్ గారి "అహం—అనురాగం" సీరియల్ బ్రహ్మాండంగా ఉంది. వారం, వారం ఎదురుచూసేకంటే మీ ఆఫీసుకు వచ్చేసి మొత్తం నవల చదివేస్తే బాగుండుననిపించింది.

ఎస్. నరసింహ, (ఉత్తర విజయపురి)

* * *

రచయిత్రి శ్యామల పాత్ర చేత "కులంలో ఏమున్నది ?" అని చెప్తూనే తమ కులాన్ని దాటి పిల్లను వెతుక్కునే ధైర్యం లేని పిరికిపందలు నేటి యువకులు" అని అనిపించారు. కాని ముఖ్యంగా పెండ్లిలో ప్రముఖపాత్ర వహించేది స్త్రీలే అని (అంటే తల్లి, అక్కలు మొ.) రచయిత్రికి తెలియనిది కాదనుకుంటాను. పిల్లను చూసేటప్పుడు, చక్కనిది, తమ సాంప్రదాయంలోనే కావాలనిచూస్తారు తల్లులు. అందుకని ఈ విషయంలో ఒక్క యువకులనే బాధ్యులనటం ఏమాత్రం భావ్యంకాదు. ఇది పోతే సీరియల్ బాగానే నడుస్తున్నది.

కె. వెంకటేశ్వరరావు, (హైదరాబాద్.)

* * *

చక్కని కథాగమనంలో, అందమయిన రూపాలతో, మనస్సుకు హత్తుకునే రచనతో సాగిన "అహం— అనురాగం" ముగింపు బాగుంది. "పశ్చాత్తాపంతో పరితప్తమయిన మగువకు మగని అనురాగ హృదయమే ఆలయం" అని చాటి చెప్పారు రచయిత్రిగారు. "మనిషి నీడ" పెద్ద కథ బాగుంది.

కుమారి డాక్టర్ టి అనుపమ,
టి. రుక్మాంగధరెడ్డి, జయానిలయం (మడికొండ)

* * *

ప్రేమలూ, పెళ్ళిళ్ళూ, త్యాగాలు వగయిరాలతో నడిచే నవలలతో విసుగుచెందే మాకు కాస్తరెన్ఫ్రెషనబడే తిరునాళ్ళు కథలు" మంచి రిలీఫ్ యిస్తోంది.

బొహరా ఎర్రంరాజు, వాణి, నానాజీ అండ్‌పద్మ.
(రెడ్డిపల్లి అగ్రహారం)

కథలు

11 4 75 పత్రికలో ప్రచురింపబడిన మర పంతులు కథ కొత్త తరహాలో నడిచింది. ఇకపోతే 'ఘటన" కథలో నా లోపం ఉంది. జ్యోతి ఉరఫ్ సరోజ తండ్రి ఆంధ్రాస్, తల్లి పంజాబ్ అని కథలో మొదటి పేజీలో రచయిత అంటీ చేత చెప్పించారు. తరువాత మధు తన తల్లికి జ్యోతి గురించి చెపుతూ జ్యోతి ఆంధ్రాస్ కాదని అంటాడు. ఈ కథలో ఈ లోపం మినహాయిస్తే కథ చాలా బాగుంది.

పతంగి రవీంద్ర శ్రీనివాస్ (కొత్తగూడెం)

ఉగాది సంచిక

18—4—75 నాటి పత్రిక (ఉగాది సంచిక) మేమూహించిన దానికంటె ఎక్కువగానె కృషిచేసి అత్యంత ఆకర్షణీయంగా రూపొందించారు కాని ఎటొచ్చి లోపలిపేజీలకు మంచికాగితాలు వేయలేదు. ముఖచిత్రం చాలా అందంగా ఆకృతితో చూపరులకు చూడముచ్చట గొలిపేదిగా ఉంది. ఇప్పటికి మన పత్రికలో వెలువరించే ప్రతి సీరియల్స్‌లోనూ (రెంటిలో ఒకటి) తప్పక ఒక మగ రచయిత ఉండడం ఆనందకరమైన విషయం. కానీ ఇప్పటి రెండు సీరియల్సు మగ రచయితలవే. త్వరలో ఒక రచయిత్రి సీరియల్ వెలువరించండి లేకుంటే అంతర్జాతీయ మహిళల సంవత్సరంలో ... ... రచయిత్రులకు కోపం వచ్చే అవకాశముంది మరి.

— కె. సూర్యనారాయణ, బి. ప్రసాదరావు
రాయగడ, (ఒరిస్సా.)

సింపుల్

4 4 75 ఆంధ్రపత్రిక "సింపుల్ కపాడియా ముఖచిత్రం ఈ వారం, పత్రికకు ఒక హైలైట్. "రంగులవల" సీరియల్ సస్పెన్స్‌యరోగా బాగా నడుస్తుంది.

ఆర్. పద్మ, ఆర్. వాసి, ఆర్. సావిత్రి,
ఆర్. సురేష్ (నందిగామ)

సినిమా తీస్తావ్ జాగ్రత్త!

(12వ పేజీ తరువాయి)

సన్నగా జారుకున్నారు. అంతా ఫ్యామిలి యేషన్‌రా ఫ్యామిలి యేషన్."

శూన్యంలోకి చూస్తూ కూర్చున్నాడు చక్రధరరావు.

'ఏమైనాసరే నేను సినిమా తీసి తీరాలిరా' తన నిర్ణయం తిరుగులేనిదన్నట్లు చెప్పాడు సుందరం.

"ముందు ఇల్లుకొను నయాపైసా తగలెట్టకు. ఒక పత్రికలో కొత్తవాళ్లతో పూర్తి అవుట్‌డోర్ చిత్రం ఈస్ట్‌మన్ కలర్‌లో తీస్తున్నానని న్యూస్‌యిచ్చి రకరకాల యాంగిల్స్‌లో ఫోటోలు పంపమను వాళ్ళే తీయించేసుకుంటారు."

సుందర్రావు జన్మ తరించిపోయింది. "అలాగే" అన్నాడు.

"కాని ఒక్కషరతు ... బాగా బలిసిన, కొవ్వెక్కిన బకరాగాళ్లను మాత్రం పట్టుకో కూటికి లేని వాడి జోలికి పోవద్దు." నన్నాడు చక్రి.

ఆనవ్వులో అతని స్నేహితుడు చక్రధరరావు కనిపించాడు! (అయిపోయింది)

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3. Editor. S. Radhakrishna

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

ఎం. ఏ. ఆర్: జనగాం.

నేటి సమాజంలో స్త్రీ విలువ ఎంత?

నేటి సమాజంలో స్త్రీ కారు చౌకగా దొరుకుతూంది. సులభంగా లభ్యం అయే దేనికీ విలువ ఎక్కువ వుండదు.

కె. పి. ఆర్. కాకినాడ

అందాన్ని ఆరాధించడం తప్పా?

కాదు మహాప్రభూ— ఆ అందాన్ని పొరుగింటాయన భార్యలోనూ, దారిన పోయే అమ్మాయిల్లోనూ, మాత్రమే చూడడం తప్పు. అందం అన్నది భగవంతుని చేతిరాత. నీలి ఆకాశం, గాలికి తలలూచే గడ్డి మొక్కలు, గుంపులుగా ఎగిరే పక్షులు— యివన్నీ అందమైనవే. ఆనందాన్నిచ్చేవే కదా!

కె. పి. ఎస్. ఎస్. చిత్తూరు

మీరు స్త్రీ కదా, అయినప్పటికీ మీకు వంట వచ్చా? లాటివి ఎందుకు అడుగుతారు?

నిజమైన ఆడ రచయితవా ? ఆడ పేరెట్టుకున్న మొగ రచయితవా అన్న అనుమానంపీడించి . . . అలా అడిగేస్తూ ఉంటారు !

జి. జె. కె. మాచెర్ల.

మీ జవాబులు వింటుంటే మాకు భలే కోపంగా వుంటుంది. ఎందుచేత?

నిజం పబ్లిక్‌గా చెప్పితే సిగ్గు చేటు అవుతుంది. అంచేత.

జీ. డి. హెచ్. ఎల్. బెంగుళూరు

ఒక స్త్రీ చెడిపోయిందనుకోండి. యింకా స్త్రీకి జీవించే హక్కు లేదా ?

ఎందుకు లేదు— నన్నడిగితే చచ్చే హక్కులేదు. చావడానికి ప్రయత్నించి బతికితే శిక్షిస్తుంది— మన చట్టం!!

డి. జె. ఎస్. సికింద్రాబాదు

నాకు ఇంకో స్త్రీతో సంబంధం ఉందని అనుమానిస్తూంది నా భార్య . . . ఎలా నమ్మించను?

లేదనా? ఉన్నదనా? . . . చూడండి, చస్తే ఒప్పుకోకండి ! మీ మూడో మనిషిని కళ్లతో చూసినా సరే ఒప్పుకోకండి. 'నీ కళ్లకి పొర కమ్మింది. నీకేదో పిచ్చిపట్టింది. నిన్నో డాక్టరుకి చూపించాలి. నిన్ని అనుమానం పిశాచం పట్టి ఏడిపిస్తూంది—' అని భయపెట్టండే గాని . . చస్తే ఇంకో స్త్రీతో సంబంధం ఉందని ఒప్పుకోకండి పెళ్లినాటి ప్రమాణాలు తప్పానని ఒప్పుకోవడం— మీకు సిగ్గు చేటుకద!

జి. ఎస్. కె. గుంటూరు

స్త్రీలకు సమాన హక్కులు కావాలనేటప్పుడు ఆడవారికి కూడా మగపిల్లలతో సమానంగా ఆస్తి పంపకం జరగాలని ఒక ఉద్యమం లేవదీసి సాధిస్తే ఈ కట్నాలు బెడద తగ్గిపోతుందికదా?

ఆస్తి హక్కులు ఆడవారికి ఉన్నాయి— కాగితం మీద! . . . అయ్యా, గుర్రాన్ని నీళ్ల దగ్గరికి తోలడం మనకి సాధ్యంగాని, నీళ్ళు తాగించడం మన తరమా?! వాళ్లివ్వాలి గాని మనం ఏం చేస్తాం?!

డి. వై. ఎస్. బళ్లారి

సంగీత రత్నాకరం, మృదంగ తత్వం లాంటి శాస్త్ర పుస్తకాలు . . .

సంగీత నాటక అకాడమీ కళాభవన్. హైదరాబాద్—4 కి రాస్తే పంపుతారు. పూర్వంలా కాదిప్పుడు అక్కడ ! ఉత్తరం రాసి మరిచిపోయే వాళ్లం. కాని యిప్పుడు బాపురెడ్డిగారు కాస్త సమాధానాలిస్తున్నారు రాయండి.

ఎం. వి. ఆర్. బూరుగడ్డ

మగవాళ్లంటే మీకు ఎందుకంత కోపం?

అందరు మగవాళ్లంటేనూ కాదు— ఆడదాన్ని తమ 'స్వంతం' అని యిష్టం వచ్చినట్టు ఆమె యిష్టాయిష్టాలను గుర్తించకుండా— వో చెంబూ, వో తప్పేలా, వో చాకిరీ చేసే మనిషి, గానో తన్ని తిట్టి, కొట్టి— తమ సరదాలు తీర్చుకొనే తోలుబొమ్మగానో చూసే వాళ్లంటేనే నాకు — కోపం. కాదు—ఒళ్లు మంట !



'అందరూ మంచివారే' లో ఒక దృశ్యం

తువ్వాళ్ళు ఎంత చక్కటివంటే,
మీరు వాటిని ఉపయోగించకుండా ఉండలేరు.

